Andhra University Series No. 72

A

# యక్షగానములు

## (తంజావూరు)

సంపుటము ౬

---

పరిష్కర్త

విద్వాన్
[illegible] ఎం. ఎ., ఎల్. టి.
[illegible] పరిషత్తు.

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10695

V. R. NARLA MEMORIAL LIBRARY
V.R NARLA D.P.R.I. Acc. No. 10695

ఆంధ్ర విశ్వకళా పరిషత్తుచే ప్రచు[illegible]

Price Rs. 2-50] 1963 [వెల రు 2-50

B

398.2
JOG

కాకినాడ : జార్జిప్రెస్సునందు
శ్రీ పట్టమట్ట శేషగిరిరావుగారిచే ముద్రితము

A0UA105B118 C

# విషయసూచిక


| గ్రంథము | కర్త | పుట |
|---|---|---|
| 1. శాహేంద్ర చరిత్రము | గిరిరాజు | 1 |
| 2. రాజమోహన కొరవంజి | ,, | 23 |
| 3. రాజకన్యా పరిణయము | ,, | 59 |
| 4. వాద జయము | ,, | 81 |
| 5. సర్వాంగ సుందరీ విలాసము | ,, | 117 |
| 6. లీలావతీ కల్యాణము | ,, | 151 |


V.R. NARLA MEMORIAL LIBRARY ★
V.R NARLA
D. P. R I.
Acc. No.

D

# ఉపోద్ఘాతము

తంజావూరు సరస్వతీమహాలునుండి ప్రతులు వ్రాయించి తెప్పించిన యక్షగానకృతులలో నింతవఱకు 5 సంపుటములు ప్రచురము నందినవి. ఇది యాఱవది. దీనియందు గిరిరాజు అను కవి రచించిన యక్షగానములను ఆఱింటిని ప్రచురించు చున్నాము.

ఈ గిరిరాజు తంజావూరు పాలకుఁడైన శాహజీ (1684-1712) యాస్థానముననే గాక యితని సోదరుఁడగు శరభోజీ (1712-1728) యాస్థానమునఁగూడ నున్నట్లు అతని రచనలను బట్టి తెలియుచున్నది. కాఁబట్టి యాతఁడు 1684 మొదలు 1728 వఱకు ఉండిన కాలములో గ్రంథరచనము చేసి యుండ వలెను. పై యిరువురు రాజులును పాలించిన కాలమిది. ఈ సంపుటములో చేర్పఁబడిన "లీలావతీకల్యాణము" శరభోజీ యాస్థానమునకు సంబంధించినట్లుస్పష్టము. మొదటి యైదును శాహజి నామాంకితములు.

గిరిరాజు పదకర్తగా, యక్షగాన రచయితగా ప్రసిద్ధి కెక్కినవాఁడు. ఇతని ప్రత్యేకరచనలేగాక శాహజీ రచనలుగ లభించిన రతికల్యాణము, వల్లీకల్యాణము, శచీపురందరము మున్నగు కృతులలో గిరిరాజ నామాంకితములుగా కొన్ని పదములు కన్పట్టుచున్నవి.

గిరిరాజ కవిని గుఱించిన వివరము లతని గ్రంథముల నుండి యెఱుకపడినవి కావు. కాని రుక్మాంగదచరిత్రమను నొక ద్విపదకావ్యము (తం॥స॥మ॥ కే॥సం॥ ౩౫౮) ను రచించినకవి గిరి తదవతారికలోఁ దన వంశక్రమమును వర్ణించుపట్టున నిట్లు గలదు.

"దర్భవంశాంభోధి తారావిభుండు
సుగుణుఁ డాపస్తంబసూత్రుఁ డుత్తముఁడు
నిగమాంత సుజ్ఞాన నిరత మానసుఁడు
లోహితగోత్రుఁడు లోలవర్తనుఁడు
గోహీరసమకీర్తి గోపాలమంత్రి
మంగళదేవతా మహిమ దీపించు
చెంగమాంబికయందు శ్రీమించఁగాంచె

* * *

విదిత శాస్త్రపురాణ విదు నోభలన్న
నా మహామహునకు ననఘశీలునకు
భామా శిరోమణి ప్రస్తూయమాన
జానకాంబకు నిత్యసంతోష మొదవ
సుతు లుద్భవించిరి సుజనత మెఱయ
అతులిత గుణశాలి యం దగ్రజుండు
సలలితకీర్తి యజాతశత్రుండు
కులదీపనుండైన గోపనాహ్వయుఁడు

* * *

మార్తాండకుల శాహమహీపాలు సభను
కీర్తి కెక్కినవాఁడు గిరిరాజ సుకవి
సంగీతకళ రహస్యము గన్నవాఁడు
వెంగనార్యుండు వివేకధనుండు
ముప్వురిపేరిమకు మూలమై వేడ్క
నివ్వటిల్లంగ నెన్నిక కెక్కువాఁడ
కవిగిరి యనుపేరు కలిగినవాఁడ.

* * *

పై ద్విపదపంక్తులవలన గిరిరాజు దర్భాన్వవాయుడు నాపస్తంబసూత్రుఁడును లోహితగోత్రుఁడుననియు, వెంగమాంబికా గోపాలమంత్రులతని పితామహులనియు, నతని తల్లి జానకాంబయనియుఁ దండ్రి యాభశార్యుఁడనియు, గిరిరాజునకు గోపన యను నగ్రజుఁడును, వెంగనయు, గవిగిరియు నను నవరజు లున్నట్లును విదితము.

ఈ సంపుటములో ప్రచురింపఁబడిన యాఱు కృతుల గుఱించియు సంగ్రహముగా విషయము వివరించుచున్నాను.

1. శాహేంద్రచరిత్రము :—

ఇది పేరునకుమాత్రము చరిత్రగాని యిందు శాహజీ చరిత్ర మిసుమంతయుఁ గానరాదు. శాహరాజు స్వారి వెడలుట, యొకసానికూఁతు రాతనిఁగాంచి మోహించుట, యిరువురకు సమాగమము, ఇది యిందలి ప్రధానాంశము. తక్కిన యక్షగానములోవలె నిందును జంపె, మున్నగు పదములు గలవు. రచన సరసముగా సాగినది.

2. రాజమోహనకొరవంజి :—

ఇది యెఱుకత పాత్ర ప్రధానముగాఁగల యక్షగానము. శాహమహారా జొకనాఁడు స్వారి వెడలఁగా నొక రాజకన్యక యాతనిఁజూచి మోహించును. అనంతరము ఆమె విరహపడుట, చంద్రమలయానిలాద్యుపాలంభనము, ఎఱుకతను బిలిపించుట, ఆమె రాజకన్యకకు శాహరాజు నిన్నే వరించునని యెఱుక చెప్పుట, శుకపికాదుల దౌత్యము, తన్మూలమున శాహజీ రాజకన్యలకు సమాగమము నిందు వర్ణింపబడినవి. ఇందలి ఎఱుకత చెప్పిన మాట, సింగీసింగల ప్రసంగములు వినోదముగానుండును.

3. రాజకన్యాపరిణయము :—

ఇందలివిషయమును పై తీరుననేయుండును. రాజకన్య శాహరాజును వరించుట, సఖీదౌత్యము, రాజకన్య శాహరాజును వరించినవిషయమెఱిఁగి యామె తండ్రి స్వయముగా నామెను శాహరాజున కిచ్చి వివాహముచేయుట, శోభనము యిందు ప్రధానాంశములు.

4. వాదజయము :—

కొందఱు బాలికామణులు జతగూడి బసువనినోములు నోముచుఁ గోలాటమాడుట, అందులో యిద్దఱు వారవధూమణులు పంతములాడి నాట్యముసల్పుట. శాహరాజా యిద్దఱి నాట్యచాతుర్యమునకు మెచ్చి, వారి నుచితరీతి నాదరించి, లాలించి పాలించుటయు నిందలి ముఖ్యాంశము. నాట్యవిద్యా

ప్రచురమైన యీ రచనలో వివిధములగు నాట్యప్రక్రియలు ప్రదర్శింపఁబడినవి

5. సర్వాంగసుందరీవిలాసము :—

శాహమహారాజొక శివరాత్రి పుణ్యదివసమున పంచనదేశ్వరుఁ జూడఁబోవును. ఆసమయమునఁ గోవెలపూజారులు, కటికవారు, మణియగాఁడు, బ్రాహ్మణులు, ముత్తైదువులు, సన్యాసులు. చాత్తానివారు, కొత్తెమసాని, గొల్లలుమున్నగువారటకు వత్తురు. కుంతలదేశపు రాజు కూఁతురగు సర్వాంగసుందరి దేవుని దర్శింప వచ్చి, శాహజీని చూచి మరులుగొని, శాహజీనే పతిగా ననుగ్రహింపుమని పంచనదేశ్వరస్వామిని ప్రార్థించును. కుంతలేశ్వరుఁడు చెలికత్తెవలన నా విషయమంతయు విని, తన కుమారికను బరిగ్రహింపుఁడని మంత్రిచే శాహజీకి వర్తమాన మంపును. ఇరువురకును వివాహము - చెలులు మంగళము పాడుటతో నీ గ్రంథము పరిసమాప్తమగును.

6. లీలావతీకల్యాణము :—

శాహజీ తమ్ముఁడగు శరభోజీ క్రి॥శ॥ 1712–1728 సం॥ రముల నడుమ తంజావూరు పాలించెను. ఇతఁ డీగ్రంథమునకుఁ గృతిపతి. మహారాష్ట్రదేశమున కల్యాణపురి పాలకుఁడగు కీర్తిచంద్రనృపతి కూఁతురు లీలావతి. ఆమె యొకనాఁడు వనవిహారము సేయుచుండఁగా యోగిని వచ్చి, లీలావతితో నామె కనురూపమైన వరు నన్వేషించుటకై దేశములు తిరిగి

చోళమండలములో తంజాపురమున శరభోజిని గాంచినట్లు చెప్పి యాతనిని వర్ణించును. లీలావతి యాతనిపై మరులుగొనును. కీర్తిచంద్రనృపతి యావిషయ మెఱిఁగి తనకూఁతును శరభోజి కిచ్చి వివాహము సేయును.

ఈ యక్షగానముల ప్రతులు సంస్కరించుటలో పరిపూర్ణముగా ఉపయోగించినవారు శ్రీకొమ్మనమంచి జోగయ్య శర్మగారు. ఆతఁడు ఇప్పుడు స్థానాంతరమం దుండుటచేత ముఖ్యముగా అతని సాహాయ్యము ప్రశంసింపక తప్పదు. యక్షగానవిషయమున పరిశ్రమ చేసి, ఆ సముద్రమును మథించిన శ్రీయుతులు డాక్టరు యస్వీ జోగారావుగారియొక్క సాహాయ్యమును పేర్కొనవలెను.

ఇట్లు పరిష్కర్త

విద్వాన్ జి. జె. సోమయాజి.

# శాహేంద్ర చరిత్రము

గిరిరాజకవి

# శాహేంద్రచరిత్రము

వాణీ, ద్రుహిణస్వాంత
ర్వాణీ, స్తుతమధుర కీరవాణీ, కింక
ర్వాణీ కృత నానా గీ
ర్వాణీ, విహరించు శాహావరు ముఖవీధిన్.

దరువు॥ కులుకుచుఁ దాళమ - ర్దళధిమి ధిమిరావ
ములు మించ వారాంగ - నలు నటియించ!
బలువెండిపైడి చే - తుల హస్తులు చెలఁగి
నలుగడహాళహ - ళులు దీర్పఁగను ॥

పల్లవి॥ కొలువైయున్నాఁడె శాహేంద్రుఁడు - కొలువై
యున్నాఁడె॥
కొలువైయున్నాఁడె క - న్నులపండువుగ నేఁడు
ఎలమిగ శాహ రా - జేంద్రుఁడు నిండు ॥ ౧॥
హితులు రాసుతులు భూ - పతులు మంత్రులు పురో
హితులు ధీయుతులు స - న్నుతులు సేయఁగను।
సతులైన దుర్గాధి - పతు లంపు హైజీబు
తతులు సత్కార్య సం - గతులు దెల్పఁగను॥ ౨॥
తనరుచుఁ బ్రౌఢ వి - ద్వత్క విరాజులు
తనమీఁద బిరుదు ప - ద్యము లుగ్గడింపఁ।

గనకాంగి యొకతె బం - గరు వీణె నుతిఁ గూర్చి
ఘనమార్గగీత వై - ఖరి వినుతించ॥ 3॥

సీ॥ శ్రీపార్వతీచిత్త సితజలజంబుకు
భానునికై వడిఁ బరఁగువాని,
ఫాలనేత్రింబున భావజుగర్వంబు
నణచి వేడుకలను నలరువాని
వెండిగుబ్బలియందు వింత వైఖరులను
మించి యెప్పుడు సంచరించువాని
బంగారుచట్టును బాణాసనముచేసి
త్రిపురులమర్దించి తెగడువాని

తే॥ శ్రీపురంబున నెలకొని చెలఁగువాని
సరయ శాహేంద్రునకు దైవమైనవాని
నింద్రపూజితుఁడై చాల నెసఁగువానిఁ
ద్యాగరాయనిఁ బ్రార్థింతు బాగుమీఱ.

వ. అని యిష్టదేవతాప్రార్థనంబుచేసి కవీశ్వరుండు కృతీశ్వరుండగు శాహరాజ దేవేంద్రుని ఆశీర్వదింపుచున్నాఁడు.

త్రిపుట॥ తళుకు వీణియ చేతఁ దనరఁగ
బెళుకుచూపులు మెఱయఁ బలుకుల
కలికి శాహేంద్రునికి మిక్కిలి కలిమియొసఁగున్॥ ౧॥

జంటఁబాయక శౌరియెడ యొర
గంట నంటిన పసిడి రేకియ
నంటి తామరకంటి శహేంద్రునింట వెలయుఁగా॥ ౨॥

చుట్టుకైదువవాని చెల్లెలు-చట్టుకూఁతురు సంతసంబున
గట్టిగా మేలైన శ్రీశహాఘనుని బ్రోచుఁగా॥ 3॥

వచనం॥ అని యాశీర్వదించి సాహసోపేతుఁడైన శాహ రాజేంద్రు నేమని కీర్తింపుచున్నాఁడు.

జంపె॥ రుచికుంద మాకంద - రుచిబృందములు చింద
రచన సేయఁగ నేర్చుఁగా॥ ౧॥

ఏకతాళి॥ మరుఁ డరవిరి శరముల గుఱికొని వర
గురుతర కుచముల - తఱచుగ సేయఁగ
పరిపరి మరులును - నేపని కెప్పుడు
పరిపరి వితముల మఱచెదనన్నను మఱునసీయదురా॥
కులుకుచు జిలుకలు - పలుకఁగ, ములుకులు
చిలికినగతి మన - సులి కెర, మిక్కిలి
అలుగఁగ నేలర - చెలువుఁడయించుక
పలుకర రసికశేఖరుఁడా ॥

జంపె॥ అంగనామణులకును - సంగజుఁడు మేలైన
సంగీతలోలుఁడు - శహాజి పౌత్రుండు॥

రాకేందువదనుండు - రాజీవనయనుఁడు
పాకశాసనవిభవుఁ - డేకేంద్రిసుతుఁడు॥
దేశదేశాధిపుఁడు - దీపాంబ తనయుండు
భోసలేంద్రుఁడు శాహ - భూపాలవరుఁడు.

వచనం॥ అని కీర్తించిన శాహేంద్రుఁడెటువంటివాఁడు.

రచ్చరేకులు॥
గోలకొండరాజలబ్ధ - కుంజరాశ్వరత్న హైమ
జాల రాజ్య భోగభాగ్య - సకలశుభ ధురంధరుండు॥
చండభానుతులిత తేజుఁడు - దండితారాతిచోళ
మండలాఖండలుండు - మధురభాషణుండు ఘనుఁడు॥
సంతతారి దుర్గవర్గ - జలదవలయ పవనుఁడు మద
నాంత కాంఘ్రిజలజదత్త - స్వాంతుడైన శాహవిభుఁడు॥

ఇటువంటి శాహేంద్రుఁ డొకనాఁడు సారి వెడలెనట యెటువలెను

ద్వి॥ అని కవు లెంచ శాహావనీశ్వరుఁడు
దిననాథుకై వడిఁ దేజంబు దనర
హితులు మంత్రులుఁ బురోహితులు దుర్గాధి
పతులుఁ గవీశ్వరుల్ పాఠకుల్ గొల్వ
సాదిని బిలిచి యశ్వంబు దెమ్మన్న
సాది వేగంబె యుచ్చైశ్శ్రవంబునను

మీఱిన యశ్వంబు మేలుమే లనుచుఁ
జేరువ నిలిపినఁ జెవివడి వేసి
మొలకనవ్వులు ముద్దుమోమునఁ దనరఁ
జిలుకతేజీరౌతు చెలువున నెక్కి
"హాయబా" యని కందమప్పళింపుచును,
"ఢే" యని తా రెండు తెఱఁగులఁ దెలిపి,
జోడనల్ సరిదాంట్లు చుట్టువేడములు
జాడలు దెలుపుచుఁ జతురత మెఱయఁ,
దొండముల్ దనర నద్భుతమునఁ గరులు
కొండలకై వడి ఘూర్ణిల్లఁ జదల
విగత విద్యుల్లీల వేటుపావడల
ధగధగద్యుతులు దిక్తటములఁ గ్రమ్మ ।
అరిగలు సురటీలు నాలవట్టములు
బిరుదు టెంపుల డాలు పెంపువాటింప
మణిభూషణద్యుతుల్ మహిమీఁదఁ జాలఁ
దనరఁగఁ, దనకూర్మి తమ్ములైనట్టి
రాజులు, శరభోజి రాజు, తుక్కోజి
రాజికుఁ గెలఁకుల రాఁగ, రాణించు
కొమరొప్ప ముత్యాలగొడుగుల నీడ
నమరి వైభవముల నతిశయిల్లఁగఁదు
రాయి ముందలయందు రాణించగాను

వేయికన్నులవాని విధమున శాహ
భూమిపాలుఁడు రాఁగఁ బూర్ణేందుముఖులు
వేమాఱు గనుఁగొని వినుతించు నంత
బంగారుమేడపై బాగైన యొక్క
శృంగారవతి రతిచేతి రాచిల్క
సరసపు విరిగొమ్మ చక్కరబొమ్మ
మరుచికిలికటారి మగువమిటారి
యలినీలవేణి బాగగు శుకవాణి
యలకుందరదన మేలగు నిందువదన
దరహాసముఖుని సాదర సుభాషణుని
సరసుని భోసల శాహభూ విభుని
తెప్ప వేయక ప్రేమ రెట్టించు కొమిని
దప్పకచూచి యెంతయుఁ దలయూచి
యనుఁగు నెచ్చెలి కిట్లనేఁ గలకంఠ
జనిత సుస్వర వికస్వర నిగుంభనను॥

జంపె॥ తిలకించితివె నాతి - జలజబాణునిరీతిఁ
దులకించు నీరాజ - కుల శిరోమణిని।
నలరాజొ కాక క - ల్వలరాజొ కాక యీ
చెలువంబు నరులకుం - గలదఁటే చెలియా।
చెలులు వలపింతురను - పలుకు లెల్లను నేఁడు
ఫలుపొంద నీనివలనఁ - బొంకాయెఁ గదనె॥

వ. అని యివ్విధంబున నిందువదన కందర్ప శరాసలంబునఁ గుందుచు వద్దనున్న సుందరవదన యగు నెచ్చెలింజూచి యేమను చున్నది.

త్రిపుట॥ చానరో విను సన్న జాజులశయ్య నిప్పుడీ మోహనాంగునీ
తేనెమోవిరసంబు లానక-మానవశ మె॥ ౧॥
అండఁబాయక వీనికౌఁగిట-నుండవలదా జోడుగూడుక
పండువెన్నెలబైట చెలఁగుచు-పాన్పుమీఁదఁ॥ ౨॥
రాజముఖి వినవమ్మ శ్రీశహ-రాజ మేటి కిరీటితో నీ
రేజబాణుని కేళిగనక భ-రింపవశ మె॥ ౩॥

జంపె॥ కొమ్మరో విను వీని-బొమ్మ నెమ్మిగఁజిమ్మ
కుమ్మ గోరాడని-గుబ్బ లవి యేలా॥ ౧॥
బోటినో వినువహ యే-పొద్దు వీనినిఁ గూడి
మాటాడ లేని యా-మాట లవి యేల॥ ౨॥
కలికిరో విను శాహ-ఘనుని వింతగ బిగియఁ
గలిసి పట్టగ లేని-కరములివి యేల॥ ౩॥

దరువు॥ ఏమిచేతునె ముద్దుగుమ్మరో వాని
నేరీతిఁ జూతునె కొమ్మరో।
ఎన్నఁడు వాఁడిటువచ్చి-యింపైన తనకౌఁగిలిచ్చునో॥
తివిరి నిద్దురరాను కంటికి కసి-దీరకు నాగుబ్బచంటికి॥
మోవిపానకమీరా పలుకర నాతో-పంతము లేలర॥
సరసుత యేకోజి-నాయకేంద్రకుమార

వరుసను నను మరవకే
విరిశరు కేళిని గరిమ నన్నేలర।
సరసుఁడ నాగేశ్వరకవినన్నుత
శిరముసఁ ద్ర్యంబక ధీర యొయ్యార॥
సఖ వీఁడెన్నఁడు నన్నుఁ గోరునె, కోరి
శాహేంద్రుఁడు నన్నుఁ జేరునె॥

వ. ఇవ్విధంబున నిందువదన భూపురందరుఁడైన శాహేంద్రుని మీఁది మోహాతిశయంబునఁ జెలికత్తెయైన కుందరదనతో వాని సౌందర్యంబుల వర్ణించుచునంత సాయంకాలమాయెనఁట యెటు వలెను.

శేకులు॥ గగనద్రుమఫలగతి రవి గ్రుంకఁగ
ధగధగయని సందెలు గనుపట్టెన్॥
చుక్కలు మొగ్గలు సొగసుగఁ జీఁకటి
పిక్కటిల్లె నళిబృందము రీతిఁగ।
అప్పుడు సత్కళ లలరఁగఁ దూర్పునఁ
జొప్పడెఁ జంద్రుఁడు సుమగుచ్ఛంబై॥

ద్వి॥ అప్పు డయ్యింతి కాయజు బాణవహ్ని
కప్పు డెప్పరమైన కాఁకకుఁగాక
శాహమహీపాల చంద్రునిమీఁద
మోహంబు మిక్కిలి మోహరింవంగ

సళుకుచు మిక్కిలి యసురుసురనుచుఁ
గలఁగుచుఁ జందురుఁగని యిట్లనియె॥

దరువు॥ వలనొప్పఁ జల్లనివాఁడవుగదవోయి చందమామ-చాల
నలవంతనున్న యింతులనేఁచ నేఁటికి చందమామ॥
కలశపాథోరాశి గర్భమునను బుట్టి చందమామ-యిట్లు
ఇల లేనికృత్యంబు లేల చేసేవోయి చందమామ॥
ఎల్లజనులు చెల్లెలిల్లు రక్షింతురు చందమామ-నేచెల్ల
చెల్లెలియిల్లు చెఱచఁ బుట్టితివేమొ చందమామ॥

వ. ఇవ్విధంబున నిందువదన విరహ మభినయించు నవసరంబున శాహేంద్రుఁడు తన నగరు ప్రవేశించె నంతఁ జంద్రికలు కెలంకుల నభివృద్ధిఁబొందుట గని విరహానలంబున కోర్వఁజాలక వద్దనున్న చెలికత్తెనుఁజూచి యేమనుచున్నది.

దరువు॥ కులుకువగలనవ్వి - కురులు కొప్పునదువ్వి
లలనరో వాఁడు నన్ను - లాలించునేమొ॥
ఇంపుమాటల సొక్కి - సొంపునలలఁజిక్కి-
పెంపున వాఁడు నన్నుఁ - బేరఁబిల్చునేమొ॥
మురిపెముతో నవచ్చి - మోవి తేనియలిచ్చి
వర శాహేంద్రుఁడు నన్ను - గరిమ నేలునో॥

వ. ఇవ్విధంబున నిందువదన యిందుకిరణానలంబునఁగంది మోహపరవశురాలై యుండు సమయంబున వద్దనున్న చెలి

యివ్విధంబు తన్మాత కెఱింగించినఁ దన్మాత వచ్చెనఁట యెటు వలెను.

ద్వి॥ జాతిమాలిననీలి జగడాలచీలి
వాతరోట్టుపిసాళి వగలగయ్యాళి
ఆరడిజల్లి మాయలపుంతపిల్లి
ఆరజపుంజంత యతుకులబొంత
పొల్లుమాటలటెంకి పొత్తులకంకి
అల్లుండ్రమిత్తి రొయ్యలయుత్తతిత్తి
పీటఁగల్గిన పేదవిటులకు బాధ
దీటులేనట్టి చేతే కరాటంబు
కలహాకంటకి జనకంటకి యపుడు
చెలి తనతోఁ దెల్పఁ జిత్తముకలఁగఁ
జేతులందుకు లేచి శివసత్తివగల
దగ్గుచు మొగ్గుచుఁ దనుమెచ్చుకొనుచు
గొగ్గిరింపుచు నూఁతకోల చేయూది
లలినేకదంతంబు లంబోదరంబు
కల మహాకాయంబుఁ గాంచి విఘ్నముల
కన్నిటికినిదానమై కూఁతుఁజేరి
కన్నీరుదుడిచి చక్కఁగఁ బైఁటదీర్చి
తొలుపాదములను బొందులు చక్కనిడుక
తీలంచుబలురొండి తేఁటకు రెండు

చేతుల బరికిన జీరాడు నీలి
మాతపుట్టము కొంత మరలఁ జేర్చుచును
చేకొద్ది బిసికివేసిన ముల్లైకరణి
చీకాకుగా నరసిన తలాటంబు
పసిమందు కాటుక బలసినకంటి
పుసుల తొన్నులు ముఖంబునను వ్రేలాడ
తొక్కుడువీడెంపుఁ దొట్టి నోరెత్తి
బుక్కినట్టి పొగాకుపొడి మీఁదఁజింద
జొంపరగాఁజొల్లు జొటజొట జాఱఁ
దుంపరల్ పైఁబడఁ దొడిఁబడఁ బలికె

దరువు॥ ఏమె నాముద్దులగుమ్మ - యేమె చక్కెరబొమ్మ
యేమె చక్కనిబాలా - యేమెమోగోలా॥
కూఁతురా నన్నింత - యేతురా దొరలకు దక్కఁ
జూతురా నీమర్మమింత దాఁకనేఁడు॥
ఈరాజశాహేంద్రుమీఁద- నేఁటికేమోహము బోఁటి
వారభామ కిది యేటి - దారి యెయ్యారి॥

వ. అని కూఁతుతో మఱియు నేమనుచున్నది

ఏకతాళి రేకులు॥

చిలుకకుఁ బద్యము చెప్పవదేలనె -
కలహంసకు నడఁ దెలుపవదేలే

తిలకము నుదుటను దీర్చవదేలనె -
కలికి బంగరుచీరఁ గట్టవదేమె॥
కురులు నున్నగదువ్వి - విరులుచుట్టవదేలె।
మెఱుఁగుసొమ్ములు మేన - ధరియించవేలె॥
కడగంట విటులను - గనుఁగొనవేలనె
పడఁతుల తోఁడుతఁ - బలుకవదేలె।
శాహరాజుపై - మోహమందితివేలె
దేహము నిటు గం - దింపంగనేలె॥

జంపె॥ సత్యసంధుండైన - శహాజిభూపాలుండు
నిత్యశుభశీలుండు - నీకు లోనౌనె॥
అందరాని పంటి - కాసించుచందాన
నిందుముఖి శాహేంద్రు - నేలగోరదవె॥
ఎన్ని చెప్పినఁగాని - యేమిచేసినఁగాని
నిన్నుఁ గూడడు శాహ - నృపవరుడు బాల॥

వ. వినవే కూఁతురా! నేఁ దొలుత గడించిన వగలు చెప్పెద వినవే॥

త్రిపుట॥ కురుకురు కాశ కరూశ ఘూర్జర -
కుంతలాంగ కళింగ మాగధ।
శక యుగంధర సింధు కురు పాం
చాల విభులు॥

నన్నుఁ గనుఁగొని వలచి మెలంగు
చిన్నెలకు కుంటెనలఁ బంపుచుఁ
గన్నె యీకమున కాసపడి నను
గదియఁ జేరి॥

హారకంకణ రత్నకుండల-హీరమయ కేయూరనూపుర
వారములు గైకొందు ముందు-వారిచేతన్॥

చన్నులించుక దోచఁ బయ్యెద
సడలఁ దచ్చన మాటలను చే
పయ్యటకు రానీక యుడియా
సలనె దోర్తు॥

సామి నీదయచాలు నీవుల
కేమి నను లాలించితిరి మీ
మోము చూచిన వేళయో నా
నోము ఫలమో॥

ఇంత గలిగెనటంచుఁ దక్కుచు
(గీత) గీచినరీతి ధనములు
పంతముగ రాఁదీసి చూడనిఁ
బాడఁ జేతున్॥

జంపె॥ ఓ యింతి నీవు నా - హాయి తెలుంగవు కన్నె
పాయమున నాసొగసు - పగ్గెలైయుండున్॥

మొలకలై చిన్నిచ - న్నులు పోకలంతలై
కులికి జతగూడి (నా) - కుచులు జవ్వాడన్॥
కిలకొట్టి నవ్వి చిం - దులుద్రొక్కుచును గూర్మి
చెలులఁగూడుక హాళా - హాళిని గ్రీడింతురా॥

వ. ఇంకను చెప్పెదఁగాక వినవే।

దరువు॥ తొలుదొలుత నాపలుకు రాఁదీతునె తీసి
పిలిచినఁబలుకక చులకచేతునె చేసి
కలిగిన ధనములెల్ల దోతునె
చెలిమిగలిగిన నాయంతదాని కడుపునఁబుట్టి
యిల్లాలివలెనుండక - నేఁటికే ముద్దుపట్టిరో॥
X X X X లాకునెల్లవడి గట్టుదుఁ, గట్టి
లేదు బంతియని బొమ్మనెట్టుదు బెట్టి
పేదవిటులను వెళ్ళగొట్టుదుఁ గొట్టి
నాదెస గలవానికి నమ్మిక పుట్టింతు
చలపాది వగలేల ముద్దుగుమ్మరో॥
మొల్లమితోను మోవినొక్కుదున్, నొక్కి॥
చాలనొచ్చెనె యని తక్కుదున్, దక్కి
చెల్లించి పైకము రాఁబట్టుదుర్, నా
యిల్లు నగలన్ని తప్పి యీశాహేంద్రునికి దక్కి
యిల్లాలి నైతివిగదవె కూతుర॥

త్రిపుట॥ మొలకచన్నులొకింత ఆనలి మొగములైతే, విటులు
పలుకకావలి మొగములాదురె పద్మనయన॥
తళుకుమేనోరంత వన్నెయె - దరిగినపుడే ముద్దున
కలికిరో విను పైడితరుగునె కమలనయనా॥
మీాటిజవ్వన మింతయంతన జారినపుడూ విటులు
చేరకావల దూకుదురె కా, చిగురుబోఁడి॥
పంచశరనిభుఁడైన శహాభూపాలుకిపుడు, మరులయి
యెంచకను కాయజులీలల సారించవేలె॥

జంపె॥ ఎన్ని చెప్పిన వినవు - ఇంతేసి చన్నులై
చిన్నదానవె నీవు - చిగురాకుఁబోఁడి॥
నీచెలిమి దలఁచి మ - న్నీలు రాజులు వచ్చి
కాచి యున్నారు కేళిఁ - గంటఁ గనుగొనవె
తరుణిరో శాహభూ - వరునకు నీలాగు
మరులాట తగదమ్మ - మనజాతి విడిచి॥

కం॥ అనినవిని యిందుముఖి తన
కనుఁగవ నొకయింత తెంపు కడలు కొనంగా
జననిం దలంచి పలికెను
ఘనమధు కలకంఠ కంఠ కలకల ఫణితిన్॥

దరువు॥ బొల్లుచు బొల్లుచు నేమో - బోధింప వచ్చేవు నీవు
తల్లివగుటఁ గినిసి మాకు - దండింపఁదగదు॥

మీరీతియ్యమావి నున్న - కీరము దుత్తూరఫలము
గోరునె నాడెందమైతే - మూర నేర్చునే॥
కాయజ సన్నిభుఁడైన - ఘనుని శాహరాజేంద్రుని
పాయఁజాల నీమాటలు - వేయునేల॥

జంపె॥ ఏకులంబుననైన - నిట్టి నడవడి లేదు
కాకులంబీలాగు - కాకులము తల్లి
వినుమక్షి కా పక్ష - విక్షేపవాతములఁ
గనకనగ మొకయింత - గదలునేతల్లి॥
నెయ్యమున శ్రీశాహ - నృపతి పైమరులైతి
వెయ్యేన నీమాట విననె యోతల్లి॥

గీ. అనినఁ దన్మాత కూఁతుమాటాలకించి
మరుని తాపంబు చల్లార్చి మగువకపుడు
ప్రేమతోఁ గుందరదనను బిలిచి పంపె
భాగ్యనిధియైన శాహభూ - పాలు కడకు॥

వ. ఇట్లువచ్చిన కుందరదన శాహేంద్రుతో నేమను
చున్నది.

జంపె॥ జయ సజ్జనాధార - జయదీనమందార
జయకీర్తి విస్తార - జయశాహధీర॥

వినుము మాయిందుముఖ - నినుజూచి మోహించి
పనివడిగ నీవద్ద - కనుప వచ్చితిని॥
ఎలమితో మాబాల - నీవేళ చేపట్టి
చెలువొందఁ గైకొనుము - శ్రీశాహభూప॥

వ. అని మఱియు నేమనుచున్నది.

దరువు॥ చిలుకకుఁ బద్యము - చెప్పదు మాచెలి
మెలకువగా వీణ - మీటదు రమణి॥
కలకలమని మాతోఁ - బలుకదు కన్యక
చెలువొంద విడెము - సేయదు చెలియ॥
తిలకము నుదుటను - దీర్పదు మాచెలి
యెలమిగ నిను మో - హించిన మొదలున్।
చక్కని శాహేంద్ర - చక్కెరబొమ్మను
గ్రక్కున నేలుము - మిక్కిలి దయతో॥

క. అని పలికిన విని శాహజి
జననాథుఁడు చిత్తమందుఁ జనవు దలిర్పన్।
కనకమయ [1] పల్లకప్పుడు
మొనసిన తమిసంపె నిందుముఖ నగరికిసిన్॥

---

1 పల్లకి + అప్పుడు

వ. ఇవ్విధంబునఁ గుందరదన పచ్చలపల్లకి దెచ్చి చేరువ నుంచినఁజూచి హర్షించి తల్లితోఁగూడి యయ్యిందువదన పల్లకినెక్కి శాహేంద్రుని నగరికి వచ్చెనట యెటువలెను.

పదము॥ ఇందుముఖి వెడలెను - వేడుకమీఱ।
ఇందుముఖి వెడలె - నెలమి శాహేంద్రునగరికి॥
వలరాజు శరమని - వనితలు చూడఁగ
కులుకుచు గుబ్బలఁబైట - తొలఁగిజారఁగా।
తళుకుఁజెక్కుల కాంతి - ధళ ధళ మనఁగాను
బెళుకుఁజూపులునవ్వు - పెనఁగొనుచుండంగ॥ ఇం॥

జంపె॥ పల్లవాధరి మేటి - పల్లకినినెక్కి శహ
వల్లభుని నగరికిని - వచ్చె నీవేళ।
నిగనిగని చమక్కట్టు - నిండుసొగసునఁదనర
మగువ శ్రీశాహేంద్రు - నగరి కరుదెంచె॥
బాలికామణి మేటి - లీలలను శాహభూ
పాలు నగరికివచ్చె - బాళిరెట్టింప॥

వ. ఇవ్విథంబున వచ్చి యిందుముఖి శాహేంద్రునిఁజూచి యేమనుచున్నది.

పదము: రారా మొక్కెదరా।
శ్రీదలచి వచ్చినానుర శాహేంద్ర, వగలుసేయక
తియ్యని కెమ్మోవి నూరెడి - తేనెలీయర।

కపురంపువీడెమున - నూరడింపు మించనేలర
ముద్దుగులుక నవ్వుచు - మోముమోమునఁ జేర్పవేర॥
ముచ్చటాడి నన్ను........యేలవేలరా॥
... ... ... ... ... ...
... ... ... ... ... ...

జంపె॥ మొలకనవ్వుల మోము - మోముతోడుతఁ జేర్చి
తళుకుఁజెక్కులునొక్కి - గిలిగింత లిడుచుర్గ॥
కొక్కోకశాస్త్ర - మెక్కువతోడుతను దేలి
పక్కననుచౌసీతి - బంధములఁ బెనగెన్॥
నగకాఁడు శాహభూ - వరుడు వింతగసేయ
మగువ నామదన సా - మ్రాజ్య మేలించెన్

వ. ఈవిధంబున నా కలికింగూడియుండు సమయంబున నంతఁ బ్రభాతంబైన శాహరాజ దేవేంద్రుండు ఇందుముఖ యొక్కమాతకు గ్రామ హేమాదులొసంగి సంతోషితురాలుగాఁజేసి యాకన్నియఁగూడి విలాసంబుగా నుండునంత॥

ద్వి. శ్రీకరుపేర నాశ్రిత దక్షుపేర
నేకేంద్ర సుతుపేర నినవంశుపేర
నిరవొంద శాహరాజేంద్రునిపేర
సరససాహిత్యలక్షణవిదు పేర

కండచక్కెరలీలఁ గల్పించి రుచుల
గండుమిాఱిన యక్షగానంబు మిగుల
గరిమను గిరిరాజకవి రచియించె
ధరణిలో నాచంద్రతారార్కముగను.

---

# రాజమోహన కొరవంజి

గిరిరాజకవి

# రాజమోహనకొరవంజి

ద్వి. శ్రీసుతతుల్యుఁడై చెలువొందునట్టి
భోసలకుల శాహభూపాలుమీఁదఁ
జెన్నుగా మోహితచిత్తయై రాజ
కన్యకామణి సరికాంతలు గొలువ
గరిమతోడుత మున్ను గదలివచ్చుటయు
విరహభరంబుచే వెతలఁజెందుటయు
నెఱుకతవచ్చి తా నెఱుకచెప్పుటయు
గుఱుతుగా శాహేంద్రుఁ గూడియుండుటయు
ననియెడి రాజమోహనకొరవంజి
పనివడి శాహేంద్రుపై సంకితముగ
ఘనతతో గిరిరాజకవి రచియించె
జనులెల్ల మేలని సంతసిల్లఁగను.

సూత్రి. వ. అపుడా యీవిధంబున శాహమహారాజదేవేంద్రుఁ డొకనాఁడు సారిరాఁగా నతని రూపరేఖావిలాసమంతయుఁ జూచి మోహితురాలై రాజకన్యకామణి విరహభరంబున కోర్వఁజాలక మఱునాఁడు చెలులఁగూడి శృంగారవనంబునకు వచ్చెడిమార్గము.

ద్వి. పల్లవంబులఁబోలు భామ పాదములఁ
బిల్లాండ్లు మెట్టెలు బిరుదు పెండెంబు
గజ్జెలు నందెలు ఘల్లుఘల్లనఁగ
ముజ్జగంబులవారు మొనసిచూడఁగను
పెనుపైన తన మేటి పిరుదందుఁ జాలఁ
గనకసూత్రిని కాయ ఘంటికల్ మెఱయఁ
బద్మరాగపుఁదీగె పరఁగ ధరించి
పద్మబాంధవురీతిఁ బలుదిశల్ వెలుఁగ
వన్నెమీఱఁగఁ దన వాలుఁ గన్నులను
దిన్నఁగాఁగాటుక దీర్చి నెన్నుదుటఁ
జెలివొందఁ గస్తూరి తిలకంబు దిద్ది
చెలు లిరుఁగడలును సేవలు సేయఁ
బరువడి శాహేంద్రుపై మరులైన
వరరాజకన్యక వచ్చె నీవేళ.

ద॥ ఆహారి॥ ఆది॥

కన్యక వెడలె - హొయలుమీఱ
శాహరాజేంద్రుపై - మోహితురాలైన రాజకన్య
ఆహారనిద్రలు లేక విర - హంబునఁ జాలిఁబొందుచు॥౧॥
పండువెన్నెలకుఁ దన - గుండె ఝల్లుఝల్లు మనఁగా
నిండుయుగముగనొక్క - నిమిషమును నెన్నుచును॥౨॥

సరస శాహేంద్రమయుముగ - జగమెల్లఁదలఁచుచును
కరములనించుక మణి - కంకణములు జాఱంగ॥ 3॥

దరువు॥ పూరిచి-ఆది॥

రాజకన్యక వెడలె - హాయలుమీఱ॥
రాజకన్యక వెడలె - రాజహంస నడలను
రాజబింబానన వల - రాజు మంత్రిదేవతనఁగ॥ ౧॥
భూషణములను సతుల్లు - భూషితలై తనరఁగ
భూషణములకెల్లను - భూషణము తానగుచు॥ ౨॥
చిగురువిలుకాఁడు మేటి - చిగురువిల్లు చేతఁబూని
చిగురుఁబోఁడి వెంటవెంటఁ - జిగురంటినరీతిరాఁగ॥ 3॥
రాజచంద్రుఁడైన శాహ - రాజేంద్రునిఁగూర్పమని
రాజముఖుల వేఁడుచు గిరి - రాజసుతునిదలఁచుచు॥ ౪॥

సూ॥ అపురా యీవిధంబున రాజకన్యకవచ్చి మోహసాగర మీఁదఁజాలకయుండెఁనిసమయంబున నింతలో మన్మ థుఁడు వచ్చి బాధింపఁగాఁ దనకు సన్నిహితుఁడైన యాతనిఁజూచి పలికెడిమార్గము

దరువు॥ బిజావంతిరాగము॥ ఆది॥

ఏల హరుండని నన్ను నెంచి - యింతభ్రమసి
యేఁచేవు మదనా!
చోళేంద్రుఁడైన శాహ - భూపాలుని నెడఁబాసి నే
నీలాగు మోహమున - నేనున్న చందముచూచి॥ పల్లవి

చెలువైనజడగాని - అలజటగాదుసుమ్మీ
గళమునఁ గస్తూరిపూఁత - గరళము గాదుసుమ్మీ ॥౧॥
అరసిచూడ నీవిది - విరిసరమౌసుమ్మి
సరసమైయున్నయట్టి - చంద్రరేఖగాదుసుమ్మి ।౨।
గట్టిగా నాప్రాణేశుని - ఘనవిరహామువల్లఁ
బుట్టినధావళ్యమెగాని - భూతిపూఁతగాదుసుమ్మి ।౩।
వన్నెకాఁడు గిరిరాజ - సన్నుతుఁడు శాహేంద్రుఁడు।
ననుగూడినపుడె - యన్న నీదు భ్రమపోయీని ।౪।

సూ. వ. అపురా యీవిధంబున మన్మథుని నిందించు సమయంబున నింతలోఁ జంద్రుఁడువచ్చి బాధింపఁగా నతనికి మామైన చంద్రునిఁజూచి పలికెడిమార్గము

ద॥ ఆహరి॥ చాపు॥

చల్లనివాఁడవు-జనులకెల్లను నీవు-చందమామ! నేఁ
జెల్ల నాపాలికిఁ-జిచ్చువైతివి నీవు-చందమామ ! ।౧।
విరహిజనులనెల్ల - వెతలఁబెట్టెడినిన్ను-చందమామ! పట్టి
మఱల విడిచిన రాహువు-కరయనిది దోసము-
చందమామ !
పంకజవదనలఁ-బరితపింపఁగఁజేయుఁ-జందమామ !
మిగులఁ
గొంకక నీవు క-ళంకివైతివి కావో-చందమామ! ।౩।

ముదమున శాహేంద్రు-వదనేందుఁజూచితే-

చందమామ! నన్ను

గదుమను నీచేతఁ-గాదురపాపపుఁ-జందమామ! ।४।

సూ. వ. అపురా యీవిధంబునఁ జంద్రుని నిందించు సమ
యంబున నింతలోనె మలయమారుతము వచ్చి బాధింపఁగా
మలయమారుతమునుఁజూచి పలికెడిమార్గము

॥ ముఖారి॥ ఆది॥

మలయపవన. యింత యేఁతురఁ భో
సల శాహేంద్రుపైఁ-జాల మరులైన నన్ను ।౧।
చెలఁగి శేషుఁడు నిన్నుఁ బాసము! యింత-
నేసి విడువ నీకీ గర్వము!
మెలఁతలనేఁచుటెంక-మిగుల నీకీ దోసము ।౨।

...వృపద్యం॥

కలువలరాజుకంతుఁడును గ్రక్కున నీ మలయానిలంబునున్
బలుమలుజాలిఁబెట్టఁగను బాడియె చూడఁగ మీకు వారితో
చెలువుగఁగూడి నన్నతలఁ జెందఁగఁ జేయఁగనేల గండుఁగో
యిల. యళి, చిల్క, యంజలిని నేనొనరించెదమీకు

నెమ్మిగన్॥

సూ. వ. ఈవిధంబున రాజకన్యక చంద్రి మన్మధ మలయ
మారుతములను నిందించి, చిలుక, కోకిల గండుతుమ్మెద
లనుజూచి పలికెడిమార్గము

ప॥ వలరాజు బారికిఁ గోకిలఁ తాళ
వశముగాదె గండుఁగోకిల
జలజసాయకనిభునిఁ గోకిల, మా
శాహేంద్రుఁ దేవె యో కోకిల॥ ॥౧॥
అరవిరి శరుండు కోకిల, కా
హాళముగ నినుజేసెఁ గోకిల,
విరహి జనుల నోకోకిల, చాల
వెతలఁ బెట్టెడి నోకోకిల ॥౨॥

సూ॥ ఈవిధంబునఁ గోకిలను దౌత్యమంపఁగా రాకపోయెఁ గనుకఁ జిలుకనుజూచి పలికెడిమార్గము.

దరువు॥ భైరవి:

చిలుకా నీవైనఁగాని - శ్రీశాహేంద్రునిఁగూర్పవె
వెలయఁ జక్కెరనీకుఁ - జెలువుగఁ బెట్టెదనె ॥౧॥
వెన్నెలకాఁకలకు - వెతలఁ జెందితిని శాహ
మన్న హంవీరునిఁ దేవె - చెన్నుగ మ్రొక్కెదనే॥౨॥
చిగురు విల్తుఁడు నీపై - సొగసుగ నెక్కెచాల
మగువల నేచిన యది నీ - మహిమగాదఁటవె ॥౩॥

సూ. వ. ఈవిధంబునఁ జిలుకను దౌత్యమంపఁగా, చిలుక రాకపోయెఁ గనుక రాజహంసనుజూచి పలికెడిమార్గము.

ద॥ చెలువుగ శాహేంద్రునిఁ దేవె
తొలత నలుని దమయంతి - తోడఁగూర్చినట్లు।
వెలయ నే నీకు మ్రొక్కేనే - రాజహంసరో
మలయ మారుతముచేఁ - గలఁగెనె నాచిత్తము॥

సూ. వ. ఈవిధంబున రాజహంసను దౌత్యమంపఁగా రాజహంస రాకపోయెఁ గనుక తుమ్మెదనుజూచి పలికెడిమార్గము.

ద. స్మరుఁడు నారిగనిన్ను దుమ్మెదా - చేసి
జగము జయించెనె తుమ్మెద ॥౧॥
మరులు గొంటినె తుమ్మెదా - శాహ
వరునిఁ దోడితేవె తుమ్మెద ॥౨॥
సరసవసంతుచేఁ దుమ్మెద
విరహ మగ్గలమయ్యెఁ దుమ్మెద ॥3॥
కరుణింపవె నన్ను దుమ్మెద శాహ
ఘనునిఁ దోడితేవె తుమ్మెదా ॥౪॥

సూ. వ. ఈవిధంబున రాజకన్యక తుమ్మెదను దౌత్యమంపఁగా తుమ్మెద రాకపోయెఁ గనుక చెలినిజూచి పలికెడి మార్గము.

పదము॥ ఆహిరి॥

తాళలేనే నేను * * *
* * * * * .

ద్వి. రాజబింబానన రావె యోచెలియ
రాజేంద్రుఁడగు శాహరాజు నన్నెపుడు
గూడునో యని యడుగుదము నీవిపుడు
ఏడనైననుజూచి యెఱుకత నిందుఁ
జెలఁగి పిలుచుకరమ్ము శకునములెల్లఁ
దెలిసి కాంతుని, దోడి తెత్తువుగాని.

సూ. వ. ఈవిధంబున రాజకన్యక వాక్యంబులు విని చెలిక
యెఱుకతను బిలువఁగా నెఱుకత వచ్చెడి మార్గము.

ద్వి. అఱచందురుని సరియైనట్టి నుదుట
మెఱుఁగైన మాందాళి మించఁగ సం
పూసలు గురిగింజపూసలు పాల
పూసలపేరులు పొంకిగాఁ దనర
గండుమీఱఁగ జనుకట్టున రెండు
కొండలగతిగబ్బిగుబ్బలు సెలఁగ
దంతపుఁగమ్మలు తళతళమనుచు
వింతగాఁ జెక్కుల విలసిల్లఁజాలఁ
గులుకుచుఁ బారుటాకుల చీరగట్టి
పొలుపైన యెఱుకల బుట్టి చేపట్టి
వాడవాడల నెల్లవారలుసూడ

వేడుకబిడ్డను వీపునఁ గట్టి
శాహమహీపాలచంద్రుని మీఁద
మోహితయగు రాచ ముద్దుకన్యకకుఁ
బరువడి నెఱుక సెప్పఁగను వింతగను
ఎఱుకో యెఱుకోయని యెఱుకత వెడలె.

ద॥ వెడలె నెఱుకత
వెడలె నెఱుకత-వింత కఱుపులు
నిడుఁదజడ-కడుఁదనరఁగ
పుడమి నడుగుల-నిడఁగ సన్నపు
నడుము గడగడవణకఁగా ౧॥
దంతములు రాణించు కమ్మలు -
తళుకుఁ జెక్కుల మెఱయఁగా
వింతగా మాండాళి నుసటను -
వేడుకను రాణింపఁగా ౨॥
సరసుఁడగు శ్రీ శాహవరునికి -
మరులుకొను రాజకన్యకు
నెఱుక చెప్పఁగ వెడలె మేలుగ -
నెఱుక యెఱుకో యనుచు ౩॥

ద॥ వెడలె నిప్పుడు ఎఱుకలసాని
వెడలె వేడుక మీఱఁగ వింతగఁ గన్యక చేరగ॥
భూజనులెల్లని జగన్మోహన కొరవంజియనఁగ
శాహేంద్రుపై మరులైనకన్యక కెఱుక చెప్పంగను॥

దరువు॥ ఎఱుకలసాని వచ్చెను-మంచి
మెఱుఁగైనసొమ్ములు మేననెచ్చఁగను।
పొంకిగాను కాసెగట్టి-మణి
కంకణములు తన-కరములఁబెట్టి।
సంకుపూసలు మెడఁగట్టి-చాల
పొంకముగ రత్నాలబుట్టి చేపట్టి॥
బుడుకని పీవుననాని-మంచి
పొలుపుమీఱిన మంత్రి-కోలచేఁబూని॥
వర శాహరాజేంద్రుపైని-మిగుల
మరులైన కన్యకు నెఱుకచెప్పగను 3॥

సూ. వ. ఈవిధంబున నెఱుకతను దోడితెచ్చి చెలికత్తె రాజకన్యనుజూచి పలికెడిమార్గము

క॥ అమ్మా యెఱుకతవచ్చెను
నెమ్మని నీకోర్కెలింక నిక్కముగాఁగఁ
సమ్మతి మీఱఁగ నడుగుము
పమ్మిన వేడుకనురమ్మ బంగరుబొమ్మా॥

సూ॥ వ. ఈవిధంబునఁ బలికిన చెలికత్తె వాక్యంబులు విని రాజకన్యక యెఱుకతనుజూచి పలికెడిమార్గము

ద్వి॥ ఎందుండివచ్చితి వెఱుకత, నీవు
ముందుగా నే దేశములు స్థలములును

నదులఁను దీవులు నగవనంబులును
ముదమున నందుండు ముఖ్యవస్తువుల
నేమేమి చూచితి వింపుగ నవియుఁ
జేరిమమీఱఁగ వినుపింపుమీ తనకు॥

ఎఱుకతవచనము: అమ్మమ్మ! నేఁజూచినవి, నీ వడిగే దేశములు స్థలములు నదులు నగములు దీవులు మొదలైనవి తెలియఁజెప్పెద వినవే.

పదము॥ (తెల్లవారనచ్చె) భూపాలము॥

అంగవంగ కాశ్మీర కాంభోజ క -
ళింగ మగధ పాంచాల।
బంగాళ వైదర్భకురుశక కోసల
బర్బర మాళవ మత్స్య॥ ౧॥
కోంకణ కేరళ మాళవ సౌరాష్ట్ర -
గుజ్జర సింధు కర్ణాట
ఓంకణ పుళింద కరహాట వరహాట -
వంక కనక గంభీర॥ ౨॥
లాట గౌళ మహారాష్ట్ర భోట -
విరాటదేశములు చూచి
మేటి శాహేంద్రుఁ డేలె చోళదేశము -
బోటిరో నేఁ జూడవస్తి॥ ౩॥

కన్యక వచనం: అమ్మా, నీ వేయే దీవులు చూచితివో చెప్పవే.

దరు॥ పాడి॥ కొచ్చికొల్లమును కొళంబును సింగళమును
అచ్చియాపాణము-అరయ లంకయును
హెచ్చైన జినము నెలమి ఉజ్జినము
మచ్చిక మన్నారు దీవి-మక్కయును
సుదతి యీ దీవులెల్లఁ జూచి వస్తినే॥

రాజకన్యక వచనం: వినవే యో యెఱుకలసాని! నీ వనేక దీవులను జూచినావు. ఏయే పర్వతాలుచూచినావు చెప్పవే?

ఎఱుకత వచనము: అయితే చెప్పేను వినవే॥

దరువు॥ కురంజి॥

కనకగిరి సింహగిరి-గరుడగిరి రజతగిరి
ఘనతరపారిలేయగిరి యా-గంధ మాదనగిరి।
మలయాద్రి యుదయాద్రి-మందరాద్రియస్తాద్రి
చెలువగు గోవర్ధనాద్రి అమ్మ-శేషాద్రిసింహాద్రి ౨
శ్రీనగమంజన నగము సం-జీవినగము సత్యనగము
శోణనగము వృషభనగము-అమ్మ-చొక్కపుఁ
జక్రవాళనగము ౩
మొదలగు పర్వతములను-ముందుగ నేఁగనుఁగొని
పొదలుచు శాహేంద్రుఁ డేలే చోళ-భూమిని
రాజిల్లుచున్న

నగవరమైనస్వామి నగమదియగు మేటినగములను
నే నిపుడు మగువ. గనుగొనవచ్చితి॥

రాజకన్యక వ. వినవే యో యెఱుకలసాని, అనేక పర్వతాలంతా తెలిసినావు॥ ఆపర్వతాలయం దేమేమి కద్దేయమ్మ.

ద. నగములయందుండే విశేషములెల్ల
మగువ, దెల్పెద వినవమ్మ।
చందనములు దేవదారులు శ్రీకుమ్మాంకులు
మందారములు పున్నాగములు నేరేళ్ళు రేఁగులు।
పోఁకచెట్లు తాడిమ్రాఁకులు పొన్నలు పొగడలు।
పనస లిప్పలు దాడిమలు గుగ్గిలపుఁజెట్లు
ఘనచంపకములు గలవమ్మా ॥౨॥
శ్రీశాహరాజ దేవేంద్రుఁ డేలెడి చోళ
దేశమందు రాజిల్లుచున్న।
నిమ్మలు నారంగములు నారికేళములు
ఖర్జూరములు చూడవచ్చినే యమ్మా ॥3॥

రాజకన్యక॥ వ॥ అక్కడనుండే మృగాలు చెప్పవే।

ద॥ గండభేరుండములును - ఘనశరభములు
మెండైన శార్దూలములు - మీఱిన సింహములు॥
కరులు నెలుఁగులు మేటి - ఖడ్గమృగములు
సరిలేని జల్లిమెకములు - చాలఁగలవే యమ్మ ॥౨॥

వెలయు శాహేంద్రుఁడేలెడి - వేద వనమందు
పులి దుప్పి పంది జింకలును - బొడగనవచ్చితినమ్మ ॥3॥

కన్యక వచనము॥ ఎఱుకలసాని, వాసనమృగాల నేమేమి చూచినావు చెప్పవే॥

దరువు॥ కొల్లఁగఁ గస్తూరి మృగములు జవ్వాజి
పిల్లులు పునుఁగు - పిల్లులు గలవమ్మా
మొల్లమితోఁ దిశలందు వాసనలెల్ల
నుల్లమలరఁ జేయుచుండునె యమ్మ॥

కన్యక వచనము॥ వినవే యెఱుకలసాని ! మరిన్ని మందులేమేమి చూచినావు చెప్పవే.

దరువు॥ అన్ని మందులు గలవేయమ్మ
దృశ్యాంజనమును - మంచ1- దృశ్యాంజనమును మేటి
వశ్యాంజనము భూతాంజనము -
వలసినట్లా గలవమ్మా ॥౧
సంజీవకరణియు - సౌవర్ణకరణియు
సంజాత విశల్యకరణి - సంధానరణి కలదమ్మా ॥౨

కన్యక వచనము॥ ఎఱుకలసాని, రత్నవిశేషాలు చెప్పవే

---

1 మంచి + అదృశ్యాంజనము

దరువు॥ మరకతములు మంచి మాణిక్యాలు చాల
నరుదైన వజ్రి గోమేధికములును।
అరుదైన యాణిముత్యములు - వరపుష్యరాగాలు
వైడూర్యములు గలవే।
అరయంగ గొల్లాపు రమ్మొదయ చేతఁ
దిరుగుదుమే పర్వత - దేశములందును।
ఇరవొంద శాహేంద్రుఁ డేలు చోళదేశ
గిరులు విశేషాలు - తరుణి, చూడవస్తి॥

కన్యక వచనము॥ వినవే యెఱుకలసాని! మరిన్ని నదు లేమేమి చూచినావు చెప్పవే!

దరువు॥ గంగ యమున కృష్ణ - కౌశికి గౌతమియును హాకినది
తుంగభద్రి నాగనది సింధునదము ॥౧॥
వేదవతియును తామ్రిపర్ణియు -
వేదనదియు సరయువు।
భోగవతియు సరస్వత్యాదిగఁ బుణ్యనదులు ॥౨॥
చాలఁ గనుఁగొని మేటిభోసల - శాహవిభుఁ డేలెడి
చోళదేశమునందుఁ గావేరి - చూడవస్తి ॥౩॥

కన్యక వచనము॥ వినవే యెఱుకలసాని! దేవ స్థలాలు ఏమేమి చూచినావు నాతోఁ దెలియఁజెప్పవే।

దరువు॥ కాశి కాళహస్తి పళని విరూపాక్షి -
కంచి కన్యాకుమారి।
శ్రీశైలమును కామకోటి గోకర్ణము -
శ్రీరంగేశపురము - అళగిరి ॥౧॥
తుళుజాపురంబు 1 మహేరపురంబు-
మధుర పండరపురము।
అలజగన్నాథము బదరి కేదారము
హరిహరపురము జనార్దనము ॥౨॥
మాయాయవంతి యయోధ్య ద్వారక కృష్ణ
మధుర జేజురియును
మాయూరము కుంభకోణము త్రిభువనము
మధ్యార్జునము మన్నారుకోవిలె।
తిరువాళూరును చిదంబరము తిరుణామల ॥3॥
తిరుకణమంగయును తిరువయారి, వేదవనము శ్రీవాం
ఛము
తిరుకణపురము స్వామిశ్రీశైలము పాపవినాశమును ॥౪॥
రామేశ్వరమును పశుపతీశ్వరమును జూచి
శహదేవ భూపాలుఁడేలే యీకకంజపురంబు దేవతఁ
జూడవస్తినే ॥౫॥

కన్యకవచనము॥ వినవే యెఱుకలసాని ! మీజాతి వగ
లంతా తెలియఁ జెప్పవే.

---

1 మాహూర (?)

చరువు॥ మగువరో మాజాతి - వగలు వినవమ్మ
తగవుగా నిది మాకుఁ - దగవౌనె యమ్మ ॥౧॥
జగడమె కూడు మా - జాతికోయమ్మ
మగఁడు పోయిన మఱిది - మగఁడౌనెయమ్మ ॥౨॥
ఇరవొంద సంకుపూస - లిందుపూసలును
గురిగింజ పూసలను - ధరియింతుమమ్మ ॥౩॥
సారిది మద్యము ద్రాఁగి - సొక్కుదుమేయమ్మ
అరయఁ బిల్లులమాంస - మారింతుమమ్మ ॥౪॥
సింగఁ డూరకేగుశిసె - చేరియుండునమ్మ
రంగుగా వాని మేను - రచ్చింతుమమ్మా ॥౫॥
వరుస మాపెండ్లికిని - గరిమ నేడున్నర
ఖరములు నిర్ణయము - గలదె మాయమ్మ ॥౬॥
కట్టెండ నీడ గుహ - గాలివాననక
చట్టనక చెట్టనక - చరియింతుమమ్మ ॥౭॥
సింగి పాపనిఁ గన్న - సింగఁడు మందుత్రాగునమ్మ
అంగనరో కొల్లాపు - రమ్మను గొల్తుమమ్మ ॥౮॥
కొండయెఱుకతను మా - కుల వితమెల్లను
మెండుగఁ దెలిపితిని - మెలఁత, నేనిపుడు ॥౯॥
తెఱలి శాహేంద్రుఁ చోళ - దేశము జేజేల
యెఱుకతలజాతి - వగలఁ జూడవస్తి॥

ఎఱుకత వచనము:- దేశయెఱుకతజాతి యనిన్ని, అడవి యెఱుకతజాతి యనిన్ని, కొండయెఱుకత జాతియనిన్ని, జేజే యెఱుకత జాతియనిన్ని ఇట్లా నాలుగుజాతులు గలవేయమ్మ! అందులో కొండయెఱుకత జాతినేయమ్మ. మాజాతివగలంతా దెలియఁజెప్పితినే. శాహేంద్రుఁడేలే చోళదేశమందు జేజే యెఱుకతలఁ జూడవస్తినే యమ్మ.

కన్యక వచనము॥ వినవే యెఱుకలసాని, మీజాతి వగలు విని చాలాసంతోషమాయెను. ఎవరికి నెఱుకసెప్పితివి? వారే బహుమాన మిచ్చిరి? అదంతా చెప్పవే.

దరువు॥ అంగరాజేంద్రున కెఱుకచెప్పి నే-
సంగద మందితి నమ్మా।
బంగాళరాజుకు నెఱుక చెప్పినే
ముంగర నందితినమ్మా ॥౧॥
కొంకణరాజుకు నెఱుకచెప్పి నే
కంకణాలందితి నమ్మా।
పొంకిగా మగధేశు కెఱుకచెప్పి రత్నాల
బుట్టందితినే యోయమ్మ ॥౨॥
గౌడరాజు నాయెఱుక విని మంచి -
గౌడసరా లిచ్చెనమ్మ।
వేడుక మకుటేశుఁ డెఱుకవిని ముత్యాల
జోడు కమ్మ లిచ్చెనమ్మ ॥3॥

పొందుగాను పాండ్యరాజు ఎఱుక విని
సంది దండ లిచ్చెనమ్మ
అందముగ నాకోసలేంద్రుఁ డెఱుక విని
యందెల జోడిచ్చెనమ్మ ॥౮
ధరణీశులకు నే - నెఱుక చెప్పేదెల్ల
తార్కాణగా వచ్చెనమ్మా॥
వరశాహరాజేంద్రు కెఱుకచెప్పి సొమ్ములు
బిరుదు లంద వస్తినమ్మా॥

సూ॥ వ॥ ఈవిధంబునఁ బలికిన యెఱుకలసానినిజూచి రాజకన్యక పలికేమార్గము॥

ద్వి. ఎఱుకలసానిరో యిందఱ దొరల
కెఱుక సెప్పితి సొమ్ము లిచ్చిరటంచుఁ
బలికితి విప్పుడు బాగుగా నాదు
తలఁపిది యని తెల్పు తార్కాణగాను

ఎఱుకత వచనము॥ అమ్మమ్మ నీవు దలఁచిన కార్యం నిలువరంగాఁ జెప్పటకొఱకై నాయిష్టదేవతలను దలఁచుకొంచున్నానె. నీవు భక్తితో మొక్కి వినుకొంచున్నావె.

సిద్ధగణేశ, శ్రీవెంకటేశ. కాశీవిశ్వేశ, కంచివరదప్ప, ఘనకాకులప్ప, ఓబళనారసింహా, ఓనారసింహా. సోనార భైరవ,సుందర భైరవ, మధురచొక్కయ్యా,మన్నారయ్యా,

ఖండేరాయ, ఖంబమురాయ, పళ్మికేశ, వసంత త్యాగేశ, ఉజ్జేనిమహాంకాళి. ఓమహంకాళి, కంకళమ్మ కామాక్షమ్మ,ఓసూరమ్మ,ఓయక్కలమ్మ,మీనాక్షమ్మ మేటియెల్లమ్మ, ఆనందవల్లి, అభిషేకవల్లి,కుయిలారమ్మ కొల్లాపురమ్మ, మీరందఱు నాముందఱవచ్చి నిలువరే యమ్మ! ఈరాజకన్య కోరినకోరికలు కొనసాగింపరే యమ్మ!

కన్యక వచనం॥ వినవే యెఱుకలసాని, నీయిష్టదేవతలను తలంచుకొంటివే. చాలా సంతోషమాయెను. నా చేయి చూచి చెప్పవే.

దరువు। చెలియరో మొగ్గి - చెయి చూపవమ్మా
తెలియ నీతలఁపెల్లఁ దెలిపెదనమ్మ ॥౧॥
మొరఁటెనిండ గుండగ్రని - ముత్తెములు దేవమ్మా
బురుకనికి నొకయింత - బువ్వపెట్టనమ్మ ॥౨॥
ఉల్లమలరంగ నిం - దుండవే యమ్మా।
కొల్లాపురమ్మను - గోర్కడుగవమ్మ ॥3॥

కన్యక వచనము॥ వినవే యెఱుకలసాని మొరఁటెనిండా ముత్యాలున్ను నీకు హెచ్చైన బహుమానములున్ను దెప్పించి నాను. నాచేయిచూచి నాచేతిలోనుండే రేఖలంతా తెలియఁ జెప్పవే.

ఎఱుకత వచనం॥ అమ్మాయమ్మ! ముత్యాలచెయ్యి, రత్నాలచెయ్యి, పగడాలచెయ్యి, వజ్రాలచెయ్యి, మంచి బంగారువంటి భాగ్యంగలిగిన చెయ్యమ్మ.

దరువు॥ అరచేతఁ బద్మరేఖలున్నవమ్మ కాఁగా
దొరల మేలైనవాఁడు - పురుషుఁ డౌనమ్మ ॥౧॥
మెఱుఁగు మచ్చరేఖ లున్నవమ్మ కాఁగా
దొరల మేలైనవాఁడు నీకుఁ - బురుషుఁ డౌనమ్మ॥౨॥
ధనరేఖ ధాన్యరేఖ లున్నవమ్మ - కాఁగా
ఘనమైన భాగ్యములు - గలవేయమ్మ ॥౩॥
గుఱుతుఁగ జయరేఖ లున్నవమ్మఁ కాఁగా
కోరినకోర్కెలు జయమౌనమ్మ ॥౪॥

కన్యక వచనము॥ వినవే యెఱుకలసాని, నీవుచెప్పినగుఱుతు లన్నియు విని సంతోషమాయెను. తనకు నిలువరంగా నొకయడ యాలము తెలియజెప్పవే.

ఎఱుకత వచనము॥ అయితే చెప్పే వినవే.

మామంటే కన్ను, తోబుట్టంటే భుజము, బిడుకఁడంటే కడుపు, మొగఁడంటే కంఠము, ఇందులో నీవు తలంచిన కార్యము ఇటువంటి కార్యమేయమ్మ.

కన్యక వచనము॥ వినవే యెఱుకలసాని, నీవు చెప్పిన గుఱుతులన్నియు విని చాలాసంతోషమాయెను. వాఁడేయంద మువాఁడు? ఏచందమువాఁడు? ఇదంతయు నాతో జెప్పవే.

ఎఱుకత వచనము॥ అయితే చెప్పే వినవేసుండీ!

పదము॥ నిడుఁదకన్నులవాఁడె - నెఱనీటుకాఁడె
పొడవైన భుజాలవాఁడె - భోగ దేవేంద్రుఁడె ॥౧॥
నెఱయ విశాలమైన - నెన్నుదురువాఁడె।
మెఱుఁగు చామనచాయ - మేనుగలవాఁడె ॥౨॥
అరయ విశాలమైన - యురముగలవాఁడె
నెఱచందురుఁబోలు - నెమ్మోము గలవాఁడె ॥3॥
మొలకనవ్వులవాఁడె - ముద్దుమాటలవాఁడె
చెలుల మోహింపఁజేసే - చిన్నెలు గలవాఁడె ॥౪॥

కన్యక వచనము॥

వినవే యెఱుకలసాని, యిన్నోటిగుఱుతులన్నీ అనేక రాజులకు గలవు. అతనివంశము అతనిదేశము అతని తలము అదంతా నాతోఁ దెలియఁజెప్పవే.

ఎఱుకత వచనము॥ అమ్మోయమ్మ, నీవడిగిన గుఱుతులు మాత్రము చెప్పెదఁగాని యిదంతా చెప్పఁగూడునా? వేగుల వాణ్ణి అడిగేట్లు అడుగుతున్నావు. నేనేమైన చూచివస్తినా యమ్మ!

కన్యక వచనం॥ వినవే యెఱుకలసాని, యింతమాత్రమే చెప్పఁజాలకపోతే ! అయితే నీదేవతలబలిమి యింతేనా !

ఎఱుకత వచనం॥ అయితే నా ప్రతాణచూతామని యడుగుచున్నావో! అయితే నాదేవతా బలముచేత, నింకా నీవేమే గురుతులడుగుచున్నావో అదంతా నీతో నిలువరంగా చెప్పేనే

దరువు॥ చోళావనిపాలుండె – సురుచిరశీలుండె
నీలలోహితునిఁ గొలిచే – నిర్మలాత్మకుండే।
విరిబోణిరో శాహభూ – విభుని పౌత్రుండె
తరుణుండె యేకేంద్రసుతుఁడే – తంజాపురాధీశుండె॥
దీపాంబతనయుండె – దీనపాలుండె
భూపాలచంద్రుండె – భోసల తిలకుండె॥
గురుతుగా నీవు మదిని – గోరినవాఁడె
సరస శిరోమణైన – శాహరాజేంద్రుండె।

కన్యక వచనం॥ వినవే యెఱుకలసాని, నీవు చెప్పినమాటలు విని చాలాసంతోషమాయెను. ఇంకా యతనిగుణాతిశయాలు తెలియఁజెప్పవే.

ఎఱుకత వచనం॥ అయితే చెప్పే వినవే.

దరువు॥ ఆడితప్పని హరిశ్చంద్రుండె కడు
వేడుకఁ గీర్తుల వెలసినవాఁడె ॥౧॥

పోఁడిమి విద్యల భోజుఁడె గుణముల
నీడుజోడు లేనివాఁడె యౌ యమ్మ ||౨||
వితరణ కర్ణుండె - విభవ దేవేంద్రుండె
సతతక కవిగాయక - జనపాలుండె ||3||
జితరిపు నికరుండె - శ్రీశాహేంద్రుఁడె
యతఁడే యన్నిట - నసరినవాఁడె ||౪||

ఎఱుకత వచనము॥ అమ్మాయమ్మ! నీవు కోరినటువంటి శాహరాజదేవేంద్రునికి నింకా చాలాసంతోషములు వచ్చి చేకూడుచున్నవే యమ్మ.

రాజకన్యక వచనము॥ వినవే యెఱుకలసాని, నీవు చెప్పిన మాటలువిని చాలాసంతోషమాయెను. అదియెట్లానో నాతోఁ దెలియఁజెప్పవే.

ఎఱుకత వచనం॥ అయితే చెప్పే వినవే.

దరువు॥ నీలాంబరి॥

సకలేశుఁడైనట్టి - శాహరాజేంద్రునికి
సకలరాజ్యములు ని - చ్చగ వచ్చునమ్మ।
వెలలేని నవరత్న - ములు గరులు హరులు
చెలువైన ధనము చాల - చేకూడునమ్మ ||౧||
గట్టిగా శ్రీశాహ - ఘను పట్టపు రాణికిఁ
బుట్టుదురు శ్రీకృష్ణుఁ - బోలు సుతులమ్మ ||౨||

ఎనయ నిటువంటి శా - హేంద్రుఁ డెన్నఁడేలు
నని తలఁచి నీవు న - న్నడిగితి వమ్మ ।3।

రాజకన్యక వచనం॥

వినవే యెఱుకలసాని, నీవుచెప్పినమాటలు విని చాలా సంతోషమాయెను. ఆయొక్క శాహంరాజదేవేంద్రుఁ డెన్నాళ్లలో వచ్చి పెండ్లాడును. అదంతా నాతోఁ దెలియఁజెప్పవే.

దరువు॥ తరికి బురికి యెఱుకతెల నా
సరిగాఁ జూడకువే యమ్మ।
యెఱుక తార్కాణచెప్పే - యెఱుకతనమ్మ ।౧।
మరలని నామాట గవ్వ - మాటలు గావమ్మ
యురిక పొమ్మేదానఁ గాను - ఉవిద వినవమ్మా ।౨।

యెఱుకత వచనము॥ అయితే చెప్పే వినమ్మా.

దరువు॥ తెలియ ఒండే రెండే మూడే - దినములలో శాహేంద్రుఁడు
చెలువుగ నీచెట్ట - చేకొను నమ్మ ।౧।
సింగట బొంగటగాదె-చెలియరో నా పలుకులెల్ల
అంగనఁ తార్కాణ యిప్పు-డవుచున్న వె॥ అమ్మ॥ ౨॥
ఇంచుఁబోణి శ్రీశాహేంద్రు-డిపుడువచ్చును వాని
కిచ్చే మంచి బహుమానములు-దనకిప్పించవలెయమ్మ।3

కన్యకవచనం॥ వినవే యెఱుకలసాని, నీవుచెప్పిన మాటలు విని చాలా కర్ణరసాయనమాయెను. ఇవిగో బహుమానములు అట్లానే శాహరాజదేవేంద్రుఁడు వస్తే యింకా అతనిచేత చాలా బహుమానములు తీసి యిచ్చేదనే.

సూత్రధారవచనము: అవురా యీ విధంబున నంతటఁ గథాసంవిధాన మేవిధాన నంటే.

సింగఁడు నానాదేశములువెదకి సింగినిఁగానక శాహేంద్రుఁడేలే చోళదేశమందుఁ దన సింగియుండే వార్తవిని యీమెను వెతకవచ్చే మార్గము

దరువు॥ సౌరాష్ట్రము॥

కొక్కెఱ రెక్కలు మెఱయ-గూనివీపు గునిసాడఁగా
చిక్కబుట్టి చంక వేసి-సింగఁడు యిపుడు వెడలె॥

దరువు॥ సింగఁడువచ్చెను-ఎఱుకల సింగఁడువచ్చెను।

సింగఁడు వచ్చెను-సింగిని వెతకుచు
చొంగ నోటఁగాఱఁ-జొక్కుచును ౧॥
చిఱుత యీఁతకొంట-చేతులొడ్డుకొంట
గుఱిగపక్షులతోను-గుఱియొడ్డుకొంట ౨॥

సూత్రధారవచనము: వినరోయి భాగవతులు! మనమాడే పాడే సభలోను వీఁడెక్కడనుండి వచ్చినాఁడో యడగరోయి.

పరిసంగి॥ ఓరి సింగా,

సింగ: ఏమిరాయమ్యో

సూ: ఎక్కడనుండివచ్చితివిరా?

సింగ: ఇట్లా తూర్పుగా పోరాఅమ్యో

సూ: కాశిలోనుండి వచ్చితివా?

సింగ: అది చూచి వస్తిరా అమ్యో. ఇట్లా బడమరగా
బోరా అమ్యో

సూ. మలయాళమా?

సిం: అది చూచివస్తి. యిట్లా యుత్తరంగాపోరాఅమ్యో

సూ. రామేశ్వరమా?

సిం: అది చూచివస్తి. దక్షిణంగా పోరాఅమ్యో.

సూ: నిలువరముగాఁజెప్పరా, ఎక్కడినుండివచ్చితివో?

సింగ: ఆయింట్లోనుండి యిక్కడికి వస్తిని

సూ: నీవు వచ్చిన కార్య మేదిరా?

సింగ: సింగినిఁగానక నానా దేశంబులును వెదకి శాహేంద్రు
డేలే చోళదేశమందుఁ దన సింగియున్న వార్త
విని వస్తిరా అమ్యో

సూ: పక్షులఁ బట్టనేర్తువఁటరా?

సింగ: నాచేత వలలు లేవురా అమ్యో

సూ: అందు కేమికావలెరా?

సింగ: జనపనార, జిల్లెడునార గావలెరాయమ్యో

సూ: ఇందు తీసికోరా (వలలుచేసి యొడ్డేది)

ద॥ పొంకిగఁ బక్షులఁ బొంచిపట్టెద నలు-
వంకలందుఁ జాల-నలలొడ్డి॥
అల్లవీధినుండి-నల్లపిల్లొక్కటి
మెల్ల మెల్లనె యెదు-రిల్లుచేరెర॥

సింగ: తగిలెరా అయ్యో
సూ: పులి తగిలెనా?
సింగ: నా యింటిపడుచు పట్టురా అయ్యో.
సూ: మరేమిరా?
సింగ: దివటికొంట రారా అయ్యో
సూ: కొంట వస్తిరా
సింగ: మీయింట్లో యెనుమువుందే, దానిగుడ్డలో జోంబి
అంటా కూసునే. అదియేమిరా?
సూ: దోమ అటరా?
సిం: అదేరాఅయ్యో
(ఈపక్రారాన చరణాలు కన్నిటికీ చెప్పేది)

ద॥ కొక్కెరవచ్చీని కూయకురాయోరి
కొక్కెరవస్తే నీకేందిరా॥
మిక్కిలి నేదానిరెక్క-పట్టెదరా॥
దిట్టపందిమిట్టి మిట్టిపడుచుఁ జెరువు।
కట్టనుగోరాడి కదలుచున్నదిరా 3॥
తప్పకచూడుమ - దుప్పి దోవతప్పి
తిప్పకిరిందఁజాల-తిరుగుచున్నదిరా ౪॥

వలలకుఁదగులక-వంచించుకయిపుడు
ఎలుగు అల్లపొద-కేఁగుచున్నదిరా ॥

సూ: నీవు గట్టికాఁడవు, కంటివి. నీవు నీసింగిని వెదకపోరా

ద॥ సింగిని గానను గా

సింగిని గాన నీ-సీమలోను నేను
రంగుగ నది యే-రాజ్యముననున్నదో।
కొంగలు కాకు లె-క్కువ గండుపిల్లులు
బంగినీళ్ళుదెస్తి-బాగుగా దానికి॥

సూ: సింగిని గంటివా?
సింగ: లేదురా అయ్యో
సూ: సింగిని జూపితే మా కేమి యుచితం?
సింగ: మంచిమంచి లంజమందు చెప్పేమురాఅయ్యో
యింకా అనేకమందులు చెప్పేమురా అయ్యో
సూ: అనేక మందులు చెప్పెదవే. నీ సింగిని జూడరా యిదిగో
సింగ: స్వామి! నీకు దండం, నా సింగినిజూపు
సూ: ఓరి. ఏల కాలికి మొక్కు-చున్నావురా?
సింగ: దేవుడీవలెనుందిరా అయ్యో
సూ: దేవుడు గాదుర. ఎఱుకచెప్పి సొమ్ములు సింగారించుకొన్నదిరా, సింగేరా కుయ్యిరా!
సింగ: ఓ సింగి!

సూ: ఓరి. యూరివారిసింగిని నీ సింగియని యెట్లా చెప్పు-
చున్నావురా?

సింగ: అదిగాదురా నా సింగేరాఅయ్యో!

సూ: నీసింగైతే నీవు పిలుస్తే పలుకలేదే

సింగ: ఓ సింగి!

సూ: అయితే పిలుచుచున్నాను చూడరా. ఓ సింగి!
ఓ సింగి!

సూ: అయితే నీసింగికి ఏమేమి అడయాలం కల్దా

సింగ: తోడను మచ్చకద్దురాఅయ్యో

సూ: అయితే చూచి పిలువరా

సింగ: ఓ చింగి, నే పిలిస్తే పలికెరాఅయ్యో. నా సింగేరా
అయ్యో

సూ: అయితే యింకా యొకసారి మెల్లఁగాఁ బిలువురా

సింగ: ఓ సింగి అక్క;

సూ: ఓరి యోరి వెర్రివాఁడా! పెండ్లామును అక్క యని
యేల చెప్పుచున్నావుర!

సింగ: లేదురాఅయ్యో. తిమలపాకు ముందరగా ఏమిరా
వేసికొనేదిరా అయ్యో

సూ: వక్కయటరా?

సింగ: అద్దారాఅయ్యో. ఓ సింగిఅమ్మ!

సూ: ఓరి వెర్రివాఁడా! పెండ్లాన్ని అమ్మా యందురా?

సింగ: చిన్నపడుచులంతా ఆడుదురే అదేమిరాంఅయ్యో
సూ: అది అమ్మామ్మనె
సింగ: అదేరా అయ్యో. ఓ ఛింగి;
సింగి: ఏమిరా సింగా!

దరువు॥ ఎక్కడపోతివె యింతసేపు నీవు సింగి
ఎక్కువన్నృపులకు నెఱుకచెప్పఁబోతి సింగా ౧॥
ఏమేమి వారు నీ-కిచ్చిరి తెలుపవె సింగి!
ఏమనిచెప్పుదు-నీ సొమ్ములిచ్చిరి సింగ ॥౨।
తలిరాకు మోవిపైఁ - బలుగంటు లేవేడ సింగి!
చిలుకను ముద్దాడఁ - జంచునఁ జేరెరా సింగా ।3॥
కులుకు గుబ్బలపై - గురుతు లిదేడ సింగి।
అలపిల్లితోఁ జె - ర్లాటలాడఁగఁ జేతె సింగా ।౪।
మోసమాయె నీ - మోమేల వాడెనే సింగి !
దేశములెల్లను - దిరుగుట వల్లర సింగా ।౫।

దరువు॥ రేగుప్తి॥
వేడుకమీఱంగ - వింతగ మనమిపుడు
జోడుగూడుందాము - సుదతిరో రావె।
పోఁడిమి నెప్పటి - జాడల నాలాగే
కూడుందాము రార - గురుతుగ సింగ ।౧।

సూ. వ. ఈవిధంబున సింగి సింగఁడుఁ గూడియున్న యా తదనంతరంబున రాజకనక య్యెఱుకలసానిని జూచి పలికే మార్గము.

కన్యక వచనము॥ వినవే యెఱుకలసాని, నీవు నీసింగనితోఁ గూడుకొని చాలాసంతోషంగా నున్నావు. తనతోఁ జెప్పిన కార్యము ఇంకా సఫలముగాకపోయెను. నీంవైతైనా యెఱుకల సానివా? కాదుపోవే.

యెఱుకత వచనం॥ అమ్మమ్మ నీతోఁజెప్పినకార్యము సఫలముగాకపోదు. ఇదిగో యిప్పుడు శహారాజదేవేంద్రుడువచ్చి నిన్నుఁ బెండ్లాడుచున్నాఁడు. అంతపర్యంతమున్ను సింగఁడు నేనున్ను ఈస్థలాననేయుండి నీయొక్క పెండ్లిమహోత్సవము చూచి నీ ప్రాణనాయకుఁడైన శాహారాజదేవేంద్రునిచేత నింకా చాలాబహుమానములు గైకొని మఱి మాస్థలానకుఁ బోవుచున్నామె యమ్మ.

సూ. వ. అంతటఁ గథాసంవిధాన మేవిధాన నంటేను. తొలుత రాజకన్యక చిలుక కోకిల గండుతుమ్మెదను శాహ రాజదేవేంద్రుని వద్దికి దౌత్యమంపఁగా నవిపోయి యాకన్యక వితంబు తెలిపిన నతం డంగీకరించి కన్యక చేరునను నిండు కొలువైయుండఁగాఁ జెలికత్తె రాజకన్యకను జూచి పలికెడి మార్గము.

ద్వి. విను రాజకన్యక విన్నవించెదను
పనివడి యెఱుకత పలికినరీతి
సదయుఁడు భోసల శాహభూవరుఁడు
ఇదె కొలువైయుండె నేపు మీఱఁగను
మరు కేళిఁ గూడుము మనసురంజిల్ల
* * * * *

సూ. వ. అపురా యీవిధంబునఁ జెలివాక్యంబులు విని రాజకన్యక శాహరాజదేవేంద్రునిఁ జూచి పలికే మార్గము.

పదము॥ నన్నె పెండ్లాడు మీా - మన్నె రాయ
శాహ మహీపాల యెంతైన.

ప॥ నన్నె మీారాజకన్యను నే - నీవు
అన్నిట నెఱజాణుఁడైన నాసామి।
అన్నదమ్ములఁ దల్లి - యండటి యనుమతి
నిన్నెగోరి చాల - నెఱనమ్మి వచ్చితి ।౧।

చిన్నదానన నీ - చిత్తమునందు నీవు
ఎన్నకు కొంకొంక - మెఱిఁగినదాన।
తిన్నఁగఁ జిన్నలఁ - దేలించ నేర్తుర
కన్నెలు వెయివేలు - ఉన్ననుగాని ।౨।

చక్కనివారిలోఁ - జక్కని వాఁడవని
మిక్కిలి నేనీకుఁ - జొక్కి వచ్చితిరా।
గ్రిక్కన గిరిరాజ - కవినుత శాహేంద్ర!
మక్కువ రతిని నా - మగఁడు చేకొన్నట్లు ।౩।

పదము॥ కన్నుల పండువాయెరా

సూ. ఈ విధంబున రాజకన్యక శాహరాజదేవేంద్రునిఁ గూడియుండఁగా నద్దనుండే చెలికత్తెలు శోభనమంగళముపాడే మార్గము.

శ్రీకరునికి రాజ - శేఖరునికి
పాకారి సన్నిభ - వైభవునికిని।
శాకేందుముఖునికి - రాజీవనయనునికి
ఏకేంద్రసుతునికి - భోసలేంద్రునికి
శోభానె శోభనమె ॥౧॥
కనకాద్రి ధైర్యునికి - కరుణానిధికి
ఘనునికి మిగులఁజ - కృనివానికి॥
మనసిజ రూపునికి - మహనీయశీలునికి
దినకులునికి దీపాంబా - తనయునికి ॥౨॥
గిరిరాజపాలునికి - సరసునికి
ధారల శిఖామణికి - ధరణి పతికి।
పరమేశు కరుణ - వడసినవానికి
సరిసాటి లేనట్టి - శాహేంద్రునికి ॥౩॥
మహారాజశాహేంద్రునికి మంగళం - మిగుల
మహనీయశీలునికి మంగళం।
వనధి గంభీరునకు - వనజలోచనునికి
మనసిజరూపునికి మంగళం ॥౧॥
తంజాపురీశునికి - తరుణి పాంచాలునికి
మంజుల భాషణునికి మంగళం ॥౨॥
వాసవ నిభునికి - వరసాహిత్యభోజునికి
మా శాహరాజేంద్రునికి - మంగళం ॥౩॥

కొరవంజి సంపూర్ణము.

---

59

# రాజకన్యా పరిణయము

గిరిరాజు

# రాజకన్యా పరియణము

శ్రీకరంబుగ రాజశేఖరుండైన
యే కేంద్రసుతుఁడు శాహేంద్రుఁడు వింత
సారిరాఁగా జూచి సఖిని దాఁగూడి
యా రాజకన్యక యలరి మోహించి
వచ్చుటయును సఖి వచ్చుట. ముదము
హెచ్చఁ గన్యకు దాది కెలమి భాషణము,
తనరంగ నాకన్య తలిదండ్రులపుడు
మునుకొని వచ్చుట, ముద్దుతనూజ
వితమెల్ల దాదిచే విని హరుసించి
సుతను శాహేంద్రుకు సొరిది నిచ్చుటయు
నన్నివిధమ్ముల నమరిన రాజ
కన్యాపరిణయంబు ఘనత తోడుతను
గరిమను గిరిరాజకవి రచియించె
ధరణిలో నాచంద్రతారమై పొదల.

సూత్రధార వచనం:- ఔరా యీవిధంబున కథాసంవిధానంబేవిధాన సంతేను. శాహమహారాజ దేవేంద్రుండు సారిరాఁగా కని మోహించి రాజకన్యక విరహాభరంబునకోర్వఁ జాలక చెలిఁగూడి శృంగారవనంబునకు వచ్చేమార్గం.

ద్వి. చిత్రజు మదదంతి చెలుల మేల్బంతి
పుత్తడిబొమ్మ పెంపొందు పూరెమ్మ
యలి నీలవేణి బాగా శుకవాణి
జలదసన్నిభ వేణి సైకతశ్రోణి
వెన్నెలలోఁ దేట విరవాదితోఁట
కన్యకామణి శాహాఘనునిఁ గనుఁగొని
విరహాభరంబున వెతలఁ జెందుచును
అరుదెంచెఁ జెలితోన నలవనమునకు

దరువు॥ కన్యక వెడలె హోయలుమీఱ
శాహరాజదేవేంద్రునిపై-మోహితురాలైనరాజ
ఆహారనిద్రలు లేక విర-హంబున జాలిపొందుచు ౧॥
పండువెన్నెలకుఁదన-గుండె ఝల్లుఝల్లుమనఁగ
నిండుయుగముగ నొక-నిముషము నెన్నుచును ౨॥
సరస శాహేంద్రమయముగ-జగమెల్లఁ దలఁచుచు నిపుడు
కరములనించుక మణి-కంకణములు జారంగ ౩॥

దరువు రాజకన్యక వెడలె-హోయలుమీఱ॥ప॥
రాజకన్యక వెడలె-రాజహంస నడలను
రాజబింబానన వల-రాజుమంత్రదేవతనఁగ ౧॥
భూషణములను సతులు-భూషితులై దనరంగ
భూషణములకెల్లను-భూషణము తానగుచు ౨॥

చిగురు విల్ కాఁడు మేటి-చిగురువిల్లు చేతబూని
చిగురుఁబోణి వెంట వెంటఁ-జిగురంటినరీతినిరాఁగ 3
రాజచంద్రుఁడైన శాహ-రాజేంద్రునిఁ గూర్పుమని
రాజముఖుల వేఁడుచు గిరి-రాజసుతుని దలంచుచు ౪॥

సూత్రధారవచనం: ఔరా యీవిధంబున నిద్దరు రమ్య ప్రదేశాన గూర్చుండి చెలికత్తె నాయకురాలినిజూచి పలికే మార్గం.

ద్వి. విను రాజకన్య, నీ విధముఁ జూచినను
దనకు నచ్చెరువుగాఁ దనరుచున్నదియు
ఎన్నఁడు లేనట్టి యీవిరహంబు
కన్య, నీ కిప్పు డెక్కడినుండివచ్చె
ఎవ్వనిఁజూచితి వింపొందఁదనకు
నివ్విధంబెల్ల నీ వెఱిఁగింపవమ్మ !

నాయకురాలి వచనం: అయితే నీతో దాచేదేమియున్నది చెప్పెద వినవే

పదం॥ చూచి మోహించితినే శాహమహీపాలకుని -
సుదతి వినవే ।ప।
మించి యందంబు నెమ్మేన మీఱఁగను శ్రీ
మించుసొమ్ములను రాణించుచుండ

పంచశరుకై వడిని బరగు నేజముబూని -
ఎంచదగినట్టి తేజి నెక్కి రాగా నేడు ౧॥
శూరులు వజీరులును ధీరులు నల దునే
దారులును దొరలును భటవారములును
ధీరతను గొల్వగను దేవేంద్రుకై వడి
వారణేంద్రము నెక్కి సారి రాగా నేను ౨॥
మొగమునను నిగనిగని-నగవులు చెలంగగను
వగలచే మగువలను వలపించుచు
తగిన తమ్ములతోన దనర శాహేంద్రుడును
సొగసుగను హొయలుపై సొంపుమీఱగ రాగ
భామినీమణులెల్ల భరతవిధములతోన
వేమాఱు నాట్యములు వినిపింపగా।
సామి మా గిరిరాజ సన్నుతుడు ముదమునను
శ్రీమించు త్యాగేశు సేవించగా నేను ౪॥

సూత్రధారవచనం: అవురా యీవిధంబున వృత్తాంతము
చెప్పి చెలినిచూచి రాజకన్యక విరహ మభినయించేమార్గం

దరువు॥ చాలమరులుకొంటినే శాహేంద్రుడు-
సారి రాగా నే కంటినే।
ఏలాగున వేగింతునే, అమ్మ యీ మోహ
మెవ్వరితో విన్నవింతునే ౧॥

కాయజుఁడదిగో హెచ్చెనే, ఓయమ్మ నన్ను
గదిమి చెఱకు విల్లువంచెనే
హాయిలేనిదాన నైతినే, ఓయమ్మ నేను
ఆఁడుపుట్టు వేల పుట్టితినే ౨॥
వెన్నెలకాఁకలాయెనే, ఓయమ్మ యిప్పుడు
విరహమగ్గల మాయెనే
ఎన్నఁడు కోరికీడేరునే గిరిరాజపాలుఁ
డెప్పుడు నన్నుఁగూడుండేనే 3॥

సూత్రధారవచనం: అవురా యీవిధంబున విరహ మభినయించే సమయమందు మబ్బుమందార వచ్చెఁ గనక విరహ మధికమై వద్దనుండే చెలినిఁజూచి పలికేమార్గం.

పదం॥ ఇంతి వర్షయోగమునచ్చె నెట్లాయోర్తునే।
రంతుకాఁడు శాహమహా-రాజ దేవేంద్రుఁడు రాఁగ ॥ప॥
జలదములెల్ల మిక్కిలి-నలుదెసలందుఁగమ్మికొ
తళతళమని మెఱుపులు-దనరుచున్నవి।
కలికి యీసమయాన-గాంతుఁడు రాఁడాయెనె
వలరాజు పగసాధించె-వానికిఁ దోడుగా నేఁడు ౧।
కదిసి మేఘములెల్ల-గర్జనచేసేది చూచి
మదమున మయూరములు-ముదమున నాడఁగా।
మదికలంగ * * * * వీవంగ
బెదరి నేను నాథున-కెదురెదురెచూచే వేళ ౨।

తామరమొగ్గలోనఁ-దగిలిన తుమ్మెదరీతి
వేమారు చిక్కులలోనైతి-నేమిసేతునే
భామరో గిరిరాజనుతుఁడు నా-సామియైన
శాహేంద్రుఁడు
ప్రేమమీఱంగ నన్ను-బెండ్లాడి కూడక మున్నె 3॥

సూత్రధారవచనం: ఔరా యీవిధంబున ఆవలి కథాసంవిధానం బేవిధానసనం బేను. కన్యక శృంగారవనంబునకుఁబోయి యింకా రాకపోయెనని కన్యక తలిదండ్రులు చెలికత్తె నంపించి చూచిరమ్మనఁగా చెలికత్తె వచ్చేమార్గం

ద్వి. శృంగారములను రాజిల్లెడి మేన
బంగారుసొమ్ములు బాగుగాబెట్టి
తెలివొందఁ గస్తూరి తిలకంబు దిద్ది
పొలుపొందు పాపటబొట్టు తాఁగట్టి
మంజుల నవరత్న మయములైనట్టి
పంజులకమ్మ లింపార వీనులను
గులుకు గుబ్బలు చాలఁగునిసి యాడఁగను
వలరాజు శరము కైవడిని వింతగను
జెలువు మీఱినయట్టి చెలియ యీవేళ
వెలయంగఁ గన్యను వెదకుచు వెడలె.

దరువు॥ చెలియ వెడలె వింతగ - కులుకునడల ॥ప॥
చెలియ వెడలె వింతగ - చిత్తరు బొమ్మోయనఁగ।
వెలయఁగ రాజకన్యను - వెదకుచు వనమునకిపుడు।౧।

కులుకుగుబ్బ లుల్లసిల్లఁ - దళుకుఁజెక్కులు మెఱయ।
మొలకనగవులు ముద్దు - మోమునరాణించఁగాను। ౨।

సూత్రధారవచనం॥ అవురా యీ విధంబున చెలికత్తె వచ్చి కన్యక విరహ మభినయించఁగా జూచి యొకదిక్కున పొంచియుండే సమయంబున, కన్యక యెప్పటివలెనే విరహ మభినయించే మార్గం.

పదం॥ పొలఁతి వాఁ డిందు నెప్పుడువచ్చుఁ దెలుపవె
చెలువుఁడు శాహేంద్రుఁడు ॥పల్లవి॥
కలికి వాని నేను - దలఁచితే గుబ్బలు
పలుమారు రొమ్మెల్లఁ - జెలరేఁగుచుండునె॥ ౧॥
వెలయు వాఁడు మోవి - విందుచేసి నప్పుడె
యెలమి నాబడలిక - లెల్లఁదీరునె। ౨॥
విరిబోఁణిరొ వాఁడు - విడె మిచ్చినప్పుడె।
అరయఁ బెన్నిధాన - మబ్బినట్లుండునె॥ 3॥
గిరిరాజనుత శాహ - వరుఁడు నన్నుగూడితే।
యిరవొంద సామ్రాజ్య - మేలినట్లుండునె॥ ౪॥

సూత్రధార వచనం॥ ఔరా యీవిధంబున పొంచియున్న చెలికత్తె రాజకన్యక విరహమభినయించగా చూచి వద్దికివచ్చి పలికే మార్గం.

చెలికత్తె వచనం॥ వినవె కన్యకామణి, నీయందు నొకవింత కంటిని. నీవు విచారంగా నుండే దేమి తెలియజెప్పవే:

కన్యక వచనం॥ వినవే చెలియ, మేము వినోదముగా ఆట్లాడుతూవుంటిమి. అదిచూచి నీవు నిలవరమనియెంచి నన్నడిగేది ధర్మమటవే నీకు.

చెలి వచనం॥ ఈవినోదాలంతా నేనెఱుంగుదును. ఇంతమాత్రము తెలియక యిషువంటిరాజు అంతఃపురములో తిరుగుదునటవె. నీకోరిక యీడేరందుకు జేసేను. వంచనసేయక నాతో చెప్పవే.

దరువు॥ దాచనేల తెలుపవె కన్య నీవు
తనకు వెఱవకువె యిపుడు ౧॥
చెలియతోఁ జెప్పినది వింటినె నేను
కలికి, నీవిరహవ్యథ కంటినె ౨॥
నీతోన నెనరైనదాననె నేను
నాతో నిదిదెల్ప వాదేలనె ౩॥

సూత్రధార వచనం॥ ఔరా యీవిధంబున దాచజూచి విరహాతిశయంబుచేత దాచగూడక నిలువరంగా అడిగిన చెలికత్తెనుజూచి పలికేమార్గం.

పదము: నిన్న సాహేంద్రుఁడు సారిరాఁగా-నేజూచి మోహించితినే।
ఎన్నఁడు తెలియనిమోహా-మిపుడు నేనుజెందితి ॥ప॥

కన్నులు వంచున్నగాని-కన్నీరురాలీనె చాల
చెన్నుగా నూరకుండేమంటే - చిత్తము కలఁగేనె
చెలియ॥ ౧॥

పూనియుండేమంటే ధైర్యము-పొందుగా చెదరీనె
యమ్మ
నేనొక్క దిక్కునుండేమంటే - నిలిచినచోట నిలువ
నీయదె ౨॥

మఱచియుండేమంటే వాని - మరువనీయదె నావలపు
నెఱియ నిదురపొయ్యేమంటే-నిదురరాదేవోయమ్మ
కన్నెకు న్యాయమిదిగా - దన్నా నాచిత్తము వినలేదె
తిన్నఁగా నిందుకుపాయము - దెలుపవే నెతచెందు
చున్నానె ౩॥

చెలికత్తె వచనం॥ వినవే కన్యకామణి, ఇది దోసమని మన స్సున నెంచపనిలేదు. అది యెట్లాగంటే చక్కనివారిలో చక్కనివాఁడైనటువంటి, పున్నమచందురువంటి మొముగలటువంటి మొక్కఁదగినటువంటి ముద్దుశాహేంద్రుని జూచినదే ధన్యురాలౌను. అట్టిపట్ల నీవుచూచి మోహించినావుగాఁబట్టి యేకన్యలు నీకు సరిసాటిగాదు. ఇటువంటికార్య మేలదాచేవు. అట్లానె మీతల్లిదండ్రులతో తెలియజెప్పి శాహామహారాజ దేవేంద్రుని పతినిగాజేసేను. అట్లానే మీతల్లినిదండ్రిని పిలుచు కోవచ్చేను. ఇక్కడ నుండవే.

సూత్రిధార వచనం॥ ఔరా యీవిధంబున ఆవలి కథా సంవిధానం యేవిధాన సంశేను. చెలికత్తెపోయి యీవృత్తాంతమంతా చెప్పగా విని సంతోషమంది కన్యను ఆదరించవలసి కన్యక తలిదండ్రిలు వచ్చేమార్గం.

పద్యం॥ మిక్కిలి మేటిసొమ్ములును మేనఁ జెలంగఁగ నెమ్మొగంబునం
జక్కఁగ నవ్వుదేఱఁగను జందురుకైనడి తేజరిల్లుచున్
మక్కువతోడుతన్ దనదు మానినితోడుతఁ గూడి వేడ్కగా
గ్రక్కున రాజువచ్చెఁ దనకన్యను వింతగ నాదరింపగన్

దరువు॥ రాజముఖియైన తనత - నూజ నాదరించను
రాజశేఖరుఁడు వచ్చె - రమణినిగూడి వేడ్కను ౧॥
మిన్నైనసొమ్ములు తన - మేనను రాణించుచుండఁ
జెన్నుగా వచ్చెను రాజ - శేఖరుండు వింతగను॥ ౨॥

సూత్రిధార వచనం: ఔరా యీవిధంబున రాజు తన పత్నితోడఁగూడ వచ్చి కన్యనుజూచి పలికేమార్గం॥

దరువు॥ కన్యరో యిది తగవు - కాద నెంచకమ్మ।
పన్నుగా నీవు కోరినదే - బాగాయె నమ్మ ౧॥
ఎన్నదగినట్టివాని - నేకేంద్రు తనయుని
మన్నెహం వీకుని శాహ - మహీపాలునిఁగోరి ౨॥

ధన్యురాలవైతివె నీవు - తరుణులలో నమ్మ
మున్ను జేసినట్టి భాగ్య - ము ఇదేనోయమ్మ 3॥
భాసురాంగిరో వినవే - పరమేశు కృపను
శ్రీశాహేంద్రునినే పతిగాఁ - జేసెదనేయమ్మ॥ ४॥

సూత్రధార వచనం: ఔరా యీవిధంబున కన్యకసిగ్గుచేత నూరకేయుండగా చూచి, కన్య తల్లిదండ్రులు చెలికత్తెను జూచి పలికేమార్గం.

రాజ వచనం: వినవే చెలియ. మన కన్యకైతే శాహామహా రాజదేవేంద్రుని కోరియున్నది. ఆతడు సకలదేశాధీశ్వరుండు, ఇనవంశ కలశాబ్ధి పూర్ణచంద్రుండు, శహాజిరాజపౌత్రుండు. ఏకరాజపుత్రుండు, దీపాంబికాతనయుండు. బహుసుఖంగా నుండేవాడు. మనమాట విని అంగీకరించునో అంగీకరించడో తెలియదు. ఇందుకు నెట్లాయుపాయము చెప్పవే.

చెలికత్తె వచనం: వినవయ్యరాజేంద్ర, శాహామహారాజ దేవేంద్రుడు బహుదేశాధీశ్వరుండున్ను బహుసుఖంగానుండే వాడున్ను కాబట్టి సర్వజ్ఞుండు. మన కన్యరూపరేఖావిలాసములు తెలియఁజెప్పి ప్రార్థిస్తె అవశ్యమంగీకరించును. కాఁగా నేపోయి పెండ్లియొనఁగూర్చుకొని వచ్చేనయ్యా.

రాజ వచనం: అట్లానే పెండ్లియొనగూర్చుకొని రావే. నీ త్రాణచూతాము.

సూత్రధార వచనం: ఔరా యీవిధంబున పలికిన రాజు వాక్యంబులు విని చెలికత్తె శాహమహారాజదేవేంద్రుని సభ చేర వచ్చేమార్గం.

దరువు। కులుకు గబ్బిగుబ్బలపై - గులుకుగ హారములెల్ల।
తళతళమని మెఱయంగ సఖివెడలె - వెలయ శాహ॥
విభునిఁ జేరంగ

సూత్రధార వచనం: ఔరా యీవిధంబున సభఁజేరి చెలికత్తె శాహమహారాజేంద్రునికి సలాముచేసేమార్గం.

దరువు॥ భూపాలవందిత చరణురె సల్లాం।
భువనైక వీరాధివీరులె సల్లాం॥
రూపజిత మదనగర్వులె సల్లాం।
దీపాంబాతనయ శాహేంద్రు రేసల్లాం॥

సూత్రధార వచనం॥ ఔరా యీవిధంబున సలాముచేసి శాహమహారాజదేవేంద్రునితో మరిన్ని పలికేమార్గం.

ద్వి. సరస సద్గుణసాంద్ర శాహరాజేంద్ర
గరిమతోఁ జుత రాజకన్యక నలచె
నరయ నీతోమాటలాడి రమ్మనుచు
గరిమ నన్ననుప నిక్కడికి వచ్చితిని
గనకాంగి వితము నిక్కముగ నేనిపుడు
వినిపించెదను నీవును నవధరింపు.

సూత్రధార వచనం: ఔరా యీవిధంబునఁ జెలికత్తె శాహమహారాజదేవేంద్రునితో కన్యకయొక్క రూపరేఖా విలాసమంతా మరిన్ని తెలియఁజెప్పే మార్గం.

పదం: బాల నీకే తగినదిరా - మేఁగా నానఁగూర్చకోర -
మేటి శాహభూపాల॥ పల్లవి॥

మొలకచన్నులు గలిగినది - చెలులమిటారి యది
మొలకనవ్వులుగల - ముద్దు నెమ్మోమునది
వలరాజు చికిలికటారి యది॥ ౧॥

మేలైన హంసనడలది - మిగుల ముద్దుకలకంఠి యది
వాలుఁ గన్నులది - వలరాజు శరమది
వాలాయముగ నీకే - వలచియున్నది మా॥ బాల॥

సరససంగీతము నేర్చినది - చక్కెరకెమ్మోవిది
గుఱుతుగ నిన్నిపుడె - కోరియున్నది
గిరిరాజనుత శాహ - వర, పెండ్లాడఁ దగినది। ౩॥

సూత్రధార వచనం: ఔరా యీవిధంబున చెలికత్తె శాహ రాజ దేవేంద్రునితో బాలామని పలుకరించి తిరిగి యీ నాయకుని చిత్తమందు ఇంతచిన్న బాల తనకేమిటికని యూహ బొయ్యీనని మరిన్ని చెలికత్తె పలికేమార్గం.

దరువు। గోలయని యెంచక - బాలయని విడువక।
చోళభూపాలశాహేంద్ర - చాలబలిమినేలుసామి। ౧॥

పూలగుత్తిని మిగుల - పొందుగ తుమ్మెద।
వాలినయప్పుడె యది - వాడున యెందైన సామి ౨॥
చక్కగ మేటిరత్నము - సానపెట్టకనే
మిక్కిలి కాంతులచేత - మీరునె వింతగసామి॥ 3॥
చొక్కమైన చందనము - సొగసుగ రాయకనె
యెక్కువైన వాసనల - నిచ్చున యెంతైనసామి॥ ౪॥
గిరిరాజసుత శాహేంద్రి - చెఱకు నలచకనె
సరసరసము నిచ్చున - సఖిని జోడుగూడు సామి॥ ౫॥

సూత్రధార వచనం: ఔరా యీవిధంబున చెలికత్తెపలుకరించఁగా శాహామహారాజదేవేంద్రుఁడు కన్యను బెండ్లాడుటకు సమ్మతించినభావము తెలిసి చెలికత్తె కన్యను కన్యక తలి దండ్రిలను పెండ్లికి తోడుక్కో పొయ్యేటందుకు వచ్చే మార్గం.

దరువు॥ సంతసమున శాహేంద్రుఁడు సమ్మతించఁగ
సకియ కన్యను జేరవచ్చెను॥

సూత్రధారవచనం: ఔరా యీవిధంబున కార్యసిద్ధి చేసికోవచ్చునని అందఱు సంతోషించి ఆచెలికత్తెకు బహుమానం చేసి కన్యక కన్యక తలి దండ్రిలున్ను పెండ్లికి సాగివచ్చే మార్గం.

దరువు॥ పెండ్లికూతురిని తోడుకొని రాజు –
పెండ్లికి వెడలెను పెంపుగ॥ ౧॥
పరివారములు చాలఁగొలువంగ మేన –
మెఱుగైనసొమ్ములు చెలఁగంగ॥ ౨॥
సరసభాషణములు మీఱఁగవచ్చె
శాహేంద్రునిసభ చేరఁగ॥ ౩॥

సూత్రధార వచనం: ఔరా యీవిధంబున సభఁజేరి శాహరాజదేవేంద్రునిజూచి రాజుపలికేమార్గం.

ద్వి. భోసలాంబుధిచంద్ర, భోగదేవేంద్ర,
భాసుర గుణజాల, పావనశీల,
సరసకీర్తివిశాల, శాహభూపాల,
పరఁగంగ నీపాదపద్మముచూచి
ధరణిలోపలఁ జాల ధన్యుండనైతి
పరువడిగా నేఁడు పావనుండైతి
కన్యకామణి నీవు గైకొని మమ్ము
మన్నించి ప్రోవుము మనసురంజిల్ల.

సూత్రధార వచనం: ఔరా యీవిధంబున తమ తల్లి దండ్రి శాహరాజదేవేంద్రునిఁ జూచి పలుకరించిన యాతద నంతరంబున శాహమహారాజదేవేంద్రునిఁ జూచి కన్యకపలికే మార్గం.

పదం॥ దక్కిన నామీఁద నీవు - దయయుంచవలెఁగాక
తనకు వేరెదిక్కెవ్వరు।
నిక్కము నీపాదమానర - చక్కని భోసలశాహధీర॥ప॥

కురులుదువ్వి ముడువకున్న - విరిసరాలు చుట్టకున్న
సరిగచీర కట్టకున్నను - రాచిలుకలు
కరమునను బట్టకున్నను - నావితము దెలిసి
యరసి చెలిగా నన్నెన్నను॥ ౧॥

కన్నుల నీరునించిన - గందముఁ బూయకుండినను
అన్నము ముట్టకున్నఁగాని - నిదుర లేక
నిన్ను నేఁ దలంచుచున్నఁగాని - నెఱవకుమనే
కన్నె లెవరున్నారు పూని॥ ౨॥

సదయుఁడా గిరిరాజపాల - శాహరాజ భూమిపాల
యెదురెదురె చూచుచుండిన - రేయి పగలు
మదనుని కళుకుచుండిన - నినుగూర్చిమని
సుదతు లెవ్వరున్నా రెంతైన॥ 3॥

పదం॥ మాటలాడరా నేనీకు మొ్రక్కే - మాటలాడరా।
మాటలాడరా నాసామి-మహరాజశాహరాజేంద్ర॥ప॥

నేరక నడచిన - నేరము చేసిన
నేరము లెంచక నా - కోరిక చెల్లించు జాణ॥ ౧॥

అలిగియుండిన - నలుగవద్దనిన
అలవితము నింతైనఁ - దెలిపేవారి నేఁగాన॥ ౨॥

గరిమ నన్నేలకున్న - గిరిరాజనుతుఁడైన
గిరిధైర్య, నమ్మినదాన॥ ౩॥

పదం॥ చాలుఁజాలుర దయనుజూడర - సామిరార శాహభూ
పాల నిమిషంబైన నిన్నెడఁ - బాయలేర॥ ౧॥
ముద్దుగులుకఁగ రేయి నీతో - ముచ్చటాడకున్నను
నిద్దు రెటువలెవచ్చు రావో - నీటుకాఁడా। ౨॥
చొక్కముగ నేనీఁదు చెక్కిలి - నొక్కకున్న నెటువలె
నొక్కటను మరుకాఁకదీఱుర - నీవూరకున్న॥ ౩॥
వొద్దికను మన - మిద్దరము గూడుండకున్న, గ్రక్కున
పొద్దు ఎటువలెఁబోవుర - పొలుపొంద జాణ॥ ౪॥
తిరముగా గిరిరాజనుత శాహ-ధీర
సరసుఁడా యెటువలెను నామది - చల్లనౌర॥ ౫॥

పదం॥ నన్నె పెండ్లాడుమీ - మన్నెరాయ శాహమహీపాల
యెంతైన॥ ప॥

వన్నెమీఱ రాచ - కన్నెనునే నీవు -
అన్నిట నెఱజాణవైన నాసామి।
అన్నదమ్ములు తల్లి - యండటి యఁనువిడి
నిన్నెకోరి చాల - నెఱనమ్మి వచ్చితి

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D.P.R.I.
Acc. No.

చిన్నదాన నని - చిత్తమునయందు
నెన్నకు కొక్కోక - మెఱిఁగినజాణ।
తిన్నఁగఁ జిన్నెలఁ - దేలించనేస్తర
కన్నెలు వెయివేలు - ఉన్నాను గాని॥ ౨॥

చక్కనివారిలోఁ - జక్కనివాఁడని
మిక్కిలి నేనీకు - సొక్కి వచ్చితిరా।
చక్కన గిరిరాజ - సన్నుత శాహేంద్రి
మక్కువ రతిని నా - మరుఁడు చేకొన్నట్లు॥ ౨।

పదం॥ ఎన్నోనోములు నోచితివే - యిందువదన
మన్నిరాయఁడైన శాహ - మహీపాలుజోడుగూడ॥ ప॥
చక్కనిసామీ రమ్మని - మొక్కుచు ముద్దుపెట్టుచుఁ
జెక్కిలినొక్కుచు వాని - సేవలుసేయను నీవు॥ ౧॥
జోడుగాఁ బాటపాడుచు-సొగసుగ గంధముబూయుచు
వేడుచు వానిపుక్కిటి - విడెములందుకొన నీవు॥ ౨॥
మించి సరసములాడుచు - మేలు మేలని మెచ్చుచు।
కొంచించక చెలువుని - గుచ్చికౌఁగిటఁ జేర్చను॥ 3॥
మురిపెముగవాని - మోవిపంట నొక్కుచు।
గిరిరాజనుత శాహ - వరుని జోడుగూడ నీవు॥ ౪॥

సూత్రధార వచనం: ఔరా యీవిధంబున దగ్గరనుండే చెలికత్తెలు శోభనమగళం పాడేమార్గం.

శ్రీకరునికి రాజశేఖరునికి-
పాకారి సన్నిభ వైభవునికి।
రాకేందు ముఖునికి - రాజీవనయనునికి
నేకేంద్రసుతునికి భోస - లేంద్రునికి
శోభానె శోభనమె॥ ౧॥

కనకాద్రి ధైర్యునికి - కరుణానిధికి
ఘనునికి మిగులఁ జ - క్కనివానికి।
మనసిజరూపునికి - మహనీయశీలునికి
ఇనకులునికి దీపాం - బిక తనయునికి॥ ౨॥

గిరిరాజపాలునికి - సరసునికి
దొరల శిఖామణికి - ధరణీపతికి।
పరమేశుని కరుణ - వడసిన వానికి
సరిసాటిలేనట్టి - శాహేంద్రునికి మంగళం॥ 3॥

మహారాజ శాహేంద్రునికి మంగళం - మిగుల
మహనీయశీలునికి మంగళం॥ పల్లవి॥

వనధిగంభీరునకు - వనజలోచనునకు
మనసిజరూపునకు - మంగళం॥ ౧॥
తంజాపురీంద్రునకు - తరుణీపాంచాలునకు
మంజులభాషునకు - మంగళం॥ ౨॥
వాసవనిభునకు - వరసాహిత్యభోజునకు
మా శాహరాజేంద్రునకు - మంగళం॥ 3॥

తోండెం॥

జయ పార్వతీరమణ - జయ జానకీరమణ
జయ, అంతకదమన - జయ మధుసూదన।
జయ త్రిపురసంహారణ - జయ వేదోద్ధరణ
జయ, అఖిలనుతచరణ_జయ:జనాభరణ జయజయ॥ ౧॥

జయ రవిశశినేత్రి - జయ, అఖిల నుతిపాత్రి
జయ పావనచరిత్రి - జయ జగన్మిత్రి।
జయ నందివరవాహ - జయ అండజవాహ
జయ నిత్యసోత్సాహ - జయ శమితదాహ
॥జయజయ॥_౨॥

శుభమస్తు.

---

# వాదజయము

గిరిరాజకవి

# వాదజయము

ద్వి॥ శ్రీగిరిజానాథు జితరిపుయూథు
నాగచర్మాంబరు నాగకేయూరు
నీశు। సర్వేశుఁ ద్యాగేశు నేప్రొద్దు
భాసురంబగు మనఃపద్మంబునందుఁ
దలఁచి సద్భక్తిచేఁ దనరినధీర !
జలనిధి గంభీర, శత్రుసంహార,
రతిపతి సమరూప, రవికులదీప,
సరస శుభాచార, సద్గుణసార,
చోళమహీపాల, సురుచిరశీల,
లాలిత కవిపాల, రమణీయలోల,
వాసవ సంపూర్ణవైభవ విమల,
భోసలకుల శాహాభూపాలచంద్ర,
పొంకంబుమీఱఁ బెంపొంద నీమీఁద
నంకితంబుగ నేను నతులవైఖరిని
వాదజయంబను వరనాటకంబు
మోదంబుతోఁ డుత మునుకొని యిపుడు
గావించెదను నేను గవులు నుతింప
భూవలయంబునఁ బూజ్యమై పొగడ.

సూ. వ. అవురా యీవిధంబున గిరిరాజకవి శాహరాజ దేవేంద్రుపై సంకితంబుగా నొనర్చిన వాదజయంబను నాటకంబునందుఁ గథాసంవిధానము విసిపించెదము విన నవధరించరయ్యా.

ద్వి. బాలికామణులెల్ల బాగుగాఁ గూడి
కోలాటమాడ మక్కువను వచ్చుటయు,
నిరవొంద వారిలో నిద్దఱి కపుడు
వరవిద్యలందున వాదు వచ్చుటయు
నిచ్చను శాహరాజేంద్రుని జేరి
మెచ్చఁజేసినబోఁటి మేటియటంచు
నొకతె వల్కిన మఱియొకతె రోషమున
సకలవిద్యలను భోసలశాహవరుని
వింతగా మెప్పింతు వినుమని బాలఁ
బంతమాడుటయును భామకుఁ జెలికిఁ
బరువడి నన్యోన్య భాషణంబగుట
చెలిచేత శాహరాజేంద్రుని గుణము
తెలియంగ విని భామ ధీరతఁబోయి
సరిసాటిలేని శ్రీశాహభూవిభుని
మెఱవడి విద్యల మెప్పించుటయును
నిరవంద నాభామలిద్దఱు శాహ
వరుని గూడుండుట వైఖరిగాను

నను, వాదజయమను నాటకంబిపుడు
పనివడి శాహేంద్రుపై నంకితముగ
గరిమను గిరిరాజకవి రచియించె
ధరణిలో నాచంద్రతారార్కముగను.

సూ. అవురా యీవిధంబున వాదజయంబను నాటకంబు నందుఁ దొలుత బసువనినోములు నోచుకొనుటకు బాలికా మణులు జతగూడి వచ్చెడుమార్గం బరాకు॥

ద్వి. శృంగారములను రాజిల్లెడు మేన
బంగారుసొమ్ములు బాగుగాఁబెట్టి,
తెలివొంద నుదుటను దిలకంబుదిద్ది
వెలయంగ జడనిండ విరిసరుల్ దాల్చి
గురుతరంబగు గబ్బిగుబ్బలమీఁద
సరసంబుగా హరిచందనములఁది
కలయంగ రత్నాల కమ్మలు చెవులఁ
దళతళమనుచు వింతగఁ గాంతులీనఁ
గంకణంబులు తమకరములయందుఁ
బొంకంబుగాఁ బూని పూఁబోఁడు లపుడు
నీటుగాఁ జనుకట్టు నిగనిగ మెఱయఁ
గాటుక కన్నుల ఘనతతోఁ దీర్చి
బసవని నోముకై బాలికామణులు
మసలుచు వచ్చిరి మనసు రంజిల్ల.

ద. నాట్యముసేయు భామలు మేటిగా వెడలిరి ముద్దు
పాటల నాటల సరిసాటిలేకను॥ ౧॥

కులుకుగుబ్బల పయ్యెదకొంగు ఒకింతజాఱఁగా
వలరాజుశరములన వచ్చిరపుడు॥ ౨॥

అందమైన చనుకట్టునందు ముత్యాలసరులు
పొందుగాఁజెలఁగ వచ్చిరి పువ్వుఁబోణులు॥ 3॥

మేలిమైన వజ్రముల కోలలు కేలనుబూని
బాలలు వెడలిరి శాహభూపాలునిజేర॥ ౪॥

సూ. వ. అపురా యీవిధంబున బాలికామణులు వచ్చి కోలాటలాడెడు కొఱకై యొకరినొకరు పిలుచుకొనుమార్గం॥

ద. మెఱుఁగగుసొమ్ములు మేనను ధరియించి
బిరుదువూని విశ్వప్రియ, నీవు రావె।
కోలుకోలని చాలనాడుదము ఈ
వేళన శాహభూవిభుని ముందఱను।
వేమాఱు కరములను విరిసరములుచుట్టి
కామపతాక, నీవు గ్రక్కునరావె। ౧౧॥

రాజనాట్యముల రాజిల్లవినిపించే
రాజనాయకమ రావె వింతగను॥ ౧౨॥

వ॥ మహాభాగ్యమాయెను అట్లానే యాడుదము రావే।
తనరంగ నట్టువ దండినిజాతైన
కనకవల్లి, నీవు గరిమను రావే।

వ॥ మహాభాగ్యమాయెను అట్లానే ఆడుదమురావే।
తద్దయు నుదుటను దనరఁదిలకముదిద్ది
ముద్దుగుల్క యువమోహినిరావే।

వ॥ మహాభాగ్యమాయెను అట్లానే ఆడుదమురావే।
రత్నవలయములు రాజిల్ల ధరియించి
యత్నముతో విజయరత్నమ రావే।
బంగారుచుంగుల పయ్యెదజాఱఁగా
సంగనామణి రావె యసంగశయనా।

వ॥ మహాభాగ్యమాయెను అట్లానే ఆడుదమురావే।
శంపాలతనుగేరు సొంపైన మేనితో
చంపకమాల రావె పెంపుమీఱఁగను।
చిత్రమైనట్టి చిత్తరుబొమ్మవలెఁ
జిత్రరేఖరావె విచిత్రముగాను

వ॥ మహాభాగ్యమాయెను అట్లానే ఆడుదమురావే।
రసికతమీఱంగ రాజహంసనడల
రసికప్రియా రావే రాచిల్కజాణా।

వ॥ మహాభాగ్యమాయెను అట్లానే ఆడుదమురావే।
సంగతిగా నీవు సంగీతము వినిపింప
సంగీతరత్నమ రంగుగరావే।
మదిచెలఁగఁగ నీవు మద్దెళ్ళ వినిపింప
మదనమంజరిరావె ముదముమీఱఁగను।

సాటిలేనిదొరల మేటికిరీటమైన
మేటి శాహేంద్రుని మెప్పింతమురావే।

వ॥ మహాభాగ్యమాయెను అట్లానే ఆడుదమురావే।
కందువ గిరిరాజ కవిపదములఁబాడి
యందఱును బహుమాన మందుదమురావే।

వ॥ మహాభాగ్యమాయెను అట్లానే ఆడుదమురావే।

సూ॥ వ॥ అపురా యీవిధంబున ఆ బాలికామణు లొకరి నొకరు పిలుచుకొన్నవారలై యందఱునుగూడి సప్తతాళముల యందుఁ గోలాటలాడెడుమార్గము.

ద॥ ధ్రువతాళము॥

కోలుకోలెయని కుందరదనలార
చాలనాడుదము రారే-శాహేంద్రుముందర।

వ॥ మహాభాగ్యమాయెను అట్లానే ఆడుదమురారే।
చెలువుగఁ గవులెల్లఁ జెలఁగి నుతులుసేయ
చెలువుఁడు నేఁడు నిండుకొలువైయున్నాడు ।౧।
వింతగ గాయకులు చెంత గానముసేయఁగ
కంతునిబోలి మన కాంతుఁడున్నాఁడె। ।౨।
గిరిరాజనుత శాహధరణీశుఁడు సకల
దొరలు గొల్వ సభను మెఱయుచున్నాఁడె। ।౩।

మధ్యతాళము॥

సరససద్గుణుఁడు-శాహభూవరుఁడు
అరయ మెచ్చనతఁడు ఆడుదమిపుడు। ౧।
నెమ్మిగ వేఁ శ్రే సొమ్ములుకోరే
అమ్మలార లేరె-ఆడుదము రారే। ౨।

రూపకతాళము॥

కోలుకోలెయనుచు నాడికొమ్మలార నేను శాహభూ-
పాలుచేత బిరుదులందెద బాగుమీఱగను। ౧।
పొందుగాను నటనములను భోసలేంద్రు మెచ్చఁజేసి
అందమైన బంగారుటందెలందెద। ౨।
పాటలందు నేక భూపాలసుతుని మెచ్చఁజేసి
నీటగు ముత్యాల సరుల నేను బొందెద। ౩।
చెలువుమీఱ నభినయములఁ జెలువుని నే మెచ్చఁజేసి
వలయములను బొందెద వాంఛదీఱను। ౪।

జంపె-తాళము॥

కోలుకోలె యని యాడి కొమ్మలారా-మనము
మేలు శాహేంద్రుని మెచ్చఁ జేయుదము। ౧।
నీటులను దేటలను మేటిమాటలను
ఆటలను పాటలను అభినయంబులను। ౨।

బాగులను లాగులను భరతవిధములను
వేగపదచాళులను వింతహొయలులను ౹౩౹
రాజిల్లు మన గిరిరాజసుతుఁగోరి
రాజముఖుఁడగు శాహరాజేంద్రుఁజేరి। ౪

త్రిపుట-తాళము॥

కోలె ముత్యాలకోలె వజ్రాలకోలెయనుచు శాహభూ
పాలచంద్రునిఁ బాడుదము రారే పడఁతులారా। ౧।
వాలుగొప్పులుజాఱ మిక్కిలి వగలుమీఱ నగవులు
మేలిమగు వెన్నెలలఁ గేరా మిన్నదర ౹౨౹
తేఱలి ముత్తెపుముంగరలు కడుఁ దేజరిల్ల-వింతగ
నొఱపుమీఱిన మేనికాంతులు నుల్లసిల్ల। ౩।
సరసుఁడగు గిరిరాజవినుతుఁడు శాహభూవిభుడు -
మెచ్చను
అరయ వేడుకను నాడుదము మనమందరమిపుడు। ౪।

ఆటతాళము॥

పొందుగా నోచెలులార భోగదేవేంద్రుఁడైన
అందముగా శాహేంద్రునిముందు ఆడుదమురారే ౧।
ఆడితప్పనివాఁడు అతివల మదనుఁడు
వేడుక శాహేంద్రునిముందు నాడుదమురారే। ౨।
రాకాచంద్రముఖుఁడు రాజీవనయనుఁడు
ఏకేంద్రతనయుని ముందు నిపుడాడుదము రారె ౹౩౹

దీపాంబతనయుండు దీనమందారుఁడు
శ్రీపతిసమానుని ముందుఁ జెలఁగ నాడుదమురారె॥ ౪॥

అక్కలారా మనముగూడి యాడుదము రారె
చక్కని గిరిరాజసుతసుఁడు సంతసిల్లను॥ ౫॥

ఏకతాళము॥ నెఱికురులను విరిసరములు మెఱయను
సరసతఁ బయ్యెద జాఱఁగను।
పరువడి ఏకన్నృపాల శహేంద్రుని
హారువుమీఱఁ గొనియాడుచును॥ ౧॥

కోలుకోలెన్నయని కుందరదనలారా
చాలనాడుదము జనులుసంతసిల్ల।
కోలె బంగారుకోలె కోలె రత్నాలకోలె
కోలె వజ్రాలకోలె కోలేయని॥
ముందుగఁ బాదములందున రత్నాల
యందెలు గజ్జెలు సతిశయిల్లా।
అందము మీఱిన మందహాసంబుల
పొందుగ నాడుదము పొలఁతులారా॥

సూ. వ. అప్పురా యీవిధంబున బాలికామణులు కోలాట
లాడఁగా వారిలో నొకభామనుజూచి మఱియొకభామ పలికెడు
మార్గం॥

ద్వి. అలరంగ మనమిద్దరాడుద మిపుడు
చెలువుమీఱఁగ రావె చిత్రింబుగాను
బిరుదు వక్కాణించి పెంపుమాపుదము
సరస సభాజనుల్ సంతసిల్లఁగను।

మొదటి నాట్యకత్తె :

నాసరి దానవా నన్నాడ రమ్మనెదవు భామా

ద. నాసరిదానవా నీవు - నన్నాడ రమ్మనెదవు భామా।
ఈసున నీకింత గరువము లేలనె యేమి నేరుతువే
భామా॥ నీవు॥

ఆటలఁ బాటల నభినయములను
మేటిగ వినిపింప నేర్తువాభామ।
బోఁటిరో విద్యలు వినిపించెదవే నే
పొందుగాఁ జూచెదఁగాని భామా।

రెండవ నాట్యకత్తె : వినవే భామాలలామ. ఇంత గరువపుమాట లేలయాడుచున్నావే ! విద్యాగర్వమైతే తెలిసియున్నది. విద్యలో నీకు నేను వెనుదీయుచున్నానా ? కావలసినవిద్య వినిపించెదను. సరిగాక తగ్గని యెందువలన నెంచితివే ఈగరువానికిఁ గారణమేది చెప్పవే.

మొదటి నాట్యకత్తె :

కానీవే తనవిద్యాగరువము నిందఱిముందర చెప్పి నాసరి దానవనుచున్నావే. నావలెను విద్యలచేత భూమండలములో

నేదొరను మెప్పించి గూడితివి? ఎక్కడ పేరుపొందితివి? ఇదే మియులేక తన విద్య హెచ్చని యిందఱిముందఱ చెప్పు చున్నావే సిగ్గులేదేమే ! మంచిది; ఏదీ నీవిద్యను వినిపించు చూచెదను.

రెండవ నాట్యకత్తె : వినవే ముద్దుగుమ్మ అయితే తెలిసెను. శాహరాజదేవేంద్రునిగూడిన అతిశయమువలన నింత గరువము నీకువచ్చినది. విద్యలచేత శాహరాజదేవేంద్రుని మనసు మెప్పించి యతనిఁగూడి నీతో సరిదాన ననుచున్నాను చూడవే. విద్యలయితే నీముందర వినిపించేదేమియున్నది. శాహరాజదేవేంద్రుని ముందర వినిపించితే నీవిద్యలు నా విద్యలు అంతయుఁ దెలిసేనే.

మొదటిది : అయితే నీవుచెప్పినది నిజమేసరి. ఇది నీవు ముందరనే యిట్లా తెలిసికొనరాదా. ఇప్పుడైనను బుద్ధివచ్చెనా ఇందుకు నేను ఒకటిచెప్పుచున్నాను వినవే.

ద్వి. ఇందుబింబానన యీవిద్యలెల్ల
సంకఱు వినుపింతు రతిశయంబేమె?
అన్నివిద్యల జాణయైనట్టి శాహ
మన్నె హంవీరుని మనసుమెప్పించి
మరుకేళిఁ గూడిన మఱినీవునాతో
సరిదానవని నిన్ను సన్నుతించెదను

రెండవది :

ద్వి. వినుభామ. శాహభూవిభుని నారీతి
గొనకొని మెప్పించి కూడక యున్న
నెలఁతలు చూడంగ నిక్కంబుగాను
దొలఁగక నీకు నేతోత్తునయ్యేదను.

మొదటిది :

ఆలాగుననె పోయి మెప్పించవే చూతాము.

సూ.వ. అపురా యివ్విధంబున భామాలలామ పంతగించి శాహేంద్రునివద్దకు నటనము సేయఁబోవుటకు నుద్యుక్తురాలై యుండుసమయంబున నాభామాలలామ యక్కవచ్చి పలికెడు మార్గం.

అక్క : ఇదేమి ఆఘూత్యం మడుకు చేయుచున్నావే వెఱ్ఱి డానా !

దండకం॥ ఓనాటి యీరీతి మజ్జాతికిన్ లేని యీరీతి మజ్జాతిగా నీకు నేసీమ సీమాటబోధించెనే కన్య, ఏమన్నె హంపీనుఁడేదారిగా నీకు నేఁడీ విరాళిన్ విరాళించెనే చంచలాలోక, లోకస్తుతాకార రేఖాజితానేక కందర్పసౌందర్యుఁడౌ శాహభూపాలదేవేంద్రునీక్షించితో, వానిసౌఖ్యం బపేక్షించితో కొమ్మరోచూడ వాఁడెవ్వడే అమ్మ అమ్మన్నె దేవేంద్రుఁడే.

సత్యభాషా హరిశ్చంద్రుఁడే నిర్మలజ్ఞాన విద్యావివేక క్షమా
నిష్ఠుఁడే, ధార్మిక శ్రేష్ఠుఁడే, వానితోఁ బొందు సాధారణస్త్రీల
కేలీలఁ జేకూడునే, అమ్మరో అమ్మతోఁ డిమ్మహీశుల్ బహుప్రేయసీ
సక్తులే. సాహసోద్యుక్తులే, నూతనాసక్తులే, వారితోఁ జోలిసీ కేలనే
గోలవేయింతి యింతైన నాపల్కు లాలించవే, కల్కి రాచిల్క
నిళ్లోలలాలించవే నీవయోరూపచాతుర్య విద్యావిశేషంబులం
జూడ నావంతకావంతయున్ సాటిగా సట్టిబోఁటుల్ గడించే
నగల్ చూడవే. యేలమాటాడవే, నాయమా, మాయ విూ
పాయమెవ్వారికిన్ బుద్బుదప్రాయమే. భామినీ! జవ్వనం
బామనింబోలునే రామ, యోరామ! యేసీమనైసన్ ధనో
పార్జనల్ సేయు కాలంబునందొక్క భూపాలుపై నిట్లుమోహిం
తురా. పణ్యకన్యాలలామంబు లీవింతలూహింతురా, అక్కరో
నీమకుల్ నిక్కమౌనే, కడున్ బూమెలే, కాక యీభూమిలోఁ
గాము డెవ్వారిపైనేసెనే, యేయ నెవ్వారిపై నాటెనే, నాటి
యెవ్వారిమై నొంచెనే, మచ్చికంటీ యివే తచ్చనల్ కాదఁటే,
వన్నెలాడీ మరుం గన్నవారెవ్వరే, కబ్బమందైతే యీ దబ్బ
రల్ చెల్లునే, కొమ్మరో యన్ని నిక్కమ్ములైనప్పుడున్ భోగపుం
జంత లీలాగు పాటింతురే. సానికూతుండ్రి కేయూసు, నీమేని
పోకిళ్ళ కేయూసు. నీవూరకే వారభామా సమాచారమింతా
విచారింపకే బాళిపాలాట యోబాలరో నాయమా, యీడు
జోడైన నీతోడి వారాంగనల్ నవ్వరే జవ్వనీ, యివ్వగల్ మానవే

సానిపూఁబోఁడు లెవ్వానినిన్ రొక్కమేకల్గితే అక్కరంబిల్తు రే పిల్చి లాలింతు రే. వేడ్క చెల్లింతు రే. మందుగీలింతు రే, బాళి పుట్టింతు రే, మేలు రెట్టింతు రే, చొక్కి చొక్కింతు రే, దక్కి నట్లుండి దక్కించుకో నిక్కుపల్ చూతు రే, చెల్లఁబోచూచి, యా పల్లవుం బల్లవాసైరికసామ్రాజ్యమేలిఁతు రే, యేలుచో మేలు మేలార నాసామి వౌదంతకుఁ వింతయయ్యేని ఓరయ్యలూ యియ్యేడఁ జిక్కింతంచుఁ గడుం దక్కుచున్ దామె దుర్భిన్నులఁ జాలలాలించి, యావేళ నేలేమిడిందెల్పి, నేఁడు మాగంగకుం బొంగలంచుఁ, గడుఁ నేడు కామోటు నాంచారుసాపాటసిన్, నేడు కామెల్లికిన్ బేదవాఁడ్రంచునుఁ నేడు మాతాత లేతెంతురి పబ్బంబసిఁ దబ్బరల్ చెప్పి, యే పొద్దునన్ బైకముల్ తెమ్ము తెమ్మంచు నారొక్క మెల్లందగం దక్కనేచూతు రే, చూచి సన్యాసిగాఁజేతు రే చేసి వేఁటొక్క నిం జేరగాఁ జూతు రే చెల్లెలా॥

సూ॥వ॥ అవ్వురా యీవిధంబునఁ దనచెల్లెలిఁ జూచి మరి యును అక్క పలికే మార్గం.

పదము॥ మరులుకొంటి వేలనే-అన్నిటను నెఱజాణయైనవాని శాహేంద్రుని

గరిమమీఱఁగఁ గనుఁగొని యోభామ॥

వేలాది భామలు వేడుకొనినఁగాని మేలిమి గని మెచ్చునా -

వారిండ్లకు వ్రాలుమాలి వచ్చునా। సాధారణ స్త్రీలకు మనసిచ్చునా॥ ఓభామా॥ ౧॥

చెన్నగ నీవు రెండుచేతులమొ్రక్కిన - కన్నులఁ
దేలించునా
నీమీఁద కన్నెరో నెనరుంచునా. వాఁడు నిన్న
నెన్నికగా నెంచునా ॥ఓభామా॥ ౨॥
మన్నిహాంవీరుఁడు మదనావతారుఁడు
వన్నైన మోమువాఁడు - గిరిరాజ
సన్నుత శాహేంద్రుఁడు - ఎంతైనను
నిన్నుగూడున ఇప్పుడు - ఓభామా॥ ౩॥

సూ. వ. అని పలికి మఱియు దానియుక్క పలికెడుమార్గం॥

పదము॥ ఆసించేవు చాలా - యెంచినట్లు లోకువౌనటే బాలా।
ఇన్ని సామగ్రులుఁ గల్గినా - వారకన్నెలు వినా
అన్యకాంతలకు నింతైనా-పొందు అందఁగఁగల్గునా॥ ౧॥
తొలిజన్మమున ఘననోము నోమకనె - ధర్మ
ములను చేయకనె - అలశంకరుపూజ సేయకనే
తప మాచరింపకనే। ౨॥
తనయందు ఘనవిద్య లేకనే - వింతనేర్పు లేకనే
వినయమింతైన లేకనే వాఁడు వెలఁది లోకువౌనే॥౩॥
కొక్కోకచాతుర్యము లేకనే వాఁడు-కోరు నాట్యము లేకనే
చక్కనిపాటలు లేకనే బత్తిచాల లేకనే॥ ౪॥
తనపాలిదైవము దయఁకల్గిన చెలి,- నెనరు జాణైన
తనరఁగ గిరిరాజనుతుఁడైన శాహఘనుఁడు కూడు
లలన॥ ౫॥

వ. వినవే యోయక్కరో నేనైనె బలవంతమున నీదోవఁ బోయినదాననుగాను. ఎదురాడి యవివాదుకురాఁగా నిఁక వెనుకకుఁ దీసిపోరాదు. మనవంశములో వాదుకువచ్చిన దిక్కు వెనుకకుఁ దీసిపోయినది లేదుగదా. ఇటువంటి వంశములోఁ బుట్టి వాదుకువచ్చిన దిక్కు వెనుకకుఁ దీసిపోయిన నపకీర్తి గదా ! నీ వేమందువు. అదిగాక సరిసాటి లేనివాఁడు. అన్ని విద్యల నీడుజోడు లేనివాఁడు శాహరాజదేవేంద్రుఁడు. కాబట్టి అతనిమీఁద మోహించినాను. విద్యలచేత శాహరాజదేవేం ద్రుని మనసుమెప్పించి యాతని గూడని యాడపుట్టుక యేలనే యక్కరో.

పదము॥ ఆడుపుట్టువుపుట్టుట యేలనే
వేడుకమీఱ శాహవిభునిఁ గూడఁగ లేని॥
మొలకనవ్వులఁ దనరు మోము మోమునఁ జేర్చి
చెలువుని వద్దఁజేరి సేవలు చేయలేని॥ ౧॥
కులుకుగుబ్బలఱొమ్ము గుమ్మి ముచ్చటలాడుచు
మలయుచు వానినోటి మడుపులందుకో లేని॥ ౨॥
సరసుని గిరిరాజ సన్నుతుని శాహేంద్రుని
గురుతుగ మరుకేళిగూడి మెప్పించలేని॥ 3॥

అక్క - వాక్యము :

వినవే చెల్లెలా నేనైతే మనజాతిధర్మము చెప్పితిని. నీవు విననోపక యిట్లా దుడుకుచేయుచున్నావు. ఇందు కొకయుపా

యము చెప్పుచున్నాను. ప్రభువులమనసు తెలియనిదే దుడుకుగా నిట్లాకార్యముచేస్తే యగునా ? అతని సమయమెఱింగి వచ్చుటకు దూతిక నంపించి తెలిసికొనవే.

నా. వ. మహాభాగ్య మాయెను. అట్లానే అంపించి తెలిసికొనెదనే.

సూ. వ. అపురా యీవిధంబునఁ దనయక్క పలుకులు విని ఆముద్దుగుమ్మ వద్దనుండెడు చెలికత్తెనుజూచి పలికెడు మార్గము.

నా. వ. వినవే చెలియ, శాహరాజదేవేంద్రునిఁ గూర్పవే తాళలేనే.

పదము॥ తాళలేనే నేను తాళలేన।

తాళలేనే ముద్దుబాలరో శాహభూ
పాలు నిటు తేవే యీ జాలమింకేల॥
కమ్ముకొని తుమ్మెదలు ఝుమ్మనుచు నెమ్మిగను
తమ్మివిరులనుమోప్రియ సొమ్మసిల్లితినే॥ ౧॥
పలుమారు రాచిలుకపలుకులకు నాచిత్త
ములికెఁ జెలువునిమీది వలపింతచేసె॥ ౨॥
వేమారు శరములను కాముం డలుకనునేయ
రామరామ మోహ మేమనోరుతునే। 3॥
విరిబోఁడి గిరిరాజవినుతుఁడగు శాహభూ
వరుఁడు నను గూడ నెపుడువచ్చునే చెలియ॥ ౪॥

సూ. వ. అపురా యీవిధంబున నాయకురాలు తనచెలి కత్తెనుజూచి పలికెడుమార్గం॥

దరువు॥ ఏమిచేయుదు మోహసాగరమీఁదఁజాల - శాహజి
భూమిపాలునిఁ దేవె వేగమె ముద్దుబాల॥ ౧॥
వలచియుండెడివారు లేరో వసుధలోన - నాథుని
వలలఁ దగిలరుదుగను నేనే వలచినానా॥ ౨॥
చెలువుని ననుగూర్చ వేగమె చెలులమిన్న - మిక్కిలి
మలయమారుతమునకు నలికితి మందయానా॥ ౩॥
కాయజునిశరములకు నామది కలఁగెనమ్మా-నిమిసము
తోయజానన నిండుయుగమై తోఁచెనమ్మా॥ ౪॥
హాయి యింతయులేనిపుట్టువు ఆయెనమ్మా - విభుఁడా
మాయలాఁడికి లోకువై నను మఱచెనమ్మా॥ ౫॥
రాజదేవేంద్రుండు మాగిరిరాజనుతుఁడు - ఏకోజి
రాజవరునికుమారుఁ డలరతిరాజ నిభుఁడు॥ ౬॥
రాజసంబున నన్నేలునే రాజముఖుఁడు - శాహజి
రాజతిలకుఁడు రాఁడిదేమే రమణి. యిపుడు॥ ౭॥

నా. వ. వినవే చెలికత్తె. శాహభూపాలునివద్దకుఁ బోయి యతనిమనసు తెలిసి తనతో స్నేహమగునందు కేయుపాయ ముగద్దో యదిచేసి యట్లానే యొనగూర్చుకరావే.

చెలి॥ మహాభాగ్యమాయెను అట్లానే ఒనగూర్చుకొని వచ్చెదనే.

సూ॥ అపురా యీవిధంబున నాయకురాలి వాక్యంబులు విని, చెలికత్తె శాహరాజదేవేంద్రునిసభ చేరవచ్చేడుమార్గం.

దరువు॥ కులుకుగబ్బిగుబ్బలపై గుఱుతుగా హారములెల్ల
ధళధళమని మెఱయఁగా - సఖి వెడలెను
వెలయ శాహవిభునిఁ జేరఁగా॥

సూ. అపురా యీవిధంబున వచ్చిన చెలికత్తె శాహరాజదేవేంద్రుని సభఁజేరి యతనిఁ జూచి పలికెడి మార్గం॥

ద్వి. సరస సద్గుణసాంద్ర, శాహరాజేంద్ర
తరుణి యొక్కతె నిన్ను శ్రద్ధయు వలచి
యరయ నీతో మాటలాడి రమ్మనుచు
గరిమ నన్ననుప నిక్కడకు వచ్చితిని
కనకాంగి వితము నిక్కముగ నేనిపుడు
వినిపించెదను నీవు విన నవధరింపు

చెలి॥ద॥ బాలయున్నది శాహభూపాలచూడు - నీకా
బాలచంద్ర సమాన ఫాలజోడు।
వాలుగంటి ముద్దుగుల్క వార్తలాడు - నీవు
మేలుగంటివేని యీ మెలఁతిఁ గూడు॥ ౧॥

పున్నమచందురు సరిఁబోలు మొగము - జాణ
సన్నుతాంగివశము సకలజగము।
కన్నులానరా కల్లగాదు నిజము - ఆ
కన్యాలలామ మేటి కంతుశరము॥ ౨॥

మొలకచన్నులదిర ముద్దుగుమ్మ - నీకు
వలచియున్నది మరునంపురెమ్మ। ౩॥
నలిననయన క్రొందనపు బొమ్మ - సామి
పలుమాఱు మనసైతే పడయరమ్మ॥ ౪॥
కలకంఠి నిన్న రేయి గరిమమీఱ - నిన్ను
కలలోఁ జూచి వలచినది ఘనుఁడ రారా॥ ౫॥
ఎలమి నిప్పుడు దాని నేలుకోర - ఇంత
చలమేల గిరిరాజనుత శాహధీర॥ ౬॥

సూ. వ. అప్పురా యీవిధంబునఁ జెలికత్తె మఱియు శాహరాజదేవేంద్రునిఁ జూచి పలికెడు మార్గం॥

పదము॥ చెలువుఁడ శాహభూపాల యళివేణి యేప్రొద్దునిన్నె
తలఁచురా బ్రిమసి నిలుచురా।
పలుమాఱు రాచిలుక నీదుపదముల నుడువఁగానే
వలచురా చెలులఁ బిలుచురా॥ ౧॥
బాల మరుని బారికిఁ దాళలేక
చెలులమీఁద వ్రాలురా - చొక్కి సోలురా।
మేలైన నీకౌఁగిటికి వాలాయముగాను బ్రతి
మాలురా బాల తూలురా॥ ౨॥
చంచలాక్షి అద్దముకు మించు చెక్కిటను
చే యుంచురా ఆలకించురా।
ఇంచుకంతసే పేమేమొ యెంచెంచి కన్నులనీరు
నించురా మోము వంచురా॥ ౩॥

ఆచెలి ప్రేమను బీరపూచెడు వేళ వత్తువని
చూచురా వేగ లేచురా।
ఏచేది న్యాయమాయని యింతి చిత్తమందుఁ జాల
నొచ్చురా వలపు హెచ్చురా॥ ౪॥
చేడియ శాహేంద్ర నిన్ను దోడి తెమ్మని మమ్మెల్ల
వేడురా మరుని తోడురా।
వేడెద గిరిరాజనుత నేఁడు కలికిని జోడు
గూడరా కరుణఁ జూడగా। ౫॥

సూ.వ. అవురా యీవిధంబున నాయకురాలి వృత్తాంతము నాయకునితోఁ దెలియఁజెప్పి నాయకుఁడు సమ్మతించిన యభిప్రాయమును తెలిసికొని యాసంతోషవార్త నాయకురాలితో జెప్పవచ్చెడు మార్గం॥

ద. పొందుగా భోసలశాహభూపాలుని మనసు దెలిసి
యిందుముఖిని జేరఁగ సఖి యేతెంచె నిపుడు॥

సూ. వ. అవురా యీవిధంబున నాయకుని మనసు తెలిసి వచ్చిన చెలికత్తెనుజూచి నాయకురాలు పలికెడు మార్గం॥

ద. భామా శాహేంద్రుఁడు నీతో నేమనెనే యమ్మా।
వేమాఱు అచటిసుద్దులు వినిపింపవమ్మ ॥౧॥
చెలియరో నాదుకోర్కి చేకూడెనో యమ్మ
చెలువుఁడు నామనవింతైనా చిత్తగించెనేయమ్మా॥ ౨॥

సూ. వ. అపురా యీవిధంబునఁ బలికి యేమియుఁ బలుకకున్న చెలికత్తెను జూచి నాయకురాలు పలికెడు మార్గం॥

ద. ఇంతిరో వానిపొందు ఎన్నఁడుగల్గునమ్మ ముద్దుగుమ్మా
వింతగ వానిమోవి విందుసేయు టెన్నఁడో ౧॥
కలకంఠి, వానిబిగియఁ గౌఁగిలించుటెన్నఁడే
వలరాజకేళిని శాహవరునిఁ గూడుటెన్నఁడే ౨॥

సూ. వ. అపురా యీవిధంబున నాయకురాలు పలికి చెలికత్తె చిన్నెలుచూచి మఱియును పలికెడు మార్గం।

ద. నిజముగఁ దెలుపవె దాఁచెదవేలె అది
గజసింహశాహేంద్రఘనుని వద్దైనసుద్ది। ౧।
ఏల నీనెమ్మోము వాడెనే చాల
నెండకాఁకచేతఁ జెలియరో। ౨।
వాలుగన్నులు ఎఱుపై యుండేదేలే
వాఁడు నామాట వినలేని కోపాన। ౩।
అలసిపోయినావదేలనే నేను
అతని వద్దకుఁబోయి రాఁగానుఁ ౪।
వెలయు గుంకుమ గంద మేలరాలెనే
వెలఁదిపైఁటకొంగు ముసుఁగు వేసినవల్ల। ౫।
నెలఁత, నీకురులేల చెదరెనే - వినె
నేనంపు రాఁగాఁ బవమానుచే। ౬॥

కులుకుగుబ్బలపైఁ జీరిన దేమే
బలిమిఁ జేసి రమ్మనియీాముగ నుంగరముదాఁకె॥ ౭॥
మోవిమీాఁది క్షతమేడనే రాఁగ
మును జరిగి నాపల్లు దాఁకెనే॥ ౮॥
నీవి నీవియేలవీడెనే - కాని
నీటుగా గిరిరాజనుతుని గూడి దాఁచేవు॥ ౯॥

సూ. వ. అపురా యీావిధంబున నాయకురాలు తనయందు దోషమారోపింపఁగాఁ గోపాతిశయంబున నాయకురాలినిజూచి చెలికత్తె పలికెడు మార్గం.

వ. వినవే యోభామాలలామ, యీావట్టినిందలు నాయందు నారోపింపఁగారణమేమే అందుకు నేనుపాత్రనుగానే.

నా. వ వినవే యోచెలికత్తె కాని, యీామాట లట్టేయుండనీ. నిన్నంపినకార్యము నొనగూర్చుకొని వస్తివో లేదో తెలియఁ జెప్పవే.

సూ. వ. అపురా యీావిధంబున నాయకురాలు తనయందు దోష మారోపించఁగాఁ గోపాతిశయమువలన నాయకురాలిని జూచి చెలికత్తె పలికెడుమార్గం.

ద. వచ్చేది లేదనెనే - నీ విడిదికి
వచ్చేది లేదనెన వరశాహరాజేంద్రుఁడు॥ ౧॥
వేఁడుకొనినఁగాని వెలయ కొసరినఁగాని
మోడి వద్దనినఁగాని మొక్కి రమ్మనినఁగాని॥ ౨॥

దయఁజూడుమన్నఁగాని దక్కితి ననినఁగాని
నయముచేసినఁగాని ప్రియము చెప్పినఁగాని॥ ౩॥
గిరిరాజసన్నుతుఁడు వరశాహరాజేంద్రుఁడు
సరసగుణశీలుఁడు సఖి నిన్నుగూడ నిపుడు॥ ౪॥

సూ. వ. అప్పుడా యీవిధంబున నా చెలికత్తె వాక్యంబులు విని కోపంబుచేతను నాయకురాలు తనఅక్కనుజూచి పలికెడు మార్గం.

నా. వ. వినవే యోయక్కరో, యిది యెంతో యితవు రాలని దీనిని నమ్మి నీవుచెప్పినట్లు కార్యమునకు నంపితిని. ఇది కార్యమయితే చూచుకొనెను. నేను ఇంతోటి బాధపడునది చూచియుండియుఁ దనకార్యము తెలియఁజెప్పదాయెను. ఇంకను వారిని వీరిని అంపేదేమియున్నది. నేనే శాహేంద్రుని వద్దకుఁబోయి విద్యలచేత మెప్పించి యతనిఁగూడి నాపంతము చెల్లించుకొని వచ్చుచున్నాను చూడవే.

సూ. వ. అప్పుడా యీవిధంబునఁ బలికి శాహరాజదేవేంద్రునివద్దకు నటనముసేయఁబోవుకొఱకై శృంగారించుకొను నాయకురాలినిజూచి చెలికత్తె పలికెడుమార్గం.

ద. మగువ నీవంచనకుఁ దగులఁడె
ముగుద, వగగాఁ దలదువ్వి ముడిచేవు ముద్దుగులుక
. నవ్వేవు –
మిగుల భావవావిచేసి పలికేవు-సొగసెంతో చేసేవు॥౧॥

జిలుఁగుపయ్యెద జాఱదీసేవు-కులుకుగుబ్బలు చూపేవు
వలచితినని తనవలలఁ దీయఁజూచేవు - చెలువుగా
పాడేవు। 2।

వారివీరివలె నలపింపఁ జూచేవు- వరగిరిరాజనుతు నీవు।
కూరిమి శాహరాజేంద్రుని - మరుకేళిగూడను నీవు
చూచేవు। 3।

అక్క. వ. వినవే చెల్లెలా, చెలికత్తెచెప్పెడు మాటలైతే యీలాగున్నవి. నీవైతే బహుదుడుకు చేయుచున్నావు. నేను చెప్పవలసినదంతయుఁ జెప్పితిని. అదివినక నీవుపోతే అవశ్యంపో. అక్కడనైనా దుడుకుసేయక బుద్ధిగానడచుకొనుము ఇందుకు నెనొక్క బుద్ధిచెప్పుచున్నాను వినవే.

ద. పడుచుదనముసేయకే ఓయమ్మ శహాభూ
పతికి మోడి రానీయకే।
జడిసి గడియదీయకే, వాఁడు నీచిన్ని
చన్నులంటెన కూయకే॥ 1।

ముగుద వెలునడిరాకువే, వాఁడేమనిన
మోము ముడుచుకోకువే।
మిగుల లోకువైయుండవే ఓయమ్మ నీవు
మెదలు బంగారుకుండవే। 2।

మనసురా నడచుకోవే ఓయమ్మ వాఁడు
మడుపులందిచ్చిన కోవె।

ఘనుని మాటలు మీఱకే ఓయమ్మ వాని
కనుఁగిట నుండవె యూరక॥ 3॥

భానజనిభుని డాయవే గిరిరాజకవి
పాలుని సేవ సేయవే।
దేవునిగాను జూడవే (శ్రీ)శాహరాజ
దేవేంద్రుని జోడుగూడవే॥ ౪॥

నా. వ. వినవే యక్కరో నీవు చెప్పినబుద్ధివలెనే శాహరాజ దేవేంద్రుని యొద్దకుఁబోయి విద్యలచేత మెప్పించి యాతనిఁ గూడి నాపంతంబు చెల్లించుకొని వస్తున్నానే.

సూ. వ. అపురా యీవిధంబున నాయకురాలు శాహరాజ దేవేంద్రుని సభ చేరరాఁగా దవ్వులనుండి నిండుకొలువైయుం డెడు శాహరాజదేవేంద్రునిఁగనుఁగొని వద్దనుండెడు చెలికత్తెను జూచి పలికెడు మార్గం.

పదము. కొలువైయున్నాఁడె శాహేంద్రుఁడు
కొలువైయున్నాఁడెచాల చెలువుగ శాహేంద్రుఁడు
కలికిచూడవె మేటి కల్యాణమహలులోన। ౧।
హితులు మంత్రులూ పురోహితులు నిరూఢి విద్యా
వతులు సకలబంధుతతులు వినుతిసేయ। ౨
ధీరులు శూరులు దునేదారులు మేలైన సుబే
దారులు రాజిల్లెడు వజీరులు సలాముసేయ। 3।
జతులఁగూడుక తాళగతులు తప్పక చెలఁగి
నుతులుసేయుచు రూపవతులు నాట్యముసేయ। ౪।

రాజసముమీాఱ గిరిరాజసన్నుతుఁడు ఏక
రాజసుతుఁడు శ్రీశాహరాజదేవేంద్రుఁడు నిండు। ౫॥

సూ.వ. అప్పురా యీావిధంబున నాయకురాలు చెలినిజూచి
మఱియును బలికెడు మార్గం.

పదము. ఇతఁడే నాప్రాణేశుఁడే ఓముద్దుగుమ్మ
ఇతఁడే నాప్రాణేశుఁడే యింతి శాహరాజేంద్రుఁడు।౧।

మొలకనవ్వులవాఁడె ముద్దుమాటలవాఁడె।
వలరాజువంటివాఁడె చెలువైన మేనివాఁడె। ౨॥

నిండుసొగసువాఁడే నిడుఁద కన్నులవాఁడె।
మండలేంద్రుఁడె చందమామవంటి మోమువాఁడె। ౩॥

చిన్నెలుగలవాఁడె స్త్రీలవలపించువాఁడే।
మన్నెహంవీరుఁడే అన్నిట నెఱజాణఁడే। ౪॥

గిరిరాజసన్నుతుఁడె వరశాహరాజేంద్రుఁడె।
దొరల మేలైనవాఁడే తరుణి సన్నెలువాఁడే। ౫॥

సూ వ. అప్పురా యీావిధంబున నాయకురాలు శాహరాజ
దేవేంద్రుని సభఁజేరి పలికెడుమార్గం.

ద. శ్రీశాహరాజ హెచ్చరిక పరాకు।
చిత్తజసమాన హెచ్చరిక పరాకు॥
సామంత వందితపద పరాకు।
చాల నినుగోరివచ్చితి పరాకు॥

సంతతము నిన్నె నమ్మినారా పరాకు।
ఇంతైన దయఁజూడవేరా పరాకు।
ధీర నినుజూడఁ బాయలేరా పరాకు॥
తెలియ నిమిషమేడయ్యెర పరాకు।
గిరిరాజవినుత హెచ్చరిక పరాకు
వరశాహరాజ ననుగూడర పరాకు॥

సూ. వ. అవురా యీవిధంబున హెచ్చరించి నాయకుని అభిముఖము జేసికొని శాహరాజదేవేంద్రునివద్ద తనవిద్యను వినిపించు మార్గం - (సలాము)

దరువు॥ రాజదేవేంద్రుఁడే రతిరాజసన్నిభుఁడె
భోజసమానుఁడే భోసలశాహేంద్రుఁడె।

పదము॥ సామీసముఖమునేఁగని సంతోషమయ్యె నామదిని।
(శ్రీమహారాజశాహేంద్ర)॥ ౧॥

నేను దవ్వులనుండఁగను - నెఱియ నాదుకన్నులును
పూని నీనెమ్మోమును - పొడఁగన గోరుచుండును॥ ౨॥

మున్నుగా వేడుకతోను చెన్నైన తనవీనులను
నన్నెమీఱు నీమాటలను వగగావినఁగోరుచుండుదును
నిన్ను దలఁచినపుడె చన్నులుప్పొంగుచుండును।
నన్నె కాఁడా నాచేతులు నిన్నె కౌఁగిలించఁ గోరుచుం
డును॥ 3॥

కోరినకోరికలును మీఱి నేఁడీడేరేను।
సారెకు నాదుజన్మమును చాలసఫలమాయెను॥ ౪॥
సరసమైన నాచిత్తము జాణనీపొందు నిక్కము
గిరిరాజవినుత వినుము వరశాహేంద్రకోరునిత్యము॥౫॥

సూ.వ. అపురా యీవిధంబున మఱియును పలికెడుమార్గం.

పదము. సామీఁగా రారా యీవేళ నాతోఁ జలముమానరా
నామనవి చేకోరనాథ శాహజీధీర॥
తమక మెచ్చెర నిన్నుజూడక తాళఁజాలర।
మమత దాఁచెదవదేర మనసునిలుపవేర।
నిమిష మొక్కేడాయెర నీకే మరులైతిర॥ ౧॥
ఎలమావి చిలుక - ముద్దుగులుక - ఏపొద్దుపలుక
పలుమారు చిగురు విలుకా - డలిగియేసె వెనుక।
చెలువుఁడ నేఁగలఁక చెంచితి నేలయీయలుక॥ ౨॥
మరుకేళిఁజాల నన్నేలుకోర - మహనీయశీల
గిరిరాజ కవిపాల।
కరుణించరా నేబాల॥
సరసిజాక్షి పాంచాల చక్రనిశాహభూపాల॥ ౩॥

పదము॥ వలపు నిలుపఁజాలర శాహభూవర
వలరాయని పాదమానరా।
కలనైనఁ బాయఁజాలరా శాహభూవర
కౌఁగిటఁ జేర్చవదేలరా॥ ౧॥

చిలుకలరొదకుఁ దాళరా శాహభూవర
చిగురాకు కెమ్మోవి యానరా।
చెలువుఁడ యేమిసేతురా నామనవి యీ
చెలియలు తెలుపలేదురా। ౨॥
ఎన్నరాని మోహమాయెరా - శాహభూవర
యెవ్వరితో విన్నవింతురా।
చన్నులఁ గ్రొన్నెలలుంచరా - శాహభూవర
నిన్నె నెఱనమ్మినానురా॥ ౩॥
గరిమ నన్నాదరించరా శాహభూవర
గిరిరాజవినుత మ్రొక్కెదరా॥
సరసుఁడ దయఁజూడరా శాహభూవర
మరుకేళిని నన్నుగూడరా॥ ౪॥

సూ. వ. అపురా యీ విధంబున ఆనాయకురాలు మఱి
యును పల్కెడు మార్గం.

పదము॥ బాళిమీఱెనురా - శాహధీర।
ముచ్చటలాడరా మోమెత్తిచూడరా
మచ్చికతో నాదు మనవి చేకోర॥ ౧॥
వలచినదానరా వాదులేలర
కులుకుగుబ్బల వాడిగోరులుంచరా॥ ౨॥
నిక్కముగ నిన్నె నెఱనమ్మియున్నారా।
మ్రొక్కెద చక్కరమోవానుకోర॥ ౩॥
తిన్నగా నాకోర్కె తీర్చరా గిరిరాజ
సన్నుత శహధీర నన్నేలుకోరా॥ ౪॥

సూ॰వ. మఱియును నాయకురాలు పలికెడు మార్గం.

పదము. మోహవారిధి నీదఁజాల
మొక్కెదర నన్నాదరించవదేల।
ఈహరిణాక్షులలో నేనుబాలా - శాహభూపాల॥ ౧॥
ఘనుఁడ, పాపపుమరుని తాప
మునకు నేను దాళనోప।
చనవుంచు మదనరూపా శాహమహీపా॥ ౨॥
కన్నడసేయ నీకు మేర - గ్రక్కున నీబిగికౌఁగిలీరా।
చన్నులఁ గ్రొన్నెలలుంచవేరా - శాహజీధీర॥ ౩॥
నన్నేలరా యేకరాజతనూజ - వరకవివర గిరిరాజ
సన్నుత సకలవిద్యల భోజ - శాహజీరాజ॥ ౪॥

సూ. వ. అపురా యీవిధంబున నాయకురాలు విద్యలచేత శాహరాజదేవేంద్రుని మెప్పింపఁగాఁ దనయందు సంతోష మైన భావముచూచి యతనితో పలికెడు మార్గం.

పదము॥ నన్నె పెండ్లాడుమి
మన్నెరాయ శాహమహీపాల యెంతైన।
వన్నెమీఱ రాచకన్నెనునే నీవు - అన్నిట నెఱజాణ
వైన నాసామి
అన్నదమ్ముల తల్లి యందఱి యనుమతి
నిన్నెకోరి చాలనెఱనమ్మి వచ్చితి॥
చిన్నదాన నని చిత్తమునందు నీవు - ఎన్నకు కొక్కోక
మెఱిఁగిన జాణ

తిన్నగఁ జిన్నెలఁ దేలించనేస్తు -
కన్నెలు వేవేలు ఉండినఁ గాని॥ ౨॥

చక్కనివారిలోఁ జక్కనివాఁడని -
మిక్కిలి నేనీకుఁ జొక్కివచ్చితిరా।
గ్రక్కున గిరిరాజ కవినుత శాహేంద్ర-
మక్కువ రతిని ఆమరుఁడు చేకొన్నట్లు॥ ౩॥

సూ.వ. అవురా యీవిధంబున నాయకురాలు విద్యలచేత మెప్పించి శాహరాజదేవేంద్రునిఁగూడి బహుమానము లందుకొని పోవుసమయంబునఁ దొలుత వాదాడిన నాయకురాలు పలికెడు మార్గం.

పదము॥ జాణవౌదే నీవు నెఱజాణవౌదే-
శాహభూపాలచంద్రుని మెప్పించి విద్యల
బూని బహుమాన మందితివి సరిపూవుఁబోఁడులలోన
మిక్కిలి॥ ౧॥

ఆటలను నెఱనీటులను ముద్దు-
పాటలను సరిసాటి చెలులలో॥
మేటిగా, శాహేంద్రుచేత మెఱవడిగల బిరుదందితివి
కదు॥ ౨॥

సూ.వ. అవురా యీవిధంబున మఱియు ఆనాయకురాలు పలికెడు మార్గం.

పదము॥ ఎన్నోనోములు నోచితివే యిందువదన
మన్నెరాయఁడైన శాహమహీపాలుని జోడుగూడ।

చక్కనిసామి రమ్మని మొక్కుచు ముద్దుపెట్టుచు
చెక్కిలినొక్కుచు వానిసేవలు సేయఁగ నీవు॥ ౧॥
జోడుగాఁ బాటపాడుచు సొగసుగాఁ గంధములు పూయుచు
వేడుచు వానిపుక్కిటి విడెములందుకొన నీవు॥ ౨॥
మించి సరసములాడుచు మేలుమేలని మెచ్చుచు
కొంచి చకచకలుపూని గుబ్బిచ్చి కౌఁగిలించ నీవు॥ 3॥
మురిపములను వాని మోవిపంట నొక్కుచు
గిరిరాజనుత శాహావరునిగూడను నీవు॥ ౪॥

సూ.వ. అవురా యీవిధంబున నిట్లా మెచ్చుచు నుండు సమయంబున అది బిరుదందినది చూచి యా నాయకురాలు పలికెడు మార్గం.

ద. సరిసాటి లేనట్టి శాహభూపాలుని జేరి నీవు
అరుదుగ బిరుదెట్టు లందితివె వగమీఱి॥ ౧॥
ముచ్చులాడి నట్టిమెఱుగు లేలనె యింత నాతి !
హెచ్చు కుందుమాటలాడెదవేలే జగజంత॥ ౨॥
ఇంతిరో నీమాటలెల్ల విని నేచాలా - నీతోఁ
బంతగించినట్లు బహుమానమందితి చాలా॥ ౩॥
అరయఁగ సమానులమైతి మిద్దఱు నేఁడు-
గిరిరాజనుత శాహావరునిఁ గూడుందాము జోడు॥ ౪॥

సూ.వ. అవురా యీవిధంబున ముద్దుగుమ్మ లిద్దఱు శాహరాజదేవేంద్రుని గూడియుండు సమయంబున వద్దనుండెడు

చెలికత్తెలు మంగళము శోభనాలు మొదలైనటువంటివి పాడే క్రమం.

(శ్రీ)కరునికి రాజశేఖరునికి—పాకారి సన్నిభ వైభవునికిని।
రాకేందు ముఖునికి రాజీవనయనునికి
నేకేంద్రసుతునికి భోసలేంద్రునికిని॥ ౧॥
కనకాద్రి ధైర్యునికి కరుణానిధికి
ఘనునికి మిగుల( జక్కనివానికి।
మనసిజరూపునకు మహనీయశీలునకు
వినయులునకు దీపాంబాతనయునకు॥ ౨॥
గిరిరాజపాలునికి సరసునికి
వారల శిఖామణికి ధరణీపతికి।
పరమేశ్వరుకరుణఁ బడసినవానికి
సరిసాటిలేనట్టి శాహేంద్రునికిని—శోభనమే శోభనమే॥

మంగళము: మహారాజశాహేంద్రునికి మంగళం—మిగుల
మహనీయశీలునికి మంగళం।
వనధిగంభీరునకు వనజలోచనునకు
మనసిజరూపునకు మంగళం।
తంజాపురేంద్రునకుఁ దరుణీపాంచాలునకు
మంజులభాషునకు మంగళం॥
వాసవనిభునకు వరసాహిత్యభోజునకు
మా శాహరాజేంద్రునకు మంగళం।

సూ. వ. అవురా యీవిధంబున కన్యక తల్లిదండ్రులు పెండ్లిసేసి నిజనివాసంబులఁ జేరి సుఖంబుగానుండిరి.

---

117

# సర్వాంగ సుందరీ విలాసము

గిరిరాజ కవి

118

# సర్వాంగ సుందరీ విలాసము

జయ పార్వతీరమణ - జయ మనోభవహరణ
జయ భుజంగాభరణ - జయ లోకశరణా।
జయ జాహ్నవీధరణ - జయ జితాంతఃకరణ
జయ సరోరుహ చరణ - జయ జగత్కారణ॥ ౧॥

సకల జగదాధార - సాధిత ధరాభార
మకరాంక మదహార - మంగళాకారా।
వికటరిపుసంహార - విధృతమణి గణహార
సుకృతజనమందార - శోభనవిహారా॥ ౨॥

కోటిమన్మథరూప - కోమలతరాలాప
పాటిత ఖలాటోప - భవ్యస్వరూపా !
త్రోటితాఖిలతాప - తులితభూధరచాప
మోటితానతపాప - ముక్తానురూపా॥ ౩॥

సాధుజనపరిపాల - సర్వజ్ఞ శుభశీల
బాధితాహితజాల - భక్తానుకూలా।
మాధుర్యగుణలోల - మదనభీషణఫాల
క్రోధనిర్జితకాల - గుణగణవిశాలా॥ ౪॥

తోడి॥ నాటరాగము॥ జంపెతాళము

జయ దేవకీపుత్రి - జయ దివ్యనుతిపాత్రి
జయకృష్ణ సుచరిత్రి - జయ జగన్మిత్రి।
జయ శుభావహగాత్రి - జయ జగత్ప్రతిసూత్రి
జయ భానుశశినేత్రి - జయ జితామిత్రి॥ ౧॥

వేణునాద విలోల - విబుధ సన్నుతశీల
చాణూర మదజాల - శాసనాభీల।
బాణ భంజనశీల - పావనగుణావాల
వీణాముని విశాల - వినయానుకూల॥ జయ॥

వినుత భీకరశౌర్య - వేదాంతనుతచర్య।
యమివినుత గుణధుర్య - యదువంశవర్య
కమనీయగాంభీర్య - కాంచనాచలధైర్య
విమలమానసధార్య - వినుతసౌందర్య॥ జయజయ॥

శరణు॥ శరణు శరణు జగద్విధాయక
శరణు శ్రీహరిసాయకా।
శరణు శరణు శుభప్రదాయక
శరణు గిరిజానాయకా॥ ౧॥

మధురభాషణ మహితతోషణ
మదవిరోధి విశోషణా।
బుధవిభూషణ భూతపోషణ
భుజబలాహతదూషణా॥ ౨॥

నిజపదస్తుత పూతవాసర
నిఖిల దివిజాగ్రేసర।
రజనిరమణ కళావిభాసుర
విజిత మత్తమహాసురా। 3॥
సర్వసంభృత చరణకింకర
గర్వితారి భయంకరా।
పార్వతీహృదయేశ శంకర
భవహర క్షేమంకర॥ ౪॥

మంగళం॥ మహిషాసురమర్దనితే మంగళం జయ
మహిత శ్రీవర్ధనితే మంగళం।
అకలంక ఖేలనాయై యతిలోకపాలనాయై
మకరాంక లాలనాయై మంగళం॥ ౧
ప్రణుత సంతోషితాయై భవ్యసంభాషితాయై
మణిగణ విభూషితాయై మంగళం॥ ౨॥
అహివైరి సేవితాయై హరిభావభావితాయై
మహిమా విరాజితాయై మంగళం॥ 3॥
శహజేంద్రపూజితాయై సజ్జనదీక్షితాయై
మహిమా విరాజితాయై మంగళం॥ ౪॥

శ్లో. లంబోదర స్సర్వవిద్యాః
లంబోదరహాసన్ముఖః।
బంధుర స్తుత్యనుగుణై
ర్బంధురస్తు భవన్మదే॥

అన్నాఁడు గనుక నీవిధంబున విఘ్నేశ్వరునియొక్క పాదపద్మములకు వందన మాచరించి మఱియు నే విధాన నంటేను.

శ్లో. నృత్యాకారగతైః కరాబ్జవలనై స్తాలాయితైః కంకణ
ప్రక్వాణై శ్శ్రుతితాంగతై ర్ముఖవలల్లోలంబమాలాకృతైః
వీణాయా మృదుగీతిభిః పరవశాశ్చాళీజనాః కుర్వతే
వాగ్దేవీ వదనాంబుజే నివసతు శ్రీశాహపృథ్వీపతేః॥

అన్నాఁడు గనుక నీరీతి సరస్వతీదేవి పాదపద్మములకు వందన మాచరించి మఱియు నేవిధాన నంటేను.

శ్లో. వందేతం దేవదేవం వరసురపటలీమౌళి మాణిక్యదీప
శ్రేణీ నీరాజితశ్రీ చరణసరసిజ ధ్యానయోగాదిభాజాం
భక్తానా మీప్సితార్థాకలన పటుచతుర్బాహు శోభాం
చిత శ్రీ
చక్రాబ్జాదిప్రభాభి శ్శమిత జగదఘం శాశ్వతం కృష్ణ
దేవం॥

అన్నాడు గనుక నీ రీతి మహావిష్ణు పాదపద్మములకు వందన మాచరించి మఱియు నేవిధాన నంటే

శ్లో॥ చండస్తాండవ కాండ శౌండ మహిమా శుండాల
తుండోన్నమ
చ్చుండాదండ పిచండభాండ విహరత్ఖండ
ల్యఖండ శ్రియై

తండూద్దండిత చండ డిండిమముఖో డిండీర
షండో ద్వమ
త్కాండైర్మండిత గండమండల జటా ఖండో స్తు
చండీపతేః

అన్నాడు గనుక నీవిధంబున నభీష్టదేవతావందనంబు గావించి సభానాయకుల నభివర్ణించి సర్వాంగసుందరీ విలాసం బనెడు నాటకంబు కథాక్రమంబుగా వినిపించేము విన నవధరించరయ్యా

—: కథాసంగ్రహము :—

ద్వి. శ్రీకరంబైనట్టి శివరాత్రిపూజ
నేకతఁ బంచనదీశ్వరుఁ జేసి
ఈశుని సన్నిధి నేకేంద్రసుతుఁడు
శ్రీశాహభూపాల శేఖరుం డపుడు
కుతుకంబుతో నిండుఁ గొలువుండు వేళఁ
జతురులై యమ్మహీశ్వరుని సేవింపఁ
బుడమినిగల జనంబులు వేడ్కమీఱ
వెడలివచ్చుటయును వెన్నెలజేని
కులతిలకంబగు కుంతలేశ్వరుని
చెలువైన కన్య భాసిలు భానుకులునిఁ
గనుఁగొని మోహించి కడునుతియించి

మనసిజుచేఁజిక్కి మమతలను క్రక్కఁ
దనర నాకన్యక తలిదండ్రులదియు
విని మేటిశాహాభూ విభునకుఁ బెండ్లి
ఘనతతోడుత వేగఁ గావించుటయును
ననియెడు కథలచే నమరిన శాహా
ధవుని సర్వాంగసుందరి వివాహంబు
నవవైఖరులు మీఱ నాటకంబుగను
గరిమతో గిరిరాజకవి రచియించె
ధరణిలో నాచంద్రతారార్కముగను

సూ. వ. ఈరీతి నుదారశృంగారవేషభాషాదిభూషితంబగు సర్వాంగసుందరీ విలాసంబనెడు నాటకంబునందుఁ దొలుత వినాయకప్రార్థనసేయఁగా విఘ్నేశ్వరుండు వచ్చె మార్గంబు.

(విఘ్నేశ్వరుని ద్విపద చదివేది)

దరువు-రాగం పాడి-ఆదితాళం.

ముదమునఁ గుండల-ముల రుచులమరఁగ
నిదె వెడలెను వి-ఘ్నేశ్వరుఁ డిపుడు ।౧।
కర్ణతాళములు-గదలఁగ నల్లన
స్వర్ణవిభుఁడు గణ-పతి తగవచ్చెన్ ।౨।
మూషిక వాహన-మున నొప్పుచు శుభ
వేషుఁడు వెడలెను-విఘ్నేశ్వరుఁడు ।౩।

తన లంబోదర-మున ఫణులాడఁగ
ఘనతను వెడలెను-గజముఖుఁడిపుడు ।౪।
మోదముతో గణ-ముఖ్యులు గొలువఁగ
మోదకహస్తుడు-ముదమున వెడలెన్ ।౫।

సూ. వ. ఎవరోయి అర్చకులు? విఘ్నేశ్వరుఁడు వచ్చి చాలా తడవాయెను; పూజ యేదోయి !

పూజారి వచనం: మహాభాగ్యమాయెను ఆరీతిగానే పూజ చేయుచున్నామయ్యా

పూజావిధానం: విఘ్నేశ్వరాయనమః ధ్యాయామి ఆవాహయామి. ఆసనాది షోడశోపచారాన్ సమర్పయామి, దేవదేవోత్తమ. దేవతాసార్వభౌమ, నృత్తగీతవాద్యమవధారయ.

పూజారివచనం: పూజయాయెను యింటికిఁబోయి వచ్చుచున్నామయ్యా.

సూ. వ. అవురా యీవిధంబున విఘ్నేశ్వరునకు వచ్చి సకల విఘ్నములు నివారణ చేసిన తదనంతరంబునఁ గథా సంవిధానం బేవిధానవంటేను శాహామహారాజ దేవేంద్రుఁడు శివరాత్రిపూజ సేయుటకునై సకలపరివారములతో డట్టుపంచ నదీశ్వరసన్నిధికివచ్చి దర్శించి యచ్చట నిండుకొలువుగానుండు సమయంబున రెండోజాము పూజవేళ హెచ్చరిక తెల్పేటందుకుఁ గటికవాండ్లు వచ్చేమార్గం-పరాకు

దరువు - ఆట.

వెండిబెత్తాములు వట్టి-విభూతి-పెండెకట్లు వెట్టి
ఖండేందుధరుసన్నిధికిఁ-గటికవాండ్లు వచ్చిరి॥

సూ. వ. ఎవరోయి భాగవతులార ! మన మాడేపాడే దిక్కులను వీరెవరో వచ్చి నిలిచినారు. వీరల వృత్తాంత మడగరోయి

ప్రత్యుత్తరము: మంచిభాగ్యము, ఆరీతిగానే యడుగుద మోయి,

సూ. వ. ఎవరోయి మీరు?

కటిక: భళా భళా భళా లెస్సవుండె. రాట్నం వచ్చె బండి తియ్యరా అన్నట్టునవలె నుండె. మేము స్వామియొక్క కటికలము. మేము రెండోజాముశేళ పూజకు హెచ్చరిక తెలిపేటందుకు వచ్చినాము. మాకోవెలలో వచ్చియుండు కొని మమ్మే యడగవస్తి రే

సూ. వ. మంచిదోయి మీరెవరోయని యంటిమి. కంటె మీరు కోవెలవారా ? మంచిది మీరు కోవెలలోకిఁ బొండోయి

కటికవచనం: రెండోజాము పూజకు, పూజకుఁడున్నూ రాలేదు. పరిచారకుఁడును రాలేదు, మెయికావలివాఁడున్నూ

రాలేదు. భోగమువాండ్లు, నటమటకాండ్లు వీరెవరున్ను రాలేను. ఇదేందిరాయప్ప! దొర వచ్చియుండేదేమి? తొత్తు కొడుకులు వీండ్లు యెవరికొంప ముచ్చుకొనేటందుకు యీలాగు నను వచ్చియున్నారు. ఓహో పూజారీ! పూజారి!

సూ. వ. అపురా యీవిధంబునఁ గటికవాండ్లు వచ్చి యర్చకులను బిలువ నర్చకులు వచ్చే మార్గము

దరువు - ఆది.

పెద పెదరుద్రాక్షపేరు లల్లాడంగఁ
బొదలి విభూతి మేనఁ-బొంకిగఁబఱచి।
వితవితముగ శైవ-వేదము చదువుచుఁ
బదరి చూచుచు శివ-బాపండువచ్చె।
కంచిధోవతి మొలనుగట్టి వేడుకనొక్క-
పచ్చళిబిగనైచి-బాగు మీఱంగను।
కొంచక గంటలు-కుచ్చులు చేపట్టి
పంచనదీశుపూజ గా-వించంగ వచ్చిరి॥

కటికవానివచనం: ఎవరోయి యర్చకులు? రెండోజాము పూజ శీఘ్రముగానే చేయక యే యింతసే పేమిచేసితిరోయి?

పూజారి: మేమేమిసేతుము! ఇంకా పరిచారకుడురాలేదు మణియగాఁడు వచ్చి బియ్యం విడువలేదు. నటుమటవాండ్లు భోగాలవాండ్లు వీరెవరునూ రాలేదు. మే మేం జేతుము. మణియగానిని పిలిపించఁడోయి!

కటి: ఎవరోయి మణియగాఁడు? శీఘ్రముగాను రావోయి

సూ: అసురా యీవిధంబున సర్చకుఁడు వచ్చిన యాతడ నంతరంబున రెండవజాముపూజకు పడితరం విడిచేటందుకు మణియగాఁడు వచ్చే మార్గము

దరువు॥ ఆది॥

మిట్టపండ్లు వెళ్ళఁబెట్టి-మేలైన దుప్పటిగట్టి
గట్టిగ గంటమాకుపట్టి-కరణమువాఁడు వచ్చెను॥
ధోవతిపైని దుప్పటిగట్టి-దొమ్మి లెక్క లాడుకొంట
కావరించి వదరుచుఁ గుంటి-కరణమువాఁడు వచ్చెను॥

కరణంవాని వచనం[1]: అదేర్కాణుం. కోయిలుకుక్కేళ్ళై వెళక్కెల్లాం కిరుకియిరుకిదెన్నా? నట్టుముట్టుక్కారర్ తేవడియాళ్ ఎల్లాంఎజ్ఞె? అదె దడ, అశ్రద్ధయాక యిరుక్కిరదు! యారడ అవన్, కట్టియక్కారక వాడ

కటికవాని వచనం: తొత్తుకొడుకు తానింతసేపు యేలంజ యింట్లో పడియుండి వచ్చినాడో? ఇపుడువచ్చి అందర్నిన్ని పార్పత్యం చేస్తున్నాడు-౨౬యీా. సెలాడుంబిళ్ళై నీ యిత్తినె నేరం పడిత్తరం విడామల్ నీపణ్ని కార్యమెన్న?

---

1. అదేమాడు, కోయిలలో దీపాలన్నీ కాలిపోయి (ఆరిపోయి) ఉన్న వేమి? నట్టువకాండ్రు, మద్దెలకాండ్రు, భోగమువారు అందరూ ఎక్కడ? అదేమిరా, అశ్రద్ధగా ఉన్నదే ఎవరురా వాడు, కటికవాడు రావోయి.
2. ఓయీ పనిలేని పిల్లవాడా, నీవు ఇంతసేపు రోజు కట్టడి ఇవ్వకుండా చేసిన కార్యమేమి?

కరణం వచనం 1: నల్లదు పడిత్తరం విడుకిరోమ్. నటు ముటుకారర్ తేవడియాార్ ఎఙ్గె? వెళ్ళాట్టియక్కై అమశిరరుత్తు పోట్టాలలో తెరియుం శీగ్రిమాాయి మహారాయక్కార పయ్యలై కూప్పిట్టునట్టు ముట్టుక్కారర్ తేవడ యాక్కళైత్తు క్కొండు వరచ్చొల్లిచ్చొల్లు

సూ.వ. అవురా యీావిధంబునఁ గరణీకుఁడువచ్చి రెండవ జాముపూజకు గుడివేశ్యలను పిలువుమనఁగా గుడివేశ్యలు వచ్చేమార్గము

ద॥ ఆహరి॥ ఆది॥

కులుకుగుబ్బల పయ్యెద-కొంగులుజార వగగా
వెడలి రీవేళ,
బెళుకుఁ జూపులు చూచుచు-వెలయ నెల్లాండ్రు
వడుచులు వెడలిరీవేళ
కన్న గుల్లకాండ్రుకెల్లఁ-గన్నుల సన్న సేయుచు
వెడలిరీవేళఁ
మిన్నగా పంట మకుపులు-మిఱుకుచుఁ గొామకుచు
వెడలిరీవేళ

---

1 మంచిది. రోజు కట్టడి ఇస్తాము. నట్టువకాండ్రు, మద్దెలగాండ్రు బోగమువారు ఎక్కడ? దాసీవాళ్లను వెట్టిపనిలో వెయ్యాలో తెలుస్తుంది. మహారాజుగారి ఆజ్ఞను తెలిపి నట్టువకాండ్రను, మద్దెలగాండ్రను, బోగము వాండ్రను రమ్మని చెప్పు.

పునర్దరువు (మరియొకదరువు) పంతువరాళి-ఆది॥

వారాంగనలువచ్చిరి వింతవింతగ -
వారాంగనలు వచ్చిరి।
జతగూడి యొద్దికతోనఁ - జక్కని శృంగారములను॥
వితవితముగ నాడుచు-వెంట వెంటను।
మితిలేని వేశ్యభామలు-జతనము తోడుతరాగా।
రతిపతి శరములన-రాజిల్లు మేనులతోన "గ॥
కొనగోరఁ గొప్పదువ్వుచుఁ-గులుకు గుబ్బల జూపుచు
వినయముతోడుత మేటి-విటులఁ జూచుచు॥
కనులను దేలించుచుఁ-గలకల నవ్వుచును
బెనఁగుచు విద్యలఁ దాము-బిరుదు పాత్రిలమనుచు
(వారాంగనలు)

భోగాలవాండ్ల వచనం:

1 అయ్యా తెండన్

మణియగాని వచనం:

2 అల్లపిళె! మాణిక్కం వందాప్పోలిరుక్కుదు, ఆర్ పిళాయ్! కట్టి యక్కార! పరిచారకర్ పూజారిమార్ ముదలాకియ పేర్, రెండామ్ జామ పూజైక్కు మున్నెదానె వందదెన్న!

---

1. అయ్యా దండము.

2. భోగమువాఁడు వచ్చినట్లున్నది. ఓయీ పిళ్ళా కటికవాడ! పరిచారకులు పూజారులు మొదలయినవారు రెండోజాముపూజకు ముందుగానె రావద్దా యేమి?

1 ఇవర్ కళుక్కెన్నేరమేః మాప్పిళ్లైమూర్ వరవొట్టదే పోనార్ కళ్ యెన్న? యెండు కెట్టుయివర్ కళైతలత్తిలెఱ్ఱొత్తి, అళ్ళొన్నుక్కు పన్ని రండు తేంగాయి అపరాధం వాంగిక్కొండు పిరకు విట్టు విడుంబిలాయ్

కటికవాని వచనం :

2 నల్లబుద్ధి సామి అప్పడిదానె పణ్ణుకిరేన్

మణియకారర వచనం :

3 నల్లదు ! యివర్ కళ్ దాన్ వందాప్పోలీ యాచ్చదె తాయిక్కిళవిమూర్ వారామల్ ఇరుక్కిరదెన్న యార్ పిళాయి, కట్టియక్కార, అంతత్తాయిక్కిళవియై అళైత్తుక్కొండువారుం బిళాయి !

కటిక వచనం :

4 నల్లభాగ్యం అప్పడియె అళైత్తుక్కొండు వరుకిరేనయ్య

వేశ్యమాతల వచనం :

5 అయ్యా దండనిడుకిరేన్ మహారాజనే

---

1. వీరింత సేపు చేసేదేమి? అల్లుళ్లని పిలవకుండానే వెళ్లిపోయేదేమి? ఎప్పటికో వెళ్ళిన వీరిని దివాణయోద్యోగస్థులయెదుట నిల్పి, ఒక్కొక్కరినుండి పండ్రెండుకొబ్బరికాయలు అపరాధం చెల్లించుకొని పిదప విడిచిపెట్టు.
2. మంచిదిస్వామీ ! అలాగే చేస్తాను.
3. మంచిది. వీళ్ళు వచ్చినట్లుంగికదా ! ముసలమ్మ రాకపోవటం ఏమిటి. ఓయీవళ్లా! కటికివాడా! ఆముసలమ్మని తీసుకురా.
4. చిత్తం అలాగా తీసుకొని వస్తానయ్యా.
5. అయ్యా ! దండం పెడుతున్నాను మహారాజా !

కణకపిళ్లె వచనం :

1 సణ్ణాచ్చు, మూణాం జామత్తిలెయా వారదు రెండాం
జామపూజైక్కు! నల్లదు యిందైక్కు పోచ్చే? నాళెత్తోక్కాం
యిప్పడీవందాల్ శిన్నశిన్నకండమాయి తెరిప్పిచ్చు పోడువేణ్,
పోంగోళ్.

సూ. వ. అవురా యీవిధంబున వేశ్యమాతలువచ్చిన తదనంత
రంబున శివదర్శనార్థమై బ్రాహ్మలు వచ్చేమార్గం

ద॥ ఆదితాళము॥

పంచాంగాలు చేతఁబట్టి-పట్టెవర్ధనాలుపెట్టి
యెంచగా విప్రవరులు-ఏతెంచిరిపుడు॥

బ్రాహ్మణుల వచనం॥

ఓరి కొండుభట్లు, ఎల్లంభట్లు శివరాత్రి పుణ్యకాలమ
యీని శివదర్శనానికి పోదాం రండు. మహారాజా
వారును వచ్చియున్నారఁట. రాజదర్శనార్థమై
యొక్కొక్క తేంకాయను జేతఁబట్టుకొనిపోయి రాజ
దర్శనం చేసి వత్తాం రండు. మనకున్ను ఫలప్రాప్తి
యెంతమాత్రమైనాను లేకపోతుందా! పుణ్యకాలం
కానున్నదే. భూదానం మొదలైనదానాలు చేయు
చున్నారని వింటిమే. శీఘ్రముగా పోవుదమురండు.

---

1. చాలాబాగుంది. రెండో జాముపూజకు మూడో జాములోనా రావటం? సరే! యీవేళకైపోయింది. రేపటినుంచి ఇలాగేవస్తే చిన్న చిన్న ముక్కలకింద నరికి పారేస్తాను. పోండి.

సూ. వ. అపురా యీవిధంబున బ్రాహ్మణులు వచ్చిన యా
తదనంతరంబున ముత్తైదువలు వచ్చేమార్గము

దరువు॥ ఆది-గుమ్మకాంబోది॥

పల్లేరుపల్లె వెంగళి-నల్లేరు మల్లుభట్లవారెల్లి
పిల్లల చంకఁబెట్టుక కోవిలకు-పిలపిలవచ్చిరిపుడు

ముత్తైదువల వచనం :

ఓసి యొంటికంటిపాపి! ఓసి కొండమ్మ! ఓసి ఎల్లమ్మ
ఓసి పాపమ్మ! యీపొద్దు శివరాత్రిపుణ్యకాలము
కాదమవే! పంచనదీశ్వరుని గుళ్లోనమ, శహాజిమహా
రాజు వచ్చినాఁడమ, మన మందరము పోవుదమురండే
సేవించేటందుకు.

సూ. వ. అపురా యీవిధంబున ముత్తైదువలు వచ్చిన యా
తదనంతరంబున శివదర్శనార్థమై సన్యాసులు వచ్చే
మార్గము

దరువు॥ నాదనామక్రియ-ఆది

దండకమండలములు-తనరఁగేలనుబట్టి
దండశిష్యులు గొలువంగ-సన్యాసులు వచ్చిరి

వచనం. అదాయెనే దామోదరస్వాములువారు, శివదర్శనము
నకుఁ బోవుదము రండు

సూ॰ వ. అపురా యీవిధంబున సన్యాసులువచ్చిన యీ తద
నంతరంబునఁ బంచనదీశ్వరుని దర్శనార్థమై సాత్తాని
వాఁడు వచ్చేమార్గం

దరువు॥ ఆట॥

తిరుమాల బుట్టఁబట్టి-తిరునామమును బెట్టి
తిరువళ్లు చదువుకొంట-తిరుచ్చాతానివాఁడువచ్చె॥
శ్రీరంగ రంగరంగ! అహోబలపతీ! నారాయణ!

సూ. వ. అపురా యీవిధంబునఁ జాత్తానివాఁడువచ్చిన యీ
తదనంతరంబున జాత్తానిది వచ్చేమార్గము

దరువు॥ ఆది-నాదనామక్రియ॥

గుమ్మడివిత్తునామము-కొనముక్కునఁ బొంకిగాబఱచి
నెమ్మి విసనకఱ్ఱబట్టి-యిటు కొత్తమసానివచ్చెన్॥

కొత్తమసాని వాక్యము :- దరువు॥

వాటమైన తంజాపురము-నసత్తైన యంగడివీథి
కోటవాకిలిదాటి రాఁగాను-ఓ అళగిరీశ॥

సూ. వ. అపురా యీవిధంబునఁ గొత్తమసాని వచ్చిన తదనంత
రంబున శివదర్శనార్థమై డామరకుఁడు వచ్చేమార్గము.

దరువు॥ మాత్రక-ఆట తాళం॥చాపు

పిడికిట డామరుకమిడి-పేరొక్కని, మేలుమేలంట
విడి శకునము దెలుపుచు-బుడుబుడుక్కులవాడు వచ్చె

బుడుబుడుక్కలవాని వచనం॥

హాం దేవతాబలం గలుగుచుంది, సంతోషం గలుగుచుంది, రంగప్పనికృప గలుగుతుంది. ఇయ్యయ్యపుట్టిన పుట్టుగ హనుమంతప్పుట్టుగ, గంటికొండమీఁది కోఁతిపుట్టుగ

సూ. వ. అవురా యీవిధంబున ధామకుకుఁడువచ్చిన యాతదనంతరంబునఁ గోమట్లు వచ్చేమార్గము

దరువు॥ ఆది తాళము॥

సారెకుఁ జిట్టులు నడ్డలు పళ్ళున్న-సంచిచేఁబట్టి
బేరసారములాడుచు వచ్చిరి-పెద్దకోమట్లు॥

కోమట్లు హాస్యం॥

ఓరి పాపిగా, యెల్లిగా, ఆ గుగ్గుళ్ళపుటికె యెత్తుకో రండ్రి. శివదర్శనమునకుఁ బోవుదము

సూ. వ. అవురా యీవిధంబున శివదర్శనార్థమై కోమట్లువచ్చిన యాతదనంతరంబున గొల్లలు, గొల్లభామలు వచ్చేమార్గము

దరువు॥ రాగం-ఆటతాళము-చాపు

నల్లకంబళి గొంగళ్ళు-చిల్లకోలలుదనర
గొల్లలు వచ్చిరపుడు-గోవిందుని స్మరియించుచు

గొల్లవాండ్రి వచనం॥

ఓరి పోలు, ఓరి శివరాత్రిగ, ఒరే యీపొద్దు శివరాత్రిట! ఈపొద్దు మహారాజు వచ్చినాడట: అబె మనమందరము పోయి కనిపించుకొందాంగాని రెండు మఱక లెత్తుకొరండ

సూ. ఈవిధంబున సకలజనులు వచ్చిన యాతదనంతరంబున శివదర్శనార్థమై రాజులువచ్చు నవసరంబునఁ దొలుత మగధదేశాధీశ్వరుండు వచ్చేమార్గము

దరువు॥ ఆదితాళము

సొగసైన కిరీటము-నిగనిగ నీటుదేర
మగధేశుండు వెడలెను-మదగజముపై నెక్కి

సూ. వ. యీవిధంబున మగధదేశాధీశ్వరుండు వచ్చిన యా తదనంతరంబున మాళవదేశాధీశ్వరుండు వచ్చేమార్గం

దరువు॥ ఆదితాళము

చాలాభటులుగొల్వ-వాలు లేలనుబూని
మాళవేంద్రుండు వెడలె-మేలైన రథము నెక్కి॥

సూ వ. ఈవిధంబున మాళవేంద్రుండువచ్చిన తదనంతరంబున శివదర్శనార్థమై లాటదేశాధీశ్వరుండు వచ్చేమార్గము॥

దరువు॥ ఆది తాళము

మేటివిల్లు చేఁబూని-నీటుగా సేనలుగొల్వ
లాటాధీశుండు వెడలె-సాటిలేక యీ వేళ॥

సూ.వ. అవురా యీవిధంబున లాటదేశాధీశ్వరుండు వచ్చిన యా తదనంతరంబునఁ బంచనదీశ్వర దర్శనార్థమై సింధు దేశాధీశ్వరుండు వచ్చే మార్గము

దరువు॥ ఆట తాళము

తేజముమీఱ రాజిల్లు-నేజాము చేతఁబూని
తేజినెక్కి యా సింధుదేశా-ధీశుండు వెడలెను॥

సూ. వ. అవురా యీవిధంబున సింధుదేశాధీశ్వరుండు వచ్చిన యాతదనంతరంబున నావలి కథాసంవిధాన మేవిధాన నంటేను కుంతలదేశాధీశ్వరుని కుమారి కామణియైన సర్వాంగ సుందరి చెలులఁగూడి పంచనదీశ్వరుని సన్నిధానంబునకు వచ్చే మార్గము.

ద్వి. మకుని పట్టపుదంతి మరువంపుబంతి
పరగుచిత్తరుబొమ్మ బంగారుబొమ్మ
వెన్నెలలో తేట విరజాజితోఁట
యన్నువమణి పేఁట యద్దంపుఁదోఁట
యలినీల సమవేణి యంబుజపాణి
చెలులలోన మిటారి చికిలికటారి
వన్నెల నునువన్నె వలరాజుకన్నె
చెన్నుగా వెడలెను జితరింబుకసర.

దరువు॥ రాగము ఆహరి॥ ఆదితాళము

కనకభూషణములెల్లఁ దనరంగ రాజ - కన్య వెడలె
నీవేళ
మనసిజుశరమోయని - జనములు గొనియాడఁగ॥ ౧॥
చిన్నిమోమున నగవులు - వెన్నెలలు నిండికాయంగ
చిన్నిచన్నులు చెలఁగఁ - జెలువైన హంసనడల ౨॥

పునర్దరువు॥ ఆదితాళము

రాజకన్యక వెడలె హాొయలుమీఱ॥ రాజకన్యక వెడలె
రాజకన్యక వెడలె - రాజహంస నడలను
రాజబింబానన వల - రాజు మంత్రిదేవత యనఁగ।
భూషణములను సతులు - భూషితలై దనరఁగ
భూషణములకెల్లను - భూషణము దానగుచు॥
చిగురువిలుకాఁడు మేటి - చిగురువిల్లు చేతఁబూని
చిగురుఁబోణి వెంటవెంట - జిగురంటినరీతిరాఁగ॥ 3॥

సూ. వ. ఈవిధంబున వచ్చిన రాజకన్యక నిండుకొలువై యున్న శాహమహారాజదేవేంద్రునిఁ గనుఁగొని సలాముచేసి పలికేమార్గము.

సలాము దరువు॥ రాగము పూర్వి

శరణాగత పాలురె - సంగీతలోలురె
తరణివంశతిలకురె - వరశాహరాజేంద్రరె॥
సల్లాము సల్లామురె॥

సూ. వ. అపురా యీవిధంబున నీరీతిగ శాహమహారాజ దేవేంద్రునికి సలాముచేసిన యాసర్వాంగసుందరి శాహమహారాజదేవేంద్రునియొక్క రూపరేఖావిలాసంబులు గనుంగొని తనచెలికత్తెను జూచి పలికేమార్గము.

ద్వి॥ ఇదేదరువు॥ రాగం ఆదితాళం

ఇతఁ డెవ్వఁడమ్మ పూర్ణేందు బింబాస్య
రతినాయకుఁడో లేక రాజశేఖరుఁడో !
పురుషోత్తముఁడో లేక భువనాధిపతియొ !
గుఱిగొని చూడంగఁ గువలయహితుఁడో !॥ ౧॥
నిరుపమద్యుతి పద్మినీ వల్లభుండో !
సరసత భూరి వసంతుండో లేక
మానినీమణి, నాదు మనసురంజిల్ల
వీనుల విందుగా వినిపింపవమ్మ॥ ౨॥

సూ. వ. అపురా యీవిధంబునఁ బలికిన రాజకన్యక వాక్యంబులు విని సఖి రాజకన్యకనుజూచి పలికే మార్గము (పరాకు)

సఖి. కందపద్యం (ఇదేదరువుగానున్న పాడేది)

రాగము ఆహరి॥ ఆదితాళము॥

కం. ధీరుం డంబుధి వరగం
భీరుం డఖిలారివారభీషణ సారో
దారుఁడు కీర్తివిహారుఁడు
మీఱిన శాహేంద్రుఁడితఁడె మేలగుఁ గొమ్మా॥

సూ. వ. అవురా యీవిధంబునఁ బలికిన సఖివాక్యంబులు విని రాజకన్యక విరహాతిశయంబున సఖినిజూచి పలికేమార్గం.

దరువు॥ రాగము॥ ఆదితాళము

బాళిమీఱెను ఈవేళ శాహేంద్రుఁజూచి ॥పల్లవి॥
విరిబోణిరో వినవే - వీని సొబగు ముందర
సిరవొంద మరునిరూప మేలె - యేలె యేలే శాహేం
ద్రునిఁ జూచి॥ బాళి॥

వెలయుచుండెడి వీని - విభవము ముందర
యెలమి నిందుౕని విభవ - మేలె - యేలే యేలె
శాహేంద్రుఁజూచి॥ ౨॥

చొక్కపు వీని చలువ - చూపుల ముందర
నెక్కువ నెలచలువ యేలె - యేలె యేలె శాహేం
ద్రుఁజూచి॥ 3॥

సూ. వ. అవురా యీవిధంబున రాజకన్యక శాహేంద్రుని రూపరేఖా విలాసంబులు వర్ణించినదై విరహాతిశయంబున మఱిన్ని విరహమభినయించే మార్గం.

దరువు॥ అటతాళము॥

హాయి యింతైన లేదాయెనే శాహేంద్రునిపై
బాళి మీఱెనే యింతిరో। యీయీడపుట్టుగ
నేనేలపుట్టితినె బాలరో !
చక్కనివాని నెమ్మోమును నే - నొక్కింతచూచి
చూడకమున్నె

చక్కనివాని నెమ్మోమునఁ - జుక్కలరాయఁడు
మోడిచే నన్ను సుకిక్కించె వెన్నెల చిచ్చుచే॥ ౧॥
తరుణి, వీనిచక్కదనమును నే - నెరియఁజూచి చూడక
మున్నె
తరుణి, వీనిచక్కదనమున - దురుసుగఁ జిలుకవజీరుండు
నన్ను విరిశరముల నొవ్వఁజేసెనే। ౨॥
పడఁతిరో నేఁబడుచుదాననే యిట్టి - పాప మొకనాఁ
డైన నెఱుఁగనే
పడఁతిరో నేఁబడుచుదానని - విడువక తెమ్మెరబుడుత
నన్ను వెంబడించి యలయించెనె॥ 3॥

సూ. వ. అపురా యీవిధంబున విరహామభినయించు రాజ
కన్యనుజూచి చెలికత్తె యొకానొక వాక్యము పలికేమార్గం.

చెలికత్తె ద్విపద

ద్వి. వినవమ్మ యొకమాట విన్నవించెదను
గనకాంగి, నీకింత కలవరంబేల ?
పంచనదీశుని భక్తితోఁ బూజ
మించఁ జేసితివేని మెలఁత, నీకోర్కె-
చేకూడు భోసల శ్రీశాహవిభుఁడు
నీకుఁ బ్రాణేశుఁడై నిన్నేలు నమ్మ.

రాజకన్యక వచనం॥ వినవే చెలియ ! పంచనదీశ్వరుని
పూజ సేయుమనుచున్నావే. తొలుత నెవరెవరు పూజచేసి

యే యేఫలము లందినారో యీ వృత్తాంతముఁ దెలియఁ జెప్పవే.

చెలివచనము॥ అయితే చెప్పెదఁగాని వినవమ్మా.

సూ. వ. ఈవిధంబున రాజకన్యకనుజూచి చెలికత్తె పంచనదీశ్వరుని వరప్రిభావము తెలియఁజెప్పే మార్గము.

దరువు॥ ఆదితాళము॥

ఆదిని గావేరి పూజసేయఁగ మెచ్చి -
యంబుధినిఁ బతిగాఁ జేసె నితఁడు॥ ౧॥

మహాలక్ష్మిచేసిన పూజకు మెచ్చి -
మహావిష్ణువును బతిఁగాఁజేసె నితఁడు॥ ౨॥

సరస్వతి చేసినపూజకు మెచ్చి -
చతురాననునిఁ బతిఁగాఁజేసె నితఁడు॥ ౩॥

ఆలాగు నీవుచేయుపూజకు మెచ్చి -
శాహభూపాలుని నీపతిఁగాఁజేయు నితఁడు ౪॥

చెలివచనం: వినవమ్మ సర్వాంగసుందరి! యీరీతినే బ్రహ్మ విష్ణు దేవేంద్రాదులకు వరమిచ్చినట్టి యీశ్వరుండు, యీ దేవునికి నీవును పూజ చేసితివేని నీకును శాహేంద్రునిఁ బతిఁగాఁ జేయునమ్మా.

రాజకన్యక వచనం: వినవే చెలియా! యీరీతిగానే పంచనదీశ్వరుని పూజ సేతామిగాని పూజాద్రివ్యము లెత్తుకొని రావే పూజ సేయఁబోదాము.

సూ. వ. అప్పుడా యీవిధంబున సకలపూజాసామగ్రియు నత్తించుకొని పంచనదీశ్వరుని సన్నిధికిఁ వచ్చి నమస్కరించి రాజకన్యక స్తోత్రముచేసే మార్గం.

శ్లో॥ వందే శంభు ముమాపతిం సురగురుం వందే జగ
త్కారణం।
వందే పన్నగభూషణం మృగధరం వందే పశూనాం
పతిం।
వందే సూర్యశశాంకవహ్నినయనం వందే ముకుంద
ప్రియం
వందే భక్తజనాశ్రయంచవరదం వందే శివం శంకరం॥

సూ. వ. ఈవిధంబున రాజకన్యక స్తుతిచేసి పంచనదీశ్వరునిఁ బూజచేసే మార్గం.

దరువు॥ ఆదితాళము॥

రాజశేఖర, నీకు - రత్నాల దండ లిచ్చెద
రాజరత్నమును నా - రమణునిఁ జేయనయ్య॥ ౧॥
బంగారుపూవుల నీ - పాదములఁ బూజించేను
బంగారయ్యలను నాపతిగఁ జేయనయ్య॥ ౨॥
కోకొను ముత్యాల - గొడుగు నీకిచ్చెద
నేకేంద్రితనయుని నా - యెకిబూనిఁగాఁ జేయవె॥ 3॥
చెలువైన కర్పూరదీప - ములను నీకెత్తెదను
కులదీపాంబకుమారుని - (గొబ్బున) బ్రియుఁజేయవె॥ ౪॥

సూ. వ. అవురా యీవిధంబునఁ బూజసేసిన రాజకన్యను జూచి చెలికత్తె పలికేమార్గము.

చెలి వచనం: వినవమ్మా రాజకన్య! ముందర దేవేంద్రాది దేవతలకు నేరీతివరమిచ్చెనో యాప్రికారముగానే నీకోర్కె సఫలమాను. ఇఁక నీవు శాహరాజదేవేంద్రునిఁ బెండ్లాడి సుఖముగా నుండవమ్మా.

సూ. వ. అవురా యీవిధంబుఁ బలికిన చెలికత్తె వాక్యంబుల విని రాజకన్యక పలికేమార్గము (పరాకు)

రాజకన్యక వచనం: వినవే చెలియ! పరమేశ్వరుని దయవలన శాహమహారాజదేవేంద్రుఁడు నన్ను జేకొనునది నిలువరమేసరి. మనమిద్దఱముపోయిన సమ్మతిగా నుండను. కనుక మాతలిదండ్రిలతో నీవృత్తాంతము దెలిపి పిలుచుకొనిరావే చెలియ!

చెలికత్తెవచనం: మహాభాగ్యమాయెను అలాగుననేతోడుకొని వచ్చెదనమ్మా.

సూ. వ ఈవిధంబునఁ జెలికత్తెపోయి కన్యకవృత్తాంతము కుంతలేశునికిఁ దెలుపఁగ విని సంతోషచిత్తుఁడై శకుంతలాసహితుఁడై యళికుంతలైన కన్యకవద్దకుఁ గుంతలేశుఁడు వచ్చేమార్గము (పరాకు)

దరువు॥ (మాతృక - చెంగటభృంగియాడేని) ఆదితాళం
వింత వింతసొమ్ములు - వెలయంగ ధరియించి
చెంతను బడుచులు - సేవ సేయఁ।
గంతుని కైవడిఁ గలకల నవ్వుచు
సంతసమున శకుంతలతోఁ - గుంత లేశుండు దావెడ
లెను॥ ౧॥

సూ. వ. ఈవిధంబున వచ్చిన తలిదండ్రులకు వందనమాచ
రించిన కన్యకనుజూచి కుంత లేశుండు పలికేమార్గము పరాకు.

దరువు॥ (మాతృక-తుమతూమానమెబసె) రాగము-ఆది॥

ఎంతని నుతియింతునే వింతగ శాహాభూ
విభునిఁ గోరిన నిన్ను ॥పల్లవి॥
కంతు జయంత వసంతుల కన్నను -
మంతుకెక్కి-నయట్టి శాహ-మహీశుఁగోరితి ॥కెంత॥
పరశురామ శ్రీరామ - బలరాములకన్న
వరశౌర్యముగలిగిన - వానిఁ గోరిన నిన్ను॥ ౨॥
ఎంచఁగఁ గామధేను - హిమకర ఘనులకన్న
మించిన దానశూరుని మిగులఁ గోరిననిన్ను॥ ౩॥

సూ. వ. అనుగా యీవిధంబునఁ గన్యనుజూచి పలికిన యా
తదనంతరంబునఁ గుంత లేశుండు మంత్రినిజూచి పలికేమార్గం
(పరాకు)



V. R. NARLA MEMORIAL LIBRARY * V.R. NARLA D.R.I. Acc. No.

కుంతలేశుని వచనం: వినవోయి మంత్రి! పరమేశ్వరుని దయవలనను మనకన్యకామణి శాహరాజదేవేంద్రునిఁబెండ్లాడ వలెనని కోరియున్నది. నీవు శాహమహారాజదేవేంద్రుని వద్ద కుఁబోయి యీవృత్తాంతమును డెలిపి శీఘ్రముగా వివాహ మొనఁగూర్చుకొని రావోయి.

సూ. వ. అపురా యీవిధంబున రాజువాక్యంబులు విని మంత్రి రాజదేవేంద్రుఁడైన శాహరాజేంద్రునివద్దకు వచ్చే మార్గము (పరాకు)

దరువు॥ ఆదితాళము॥

చతురుపాయములందుఁ - జతురుఁడు మతిమంతుఁడు
జతనముగా శాహేంద్రు - సభఁ జేరవచ్చె॥

సూ. వ. అపురా యీవిధంబునవచ్చిన మంత్రి శాహరాజ దేవేంద్రునిఁ గనుఁగొని పలికేమార్గము (పరాకు)

మంత్రి :-

ద్వి. పలికెద వినవయ్య భానురధామ,
జలజాత్ర కులసోమ శహాజిసుతాత్మ,
కువలయ విభుఁడైన కుంతలేశ్వరుని
నవకన్యకామణి నవగుణశీల

నినుఁజూచి మోహించి నిన్ను బెండ్లాడ
మనసునఁగోరి యామగువ యున్నదిర
దాని వృత్తాంతంబు దానిరూపంబు
దాని గుణంబు లెంతయు వచించెదను.

సూ. వ. అపురా యీవిధంబునఁ బలికిన మంత్రి మఱియు నాకన్యక వృత్తాంతంబు రూపలావణ్యంబును దెలిపే మార్గము (పరాకు)

దరువు॥ మాతృక-మంగళ ఉపచారా ఆదితాళము

చానను జేకొనుము - శాహధీర నీకే వలచియున్నది
॥పల్లవి॥

కలువలరాయునిఁ - గదుము నెమ్మోముది
యళికులరవముల కలికి - శాహధీర॥ ౧॥
గండు మీలనుగేరు - కన్నులు గలిగినది
దండిగా వెన్నెలకుఁ - దలఁకేని శాహధీర॥ ౨॥
కులుకు మిటారి యీ - కుంతిలేశుకుమారి
చిలుకల పలుకులఁ - గలఁగి శాహధీర॥ 3॥

సూ. వ. అపురా యీవిధంబునఁ బలికిన మంత్రివాక్యంబులు విని రాజంగీకరించుట తెలిసినవాఁడై కుంతలేశ్వరునిఁ జూచి పలికేమార్గము. (పరాకు)

మంత్రి వచనం: వినవయ్యా కుంతలేశ, మీయొక్క కన్యక సౌందర్యాతిశయాలు దెలుపంగ శాహరాజదేవేంద్రుఁడు మీ కన్య నంగీకరించినాఁడు. మీరు శీఘ్రముగాఁ గన్యకనుదోడ్కొని వివాహమునకు సాగి రారయ్యా.

సూత్రధార వచనం: ఈవిధంబున మంత్రిపలికిన పలుకులు విని కుంతలేశ్వరుండు కన్యను దోడ్కొని శాహాజీమహారాజ దేవేంద్రుని వద్దకు వచ్చేమార్గం (పరాకు)

దరువు॥ ఆది

కులుకుచుఁ గన్యతో గోమలితోఁ గూడ నల
కుంతలేశుఁడు శాహేంద్ర - కొలువుకు వచ్చె॥

సూత్రధార వచనం: అవురా యీ విధంబునఁ గుంతలేశుండు కన్యకామణితోఁ గూడ శాహేంద్రుని సముఖంబునకు వచ్చినవాఁడై శాహేంద్రునిస్తోత్రముచేసే మార్గము (పరాకు)

కుంతలేశుని చూర్ణిక :-

జయజయ శ్రీమద్భోసల కులసుధాసముద్ర ; జయజయ భోగదేవేంద్ర ! జయజయ సకలమత్తారినృపతి కిరీటాంతర స్థగిత శోభా నీరాజిత పాదసరోజ ! జయజయ మహారాజ ! జయజయ వాగేశ ! వందిత త్యాగేశ ! జయ సకలభాషా కలిత విస్తారచాతుర్య ! జయజయ కనకాద్రిధైర్య ! జయజయ మహాదాన విజిత చింతామణి కామధేను సుధాకర నీరదసుధా

సముద్ర! జయజయ ధరాపాలన నిర్నిద్ర! జయజయ సత్య వాక్యపరిపాల! శాహభూపాల! సకల లక్షణధన్య! అస్మత్కన్యకాం స్వీకృత్య అస్మాన్ కులపావనాన్ కురు.

సూత్రధార వచనం: ఈ విధంబునఁ గుంతలేశ్వరుండు శాహామహారాజునుజూచి స్తోత్రముచేసినవాఁడై తనకుమారికామణిని జూచి పలికే మార్గము.

కుంతలేశ్వరుని వచనం: వినవే కన్యకామణి! శాహభూపాలునితో మేము చెప్పవలసినదంతయుఁ జెప్పితిమి. ఇఁక నీవు గావలసినదంతయుఁ జెప్పికొనుము.

కన్యక వచనం: మహాభాగ్య మాయెనయ్యా.

సూ: అవురా యీ విధంబునఁ గన్యక శాహామహారాజ దేవేంద్రునిఁ జూచి పలికే మార్గము.

దరువు॥ చాపు॥ ఆట తాళం

నన్నే పెండ్లాడుమీ మన్నెరాయ శాహ
మహీపాల యెంతైన నన్నే పెండ్లాడుమీ ॥పల్లవి॥
వన్నెమీఱి రాజకన్యను నే నీవు
అన్నిట నెఱజాణవైన నాసామి॥
అన్నదమ్ములు తల్లి యందఱి యనుమతి
నిన్నే కోరి చాల నెఱనమ్మి వచ్చితి ॥నన్నే॥ ౧

చిన్నదానవని చిత్తమునందు నీవు
ఎన్నకుఁ గొక్కోక మెఱిఁగిన దాన।
తిన్నఁగఁ జిన్నెలఁ దేలించనేర్తును
కన్నెలు వెయివేలు ఉన్ననుగాని ॥నన్నే॥ ౨
చక్కనివారిలోఁ జక్కని వాఁడని
మిక్కిలి నే నీకుఁ జొక్కి వచ్చితిర।
గ్రక్కున గిరిరాజ కవినుత శాహేంద్ర
మక్కువ రతిని నామకుఁడే చేకొన్నట్లు.

సూత్రధార వచనం : అవురా యీ విధంబునఁ కన్యను శాహేంద్రుం డంగీకరించిన భావంబు దెలిసి వద్దనున్న చెలులు మంగళంబు పాడే మార్గము (పరాకు)

మంగళం:- మహేంద్ర శాహరాజాయ మంగళం
నిత్యమహిత కల్యాణాయ మంగళం।
భోగదేవేంద్రాయ - భోసలకులదీపాయ
వాగీశ పాండిత్యాయ।
భూధరధైర్యాయ భువనైక వీరాయ
మాధుర్య నిలయాయ మంగళం॥ ౧॥
శ్రీ చోళనాయకాయ శ్రీవాసుదేవకవివాచా
సంతుష్టాయ మంగళం॥
ఇది శ్రీ సర్వాంగసుందరీ మహానాటకం
శ్రీ త్యాగేశ సాంబశివార్పణమస్తు.

రె/151

# లీలావతీ కల్యాణము

గిరిరాజు

12,152

దరువు॥ (మాతృక - చెంగటభృంగియాడేని) ఆదితాళం

వింత వింతసొమ్ములు - వెలయంగ ధరియించి
చెంతను బడుచులు - సేవ సేయఁ।
గంతునికైవడిఁ గలకల నవ్వుచు
సంతసమున శకుంతలతోఁ - కుంతలేశుండు దావెడ
లెను॥ ౧॥

సూ. వ. ఈవిధంబున వచ్చిన తలిదండ్రులకు వందనమాచరించిన కన్యకనుజూచి కుంతలేశుండు పలికేమార్గము పరాకు.

దరువు॥ (మాతృక-తుమతూమానమెబసె) రాగము-ఆది॥

ఎంతని నుతియింతునే వింతగ శాహాభూ
విభునిఁ గోరిన నిన్ను ॥పల్లవి॥
కంతు జయంత వసంతుల కన్నను -
మంతుకెక్కినయట్టి శాహా-మహీశుఁగోరితి ॥ఎంత॥
పరశురామ శ్రీరామ - బలరాములకన్న
వరశౌర్యముగలిగిన - వానిఁ గోరిన నిన్ను॥ ౨॥
ఎంచఁగఁ గామధేను - హిమకర ఘనులకన్న
మించిన దానశూరుని మిగులఁ గోరిననిన్ను॥ 3॥

సూ. వ. అవుగా యీవిధంబునఁ గన్యనుజూచిపలికిన యాతదనంతరంబునఁ గుంతలేశుండు మంత్రినిఁజూచి పలికేమార్గం
(పరాకు)

కుంతలేశుని వచనం: వినవోయి మంత్రి! పరమేశ్వరుని దయవలనను మనకన్యకామణి శాహరాజదేవేంద్రునిఁబెండ్లాడ వలెనని కోరియున్నది. నీవు శాహమహారాజదేవేంద్రుని వద్ద కుఁబోయి యీవృత్తాంతమును దెలిపి శీఘ్రముగా వివాహ మొనఁగూర్చుకొని రావోయి.

సూ. వ. అవురా యీవిధంబున రాజవాక్యంబులు విని మంత్రి రాజదేవేంద్రుఁడైన శాహరాజేంద్రునివద్దకు వచ్చే మార్గము (పరాకు)

దరువు॥ ఆదితాళము॥

చతురుపాయములందుఁ - జతురుఁడు మతిమంతుఁడు
జతనముగా శాహేంద్రు - సభఁ జేరవచ్చె॥

సూ. వ. అవురా యీవిధంబునవచ్చిన మంత్రి శాహరాజ దేవేంద్రునిఁ గనుఁగొని పలికేమార్గము (పరాకు)

మంత్రి :-

ద్వి. పలికెద వినవయ్య భాసురధామ.
జలజాత్త కులసోమ శహజిసుత్రామ,
కువలయ విభుఁడైన కుంతలేశ్వరుని
నవకన్యకామణి నవగుణశీల

నినుఁజూచి మోహించి నిన్ను బెండ్లాడ
మనసునఁగోరి యామగువ యున్నదిర
దాని వృత్తాంతంబు దానిరూపంబు
దాని గుణంబు లెంతయు వచించెదను.

సూ. వ. అపురా యీవిధంబునఁ బలికిన మంత్రి మఱియు నాకన్యక వృత్తాంతంబు రూపలావణ్యంబును దెలిపే మార్గము (పరాకు)

దరువు॥ మాతృక-మంగళ ఉపచారా ఆదితాళము

చానను జేకొనుము - శాహాధీర నీకే వలచియున్నది
॥పల్లవి॥

కలువలరాయనిఁ - గదుము నెమ్మోముది
యళికులరవముల కలికి - శాహాధీర॥ ౧॥

గండు మీలను గేరు - కన్నులు గలిగినది
దండిగా వెన్నెలకుఁ - దలఁకేని శాహాధీర॥ ౨॥

కులుకు మిటారి యా - కుంతలేశుకుమారి
చిలుకల పలుకులఁ - గలఁగి శాహాధీర॥ ౩॥

సూ. వ. అపురా యీవిధంబునఁ బలికిన మంత్రివాక్యంబులు విని రాజంగీకరించుట తెలిసినవాఁడై కుంతలేశ్వరునిఁ జూచి పలికేమార్గము. (పరాకు)

మంత్రి వచనం: వినవయ్యా కుంతలేశ, మీయొక్క కన్యక సౌందర్యాతిశయాలు దెలుపంగ శాహరాజదేవేంద్రుఁడు మీ కన్య నంగీకరించినాఁడు. మీరు శీఘ్రముగాఁ గన్యకనుదోడ్కొని వివాహమునకు సాఁగి రారయ్యా.

సూత్రధార వచనం: ఈవిధంబున మంత్రి పలికిన పలుకులు విని కుంతలేశ్వరుండు కన్యను దోడ్కొని శాహజీమహారాజ దేవేంద్రుని వద్దకు వచ్చేమార్గం (పరాకు)

దరువు॥ ఆది

కులుకుచుఁ గన్యతో గోమలితోఁ గూడ నల
కుంతలేశుఁడు శాహేంద్ర - కొలువుకు వచ్చె॥

సూత్రధార వచనం: అవురా యీ విధంబునఁ గుంతలేశుండు కన్యకామణితోఁగూడ శాహేంద్రుని సముఖంబునకు వచ్చినవాఁడై శాహేంద్రునిస్తోత్రముచేసే మార్గము (పరాకు)

కుంతలేశుని చూర్ణిక :—

జయజయ శ్రీమద్భోసల కులసుధాసముద్ర ; జయజయ భోగదేవేంద్ర! జయజయ సకలమత్తారినృపతి కిరీటాంతర స్థగిత శోభా నీరాజిత పాదసరోజ ! జయజయ మహారాజ ! జయజయ వాగేశ ! వందిత త్యాగేశ ! జయ సకలభాషా కలిత విస్తారచాతుర్య ! జయజయ కనకాద్రిధైర్య ! జయజయ మహాదాన విజిత చింతామణి కామధేను సుధాకర నీరదసుధా

సముద్ర! జయజయ ధరాపాలన నిర్నిద్ర! జయజయ సత్యవాక్యపరిపాల! శాహభూపాల! సకల లక్షణధన్య! అస్మత్కన్యకాం స్వీకృత్య అస్మాన్ కులపావనాన్ కురు.

సూత్రధార వచనం: ఈ విధంబునఁ గుంతలేశ్వరుండు శాహమహారాజునుజూచి స్తోత్రముచేసినవాఁడై తనకుమారికామణిని జూచి పలికే మార్గము.

కుంతలేశ్వరుని వచనం: వినవే కన్యకామణి! శాహభూపాలునితో మేము చెప్పవలసినదంతయుఁ జెప్పితిమి. ఇఁక నీవు గావలసినదంతయుఁ జెప్పికొనుము.

కన్యక వచనం: మహాభాగ్య మాయెనయ్య.

సూ: అవునా యీ విధంబునఁ గన్యక శాహమహారాజదేవేంద్రునిఁ జూచి పలికే మార్గము.

దరువు: చాపు॥ ఆటతాళం

నన్నే పెండ్లాడుమీ మన్నెరాయ శాహ
మహీపాల యెంతైన నన్నే పెండ్లాడుమీ ॥పల్లవి॥
నన్నెమీఱి రాజకన్యను నే నీవు
అన్నిట నెఱజాణవైన నాసామి॥
అన్నదమ్ములు తల్లి యందఱి యనుమతి
నిన్నే కోరి చాల నెఱనమ్మి వచ్చితి "నన్నే" ౧

చిన్నదాన నని చిత్తమునందు నీవు
ఎన్నకుఁ గొంకొ్కక మెఱిఁగిన దాన।
తిన్నఁగఁ జిన్నెలఁ దేలించనేర్తును
కన్నెలు వెయివేలు ఉన్ననుగాని ॥నన్నే॥ ౨
చక్కనివారిలోఁ జక్కని వాఁడని
మిక్కిలి నే నీకుఁ జొక్కి వచ్చితిర।
గ్రక్కున గిరిరాజ కవినుత శాహేంద్ర
మక్కువ రతిని నామకుఁడే చేకొన్నట్లు.

సూత్రధార వచనం : అపురా యీ విధంబునఁ కన్యను శాహేంద్రుం డంగీకరించిన భావంబు దెలిసి వద్దనున్న చెలులు మంగళంబు పాడే మార్గము (పరాకు)

మంగళం:- మహేంద్ర శాహరాజాయ మంగళం
నిత్యమహిత కల్యాణాయ మంగళం॥
భోగదేవేంద్రాయ - భోసలకులదీపాయ
వాగీశ పాండిత్యాయ।
భూధరధైర్యాయ భువనైక వీరాయ
మాధుర్య నిలయాయ మంగళం॥ ౧॥
శ్రీ చోళనాయకాయ శ్రీవాసుదేవకవివాచా
సంతుష్టాయ మంగళం॥
ఇది శ్రీ సర్వాంగసుందరీ మహానాటకం
శ్రీ త్యాగేశ సాంబశివార్పణమస్తు.

159

# లీలావతీ కల్యాణము

గిరిరాజు

160

# లీలావతీ కల్యాణము

ఉ॥ శ్రీవనితా మనోహరుఁడు సింధురపాలనదక్షుఁ డుల్లస
ద్దేవకిరీటకోటి మణిదీధితి దీప్తపదాంబుజద్వయీ
పావన శేషతల్పుఁడు కృపాగుణమూర్తి నతానువర్తి, రా
జీవదళాక్షుఁ డీవృత విశేషశుభాళి శరీభశౌరికిన్.

సీ. మధుకైటభాస్య పద్మము.........
............చంద్రాతపంబు
హాహారి దనుజ శార్వరపాళికే దేవి
పాదపల్లవరేఖ భానురేఖ
భక్తబీజ నిశాచర............
.......................కము
చండదైతేయాది శశిరాజికే దేవి
వీరభ్రువులు వక్రదారుకములు
సమర విజయి...............
.........ణీమండలి మండితాంఘ్రి
పరమకారుణ్యనిధి సముద్భగ్నదుర్గ
జన్య జయమిచ్చు శరభరాజన్యపతికి...

మ. తమిరెట్టింపఁగ దారుకావనవధూ దత్తాంగభాస్వన్నిశాం
కములన్ దక్షిణవీక్షణద్యుతులఁ జక్కంబెట్టి****...
......... దుడగు బ్రిహ్మేంద్రాది వంద్యుండు శం
భుమహాదేవుఁడు ప్రోచుఁగాత మహిమాంభోధిన్
శరీభవత్రిభున్.

సీ. శృంగారరసము మూర్తీభవించినరీతిఁ
గర్ణపూరోత్పలకళిక గదలఁ,
గర నఖద్యుతిఁ జూడఁ దిరుగాడు తారకా
తతినాఁగ విమలాక్షదామమలరఁ
బాణిపద్మ నిషణ్ణ మాణిక్యమయవీణ
రాగాభిరామమై రక్తిగులుకఁ,
జారుశారదచంద్రి చంద్రికారుచులీను
కమనీయ విశదాంశుకంబు మెఱయఁ,
బాండురాంభోజ పీఠంబుపై వసించి
కలికి తెరగంటి తెలవలు గొలువనుండు
భారతీదేవి మన్మనః పద్మ సద్మ
విహరణ విధాత్రియై వేడ్క వెలయుఁగాక.

మ. జననీస్తన్యములానుచోఁ గట సరోజాతంబుపైఁగమ్మ చి
క్కనిభృంగంబులు జాంబవంబులని యాఘ్రాణించి,
తన్మందం
ధ్వనికిన్ భీతిలి గారిచేతిచిలుకన్ తాటించుమహాద్యచ్ఛిదర
తన దంతావళిరత్నమున్ గొలుతు మత్కావ్యార్థ
సంసిద్ధికిన్.

క. కవులాధునికుల; కరుణన్
గవితకు మాధుర్యధుర్యగరిమము లబ్బన్
గవి కాళిదాస బిల్హణ
భవభూతి మయూర భట్టి బాణులఁ దలఁతున్.

ఉ. పన్నుచుఁ గానిపోని పదపద్యములూరకయూర లేని యు
భ్యున్నతిఁగాంచి మంచిబుధులుండినచోటికి వచ్చు కా
కవుల్
కన్న పటచ్చరావళుల గంతలుకుట్టి మహేశ×పాళికిన్
జెన్నుగ నమ్మఁజూచు జడచిత్తులకున్ సయిదోడు లే
గదా !

ద్వి. శ్రీజన్మభూమియై చెలువంబు గలిగి
రాజిల్లు వల మహారాష్ట్రదేశమునఁ
బ్రజల పాలిటివాఁడు పరమపావనుఁడు
రజనీకరాన్వయ రాజరత్నంబు
తాలిమిగలవాఁడు ధర్మతత్పరుఁడు
మేలిమి గవి మెచ్చు మేలైనదాత
కీర్తిచంద్రికలు మిక్కిలి తేజరిల్లు
కీర్తిచంద్రాహ్వయ క్షితిపాలమౌళి
కలిమియు బలిమియుఁ గడలుకొనంగఁ
బొలుపొందఁ గళ్యాణపురి నేలు నెపుడు.

---

× జంగములు

దరువు॥ *లీలావతి వెడలె హొయలు మీఱ।
బటువగు చన్నుఁగవఁ బయ్యెద పొదల
నటునిటు ముత్యపు హారముల్కదల
సుచరిత రమయని సుదతులు చూడఁ
గచకుచభరమునఁ గౌనసియాడ।
సందెల రొదరాయంచలఁ బిలువఁ
జిందిన వేడుకఁ జెలియలు గొలువ।
వలపులుగల జిగి వాతెఱ చాయ
విలసిలు చిరునగు వెన్నెలగాయ।

లీలావతి వచనం:-

హెచ్చువలపు ఎంతదవ్వుల నున్నదే।
మనకేళివని యింతిరో తెలుపవేమే।

చెలికత్తె వచనం:-

కంతుని బలములకు - మనకేళివని
గరిడికూటము గాదఁటె ॥ఆసా॥

ఉ॥ పూచెను మాధవీలతలు; పూవుల తేనెలుఁ దావిజుమ్మనన్
లేచెను గండుతుమ్మెదలు; లేమల యాలుపుకొల్ల లాడఁగాఁ
జూచెను బంచసాయకుఁడు సోమరి తెమ్మెరపిల్ల లెల్లెడన్
వీచెను జూడవమ్మ వనవీథులఁగాంత వసంతవైఖరుల్।

---

* పారివేళకోదుప్రివ

# లీలావతీ కల్యాణము

బిలహరి। అట

చెలగేని వాసంతవాసర నైఖరి
చెలియలార చూడరె ॥పల్లవి॥
వలరాజు బలములఁ జెలువుమీఱిన యీ
వనవీథుల విహారింతము రారె॥ ౧॥

చలువవెదచల్లు పొన్నలఁ బనసలఁ
జతుర నీవు చూడవే।
అలరుల తిలకము విలసిల్లె స్వస్తిక
హస్త నీవు చూడవె।
కులుకుచు నారంగక్రముకములను బద్మ
కోశస్తని చూడవే।
పలుమాఱు తెలగ రాజిల్లుచున్నదల
పద్మవదన, చూడవే॥ ౨॥

సరసను మోదుగు సొగసైయున్నది యర్థ
చంద్రఫాల. చూడవే।
పరువపు నిమ్మలు ఫలముల వెలసేని
భ్రమరవేణి, చూడవె లేవె॥ ౩॥

చక్కనిమామిడి మెఱసేని రతిపతి
చలపతాక, చూడవే!
అక్కజముగ ఫలియించేని రేగులు
హంసయాన చూడవే లేవె॥ ౪॥

సంతసిల్లుచును ఖర్జూరప్రియాదులఁ జంద్రరేఖచూడవే।
పంతునగల ముద్దుగులుగు నామని యేల
పదము లభినయింపనె లేవె॥ స॥

సూ. వ. ... ... ...

లీలా: వ. ... ... ...

క. దొనలనఁ దనరెన్ మరునికి
వనమునఁ గంకేళి పొగడ వావిలి తిలకం
బును పొన్న మావి కోవియుఁ
గనకముఁ జేంకణము గోఁగు గనుఁగొనరమ్మా.

దరువు॥ గానరసిక లసమాన ప్రియంగు ప్రి
సూనములను దేవే మానస మలర।
కలికిచూపులు గ్రాల జలరుహాలోచన
తిలక సుమంబులు తేవే వింతగ।
సారస సురభిళ నిశ్వాస నాస, సింధు
వార సుమంబుల వారిగఁ దేవే।
ముసిముసి నగవుల మోహనాంగి, నీవు
పొసఁగిన సురపొన్నపూవులఁ దేవే।
కలిత లతాభుజ, కమ్మని వలపులు
విలసిలు గోరఁట విరులను దేవె।
పొంకముగా నవపంకజ చరణరో

కంకేళి యలరుల కానుక తేవే।
ఇంపు సొంపులుఁగల యిందువదన, నీవు
సంపంగి వనలను సరగునఁ దేవే।
నారీశిరోమణి, కీరవాణి, కర్ణి
కారలతాంతముః గరిమను దేవే।
మా సరములకై మధు మధురాధర.
కేసర సుమనో రాసులఁ దేరే।
సరసిజపాణిరో సరసము లాడుచుఁ
దమణ రసాల మంజరులను దేవే।

దరువు॥ వనలతలతో సహకారములు వధూ
వరులన శోభిల్లెనమ్మా।
జనమతమగు X X X X X
X X X X చలికను నెలకొని కొమ్మా॥ ౧॥
సొలసిన తుమ్మెద చాలను కంకణ
సూత్రముఃలను ధరియించి।
బలిసిన యభినవ మంజరు లనియెడు
భాసికములు వహియించి।
వలపులు గుప్పెడు పుప్పొడి పేరిటి
నలుగుల నిడుకొని శ్రీల।
నలరుచు- గేసర మంత్రాక్షత రుచు
లొందల విలసిలఁజాల।
గురువగు సరసపుటాకుని యొజ్జలః
గోర్కులు కడుఁ జిగిరింప।

168

## య క్ష గా న ము

......... కీరదంపతులకు
......... దానములను జేయింప।
పరభృతయువతులు చెలియలగములై
పాటలు నుడువఁ జెలంగి।
అరవిరి తేనియల నెడి వసంతము
లాడుకొనుచు నుప్పొంగి।

లీలావతి యేమనుచున్నది:-

దరువు॥ తగిన ప్రాణేశుఁడు లేని తరుణుల జన్మమేల నే।
పొగడొందు రమణునిఁగూర్చు పొలఁతులు గలుగ
వద్దఁటే॥ ౧॥
పన్నీటి పూవువంటిది భామినుల జవ్వనము - కాఁగా
వన్నెవాసి నించు తేఁటివంటి విభుఁడు వద్దఁటే॥ ౨॥
ఎలమినే గోరినకోర్కె యెన్నఁడు ఫలియించునే। దైవ
బలముగలిగినఁ దానే ఫలియింపక పోవునఁటే॥ 3॥

చెలికత్తె వచనం:-

క॥ చిగురాకుబోణి నీకున్
దగిన మనోహరుఁడు గౌరి దయచేఁ గలుగున్।
నగులాటగాదె యమ్మా
మగువా శకునములు చూడుమా మనకిచటన్॥

దరువు॥ రావయ్యా రావయ్యా
వలపల దక్షిణ గాలి పలికెనే కొమ్మా॥
చెలియ పెండ్లి నీకుఁ జేకూరునమ్మా॥
పలుమారులు పైడికంటి బాషించెనమ్మా
పాలంతి, మహారాజు నీకుఁ బురుషుఁడౌనమ్మా॥
తెమలి యిల్లిందబూచి తిరుగాడె నమ్మా॥
రమణి, యెవ్వరైన నిందురావలెనమ్మా॥

క. బాగై మధురస మధురం
బై గారవమగుచు నొక్కయాశీర్వచనం
బో గజ గామినులారా
యోగిని యోగములఁ దెలుపుచున్నది వినరే॥

చ. ఇఁక నొకసందియంబు వలదిప్పుడె నీకు శుభంబు
చేకురున్
వికచసరోరుహాక్షి, ముడివేయనె నీవసనాంచలంబునన్
ప్రకటిత భాగ్యశాలి జనపాలకమౌళి నినున్ వరించునో
శకునము తల్లిదండ్రిగద చంద్రనిభానన, యెల్లవారికిన్.

(యోగిని ప్రవేశం):

దరువు॥ వెండిరేకు పెండికుంచె విభూతిరేఖ ధరించి
వెండిబెత్తము చేనుంచి వెడలె యోగిని రాణించి॥

లీలావతి వాక్యం :

కరుణించి నను జూడవమ్మా రెండు
కరముల మ్రొక్కెదనమ్మా!
అరుదైన నెనరుంపుమమ్మా -
నాయభిమత మీడేర్పవమ్మా!

యోగిని వాక్యం :

శ్లో॥ చక్షుర్మహోస్తు వసుధావలయే ప్రజానాం
సాఫల్య సారనిధిరస్తు నృపప్రతిజ్ఞా
కీర్తిర్మహాస్తు శరదిందు కళాభిరామా
కల్యాణమస్తు తవకీర్తిసుధాంశుకన్యే॥

ద్వి॥ నెలఁతరో వినవమ్మ నీతండ్రి నన్ను
బిలిపించి మది బహుప్రీతి రెట్టింపఁ
బలికెను మేదినీపాలురలోన
నలరార నన్నిట నమరినవాని
ఘనమైనవానిఁ జక్కనివాని నీకు
ననురూప వల్లభు నరసిరమ్మనుచుఁ
గావున నేఁబోయి కనుఁగొన్న నృపుల
వేవేగ దెలిపెద వివరించి వినుము.

జంపె. కోకిల కూజితము :

అంగ వంగ కళింగ నృపాలుర
నంగన, కనుఁగొంటినే - నేను

బంగాళ నేపాళ పాంచాలరాజుల
భామరో కనుఁగొంటినే॥ ౧॥

లాట మరాట విరాటాధిపతులను
లలనరో కనుఁగొంటినే
భోఁటి, మగధ సింధు భూపాల మణులను
పొందుగఁ గనుఁ గొంటినే॥ ౨॥

మాళవ ఘూర్జర కాశ్మీర నృపతుల
మానిని, కనుఁగొంటినే
గౌళ కుంతలావంతి మహేశులఁ
గలికిరో కనుఁగొంటినే॥ ౩॥

కేరళ సౌవీర పాండ్యావనీంద్రులఁ
గీరవాణి, కంటినే।
ఈరీతిఁగా బహుదేశాధిపతులను
ఇంతి, నేఁగనుఁగొంటినే॥ ౪॥

కులజులు సంగర విజయులు వీరల
గుణములఁ గొనియాడను।
నలినజ పన్నగరాజులైనఁగాని
నలినాక్షిరో చాలరే॥ ౫॥

ఈమహీపతులలో నెవ్వరుగావలె
నించుక తెల్పవమ్మా।
ఆమహీవరుని నీ కాత్మేశుఁజేసెద
నామంత్రి మహిమమున।

ప్రజ్ఞాన ద్విపద॥

సకలంబుఁ దెలిసినజాణవు నీవు
ప్రకటించి యారీతిఁ బలుకంగఁ దగునె।
ఈచంద్రబింబాస్య ఓనీలవేణి
ఓచకోరేక్షణ ఓశుకవాణి
ఓమధురాధర ఓచారుహాస
ఓమదగజయాన ఓలతకూన
ఓవరవర్ణిని ఓగుణవతికి
నీవుచెప్పినయట్టి నృపతులఁ జూడు
ధారుణీరమణుచెంతకు వచ్చి పోవు
వారి నెఱుంగదే వనజాయతాక్షి.
వరగుణసంపత్తి వర్ణించినపుడె
మరుఁడు క్రూరుండని మరుఁగు పెట్టితివా !
నీవు చెప్పకయున్న నీముఖాంభోజ
పావనశ్రీలు చెప్పకయున్నె మాకు !

దరువు॥ ఇంతిరో వాఁడెవ్వఁడమ్మా తెలుపవేకొమ్మా।
కలకంఠి కంఠముఁ గైసేయు నవమైత్రి।
ఈపద్మినికి మోదమెనయింప వచ్చెను॥ ౧॥
అనుదిన మీశ్యామ నాదరించు మహారాజే
చెలఁగి యీలతకూనఁ జేపట్టఁ గల్పకమై।

RG

# లీలావతీ కల్యాణము

తే. గీ. విబుధు లభినుతి గావించు వృద్ధి వృద్ధి
యెలమిఁ దనవారి నలరించు బుద్ధి బుద్ధి
శివునిదయ నవధరించిన సిద్ధి సిద్ధి
భువిఁ బరేంగిత మెఱఁగెడి బుద్ధి బుద్ధి

క. కడువేడుక లీలావతి
యెడదఁకు నెచ్చెలుల చెవుల కెంతయుధృతి. నా
నుడువులకు గారవం బిలఁ
బొడమఁగ నారాజు సుగుణములు వర్ణింతున్।

ద్విపద. సారనీరాధార సహ్యజాతీర
సారణీ సతుషార సలిలసంచార
చారుతరావాల సఫలజంబీర
నారికేళ రసాల నారంగసాల
కదళీ ద్రుమాక్రీడ ఘనతరక్రీడ
మదభరాను క్రీడమానచిక్రీడ
కిలకిలోచారంబు. కిన్నర కేర
కలకంఠ కలరవ కలకలాంచితము
వేదవాదారంభ విబుధ విశ్రంభ
రాదిత్య రచిత యూపాభిశోభితము
కబళిత కాశ్మీరఖండమై మఱియుఁ
బ్రబలాగ్రహార శోభావహంబగుచుఁ

చోళదేశంబు వసుంధరా సతిని
చోళదేశంబన శోభిల్లు; నచటి
దేవాలయంబులుఁ దీర్థరాజములు
సేవించితిమి వారిఁ జెప్పెదనమ్మ!

ద॥ ధన్యుండనైతిని ధారుణిని
మాన్యుండనైతిఁ గాదే మానవతి।
ప్రణవాకారునిఁ బ్రణతార్తిహరుని
బ్రణుతించితి బహుభంగులను।
ఫణినాయకభూషణుఁ గుంభేశ్వరు
గణనాతీతునిఁ గనుఁగొంటి॥
మాయారహితను మదనార్జునవతిఁ
బాయక పొగడితి భక్తిఁగని।
మాయూరేశ్వరు మనసిజసంహరు
వేయువితంబుల వినుతించి॥
శ్రీవాంఛేశ్వరు శ్వేతవనేశ్వరు
వావిరి ఛాయా వనవిభుని।
నావైద్యేశ్వరు నమృతఘటేశ్వరు
సేవించితిఁ గడుఁ జిత్రముగ॥
వేదవేద్యమగు వేదామృతమున
మోదింపుచు జలములనాడి।
వేదనాయికా వేదవనేశుల

పాదాంబుజముల భజియించి
దీటులేని యల దేవతీర్థమున
గాటపుధృతి జలకములాడి
హాటకేశ్వరుని నచరేశ్వరునల
పాటలేశ్వరునిఁ బ్రార్థించి॥
వాగీశ్వరనుతు వల్మీకేశ్వరు
గోగజవదనులఁ గొనియాడి।
బాగుగ శహభూపాలుఁడు గొలిచిన
త్యాగనాయకుని దర్శించి॥
కడపదాఁటి యెఱుఁగని యిల్లాలికి
నొడయఁడైన సర్వోన్నతుని...।
విడువక కాంచన విపినంబునఁ దన
యడుగుల నిడు శ్రీహరిఁగొల్చి॥

ద॥ పరిఘజలంబుల తేటల విష్ణుపదభాగ మొరసినకోటల
సురసురభినిబోలు పేటల తంజ-పురము రంజిలుఁ
బూవుఁదోటల ॥౧॥
కడునన్నెజలపూఁతగోడలసహ-కారాదితరువులనీడల
పొడవైన బంగారు మేడలఁదంజ-పురము
శోభిలు వాడవాడల ॥౨॥
కరిరథతురగశతంబులు మేటి-బిరుదు మాస్టీల
పంతంబులు
మురజాదిఘనరసితంబులు తంజ-పురమున నపరి
మితంబులు ॥3॥

సరససోమరసలిట్టులు తొంటి-చదువులకు నునికిపట్టులు
పరమార్థముల కెల్లగుట్టులు-తంజపురిని నుండెడి
జన్నిగట్టులు ॥౪॥
అకులకు వెన్నినిధీకులు దేహీ-యనిన నొసఁగు
నుదారులు।
శరనిధిరాజగభీరులు తంజ-పురి నుండు రాజ
కుమారులు ॥౫॥
గరిమను గోటానుకోటులు చేతఁ-గలిగి బేరములాడు
సూటులు।
నరవాహనునికంటె మేటులు తంజ-పురి నసియించు
కిరాటులు ॥౬॥
ధరణితలంబున మాద్రులు లేని-వరనవధాన్య
మహామాద్రులు।
మెఱయించు హాల బలభద్రులు తంజ-పురమున నెల
కొన్న శూద్రులు ॥౭॥
మెఱపులనగు మేనికాంతులు క్రాలు-తరుణీజనుల
మేలుబంతులు
మరునికిఁ బట్టుపుదంతులు తంజ-పురినున్న భోగపు
టింతులు।

క॥ అదికలదని యిది లేదని
వెదకఁగవలదచట బ్రహ్మ విష్ణుపురంధ్రీ
సదనం బాపుర రత్నము
భిదురాయుధశాలి ప్రోలి పినతల్లిసుమీ॥

క॥ కోవెలకు జనఁగ నడుమను
దేవుఁడు ప్రత్యక్షమైన తెఱఁగున నపుడా
భూవరుఁడు సారివెడలెను
వావిరి వినవమ్మ సాటి వైఖరులెల్లన్

దరువు–సారివెడలె నీదారి–శరభోజిశౌరి

శత్రుభ్రమదేభ కేసరి।
జోకలుగల తేజులపై నెక్కిన
మేకరా కుమారకులు
మూఁకలు గొలువఁగఁ జేకొని కత్తులు–పీకను నడునఁగ
లోకులు పొగడఁగ ॥౧॥

ధీరులు సంగర వీరులు రిపుదు
ర్వారపరాక్రమ సారవిహారులు।
బారుదీరి తమవారల తోడను
జేరి సలాములు చేయుచునుండగ ౨॥

గరిమను గంటలు ఘణిలు ఘణిల్లని
మొరయఁగ గజములు ముందఱఁ గదలఁగ
హరిహయహరులను హసియింపుచువర
తురగము లటునిటు దుముకుచు నుఱుకఁగ ॥3॥

సొగసగు వెన్నెల సురటుల బంతులు
బిరుదులు గలిగిన బిగువుసిడంబులు।
అగణితరుచిగల వగవగ గొడుగులు
పగలేలెడి రాయని ప్రభలణఁపఁగ ॥౪॥

అలరెడు శితహేతుల తళతళలను
విలసిల్లు తుపాకులు ఫెళఫెళలను।
నలుగడలను దళముల బెళబెళలును
పలుమఱు రిపులకు భయమొనరింపఁగ ।౫॥
తరువడి భేరుల భాంకారంబులు
సరసధనుర్గుణ ఝుంకారంబులు
నురుబల సుభటుల హుంకారంబులు
ధరణీగగనోదరములు నిండఁగ ॥౬॥

మంజరి॥ ఈరీతిగ ధరణీశుఁడు వెడలిన
సారివార్త తనచారులచే విని
వెఱచియు వెఱవని వితమున విమతులు
గఁటికల తమతమ కులగతులెన్నుచు
విచికిత్సలు బహువిధములఁ దోఁచఁగ
సచివులఁగూడి విచారము సేయుచు
నవనవ లేటికి సమయము, మంత్రము,
భువిలో వర్షము పురుషులభాగ్యము
రాచకార్యములు, రమణులచిత్తము,
యోచనసేయఁగ నొకరికిశక్యమె
ఎవ్వరిగ్రహగతు లెటువలె నున్నవొ
యివ్వసుధాధిపుఁడే తన్మాత్రుఁడె॥
అదిగో కనుఁగొనుఁ డన్నియు నేటికి

చదలంటెను నృపసైన్యపరాగము
నానాముఖముల నాసీరధ్వని
వీనులకెల్లను విన వెగటయ్యెను
పిసిడితనంబులు పెట్టక నెమ్మదిఁ
బసిఁడి యొసంగుచు బ్రతుకుట మంచిది
కాదని ఖడ్గము గైకొని రణమున
వాదాడుచు నిలఁబడిన విరోధుల
పక్కలుఁ బిక్కలు బరువులు కురువులు
ముక్కులు చెక్కులు మూఁపులు వీఁపులు
కరములు శిరములు కాళ్ళులు వ్రేళ్ళులు
నురములు నరములు నొమ్ములు నెమ్ములు
తునియలు సేయక తొలఁగరు సుభటులు
వనధిగభీరుల వార్యులు వారల
నెదిరింపఁగ నిఁక నెవ్వని శక్యము
పదఁడు పదండని పలికిరి కొందఱు
తరుణుల మఱుఁగున దాఁగిరి కొందఱు
దురుసుగ నడవులఁ దూఱిరి కొందఱు
నెట్టన పుట్టల నిలిచిరి కొందఱు
గట్టిగ ద్రుణముల గరచిరి కొందఱు
కరముల నుచితపుఁ గాన్కలఁ గైకొని
శరణని కొందఱు జాఁగిలి మ్రొక్కిరి
అదిగని చిఱునవ్వులరఁగ వారల
మది ముదమొదవఁగ మన్ననసేయుచు

విజయా రమాపరివృతుఁడై నగరికి
విజయము సేయఁగ వేడుకఁ బౌరులు
ఎక్కడఁ జూచిన నిల యీనినగతిఁ
బిక్కటిల్లి జయపెట్టుచుఁ జూడఁగ
జెలువలు ముత్తైపు సేసలుచల్లుచు
నలరఁగఁ గపురపు హారతులెత్తఁగ,
వారికి ధన మవ్వారిగ నిచ్చుచు
భూరమణుఁడు శరభోజి నృపాలుఁడు
తన నగరికిఁజని తఱచుగ విభవము
లొనరఁగఁ గొలువున నుండెడు వేళను

ఉ. వారణగండదాన జలవాసిత మన్యనృప ప్రధాన గం
భీర, ముదార వీరభట భీషణభాషణ పోషితంబు నె
వ్వారికి దుస్తరంబు జవవల్లభువాఁకిలిఁ జేరఁబోయి నా
పేరెఱిఁగించి తంత్రములు పెట్టి ప్రయత్నకృతప్రవేశనై
ర్వపురాణాగరుశాస్త్రంబుల సంశయములు జనియింప
పూర్వపక్షసిద్ధాంతము సేయుచు బుధులొకదెస వాదింప

సూ. వ. కనుఁగొంటిని జదురున నృపుని

క. కనుఁగొంటి నన్నమాత్రినె
వనజాక్షికి లేఁతనవ్వు వాతెఱ నిండెన్
పెనఁగొన్న ప్రేమభరమునఁ
దనులత వర్షాకదంబ తరులత యయ్యెన్

శ్లో॥ కాంతాభిదానశ్రవణం స్వకీయ
కల్యాణ సల్లాపకథాశ్రుతిశ్చ
కన్యామణీనాం వరలోలుపానాం
అన్యాదృశః ప్రేమరసైకహేతుః

ద. కనుఁగొంటిని జదురున నృపుని
జననుత శరభోజి క్ష్మాధిపుని
కవు లొకవంకను గల్పన లొనరిచి
గవితలు వర్ణింప
నవరాగావళి పాయకగాయక
నాయకు లొగి వినిపింప॥ ౨॥

హిత మంత్రి పురోహితులొక దిక్కున
హితకార్యము లూహింప।
ప్రీతిగా భారతరామాయణములు
పౌరాణికులు పఠింప॥ ౩॥

ధరణీపతులంపిన హేజీబులు
తమ మనవికి దఱిఁజూడ।
పరభీకర ! మకరంద బిరుద యని
పాఠకతతి కొనియాడ॥ ౪॥

కరములు మోడ్చి దొరాదొరలందఱు
కనికొల్వఁగ నొకచాయ।
వరుసగ నిలుఁడు నిలుండని కటికపు
వాఁడు బరాబరి సేయ॥ ౫॥

శరణాగతులగు విమతనృపాలురు
సాష్టాంగము లొనరింప।
సరసను నవ్వుచు భటులు వజీరులు
సల్లాములు గావింప ॥౬॥

వేలు వేలు నుత్తమ తురగంబులు
వేడములిడ నొక దండ।
బోరన ఘనశుభ వాద్య రవంబులు
భూనభోంతరము నిండ ॥౭॥

కరమున బంగరుగొలుసులు గైకొని
గజరాజులు రాజిల్ల।
కులుకగట నడగొండలచందంబున
బిరుదు జెట్లు శోభిల్ల ॥౮॥

వారణకుంభ సమాన కుచోపరి
హార పరంపరతోడ।
ఆరంభాదులనైనను చుక్కను
వారవధూమణులాడ ॥౯॥

చెలివాక్యం :—

క॥ ఈతీరుగ బహుమతి గని
భూతలవల్లభుని సుగుణములు దలంచుచు నా
చేతోజలజం బలరఁగ
నాతీ, వచ్చితిని బెండ్లి నడపులతోడన్।

ద॥ హరునుకి మణిసరము లలరించితివేమో-కాఁగా
దొరల శిఖామణి నీకుఁ బెనిమిటాయెనమ్మ ॥౧॥
అరవిందముల శంకరు నర్చించితివేమో-కాఁగా
అరవిందదళాక్షుఁడు నీపురుషుఁ డాయెనమ్మా ॥౨॥
శివునిఁ బైఁడిపూలఁ బూజచేసితివేమో-కాఁగా
రవినిభ తేజుఁడు నీకే రమణుఁడాయెనమ్మా ॥3॥
హరిశరుని దేనెపాల నభిషిక్తుఁజేసితివేమో-కాఁగా
సరసాగ్రిణి నీకుఁ బ్రాణసఖుఁ డాయెనమ్మ ॥౪॥
తరుణి, భవునిఁగూర్చి యెంత తపముచేసితివో-కాఁగ
శరభోజిశౌరి నీకే సదయుఁడాయెనమ్మ ॥౫॥

ద్వి॥ వినవమ్మ యమ్మహీవిభు మహత్వంబు
వనజసంభవుఁడైన వర్ణింపఁజాలఁ
డినుని తేజంబు మహేంద్రు వైభవము
ధనదుని త్యాగంబు ధరణిస్థైర్యము
వనధిగాంభీర్యంబు వహ్నికోపంబు
మనసిజురూపంబు మనురాజు నీతి
హరివిక్రమంబు హిమాద్రిధైర్యంబు
శరజన్ముమగఁటిమి చంద్రుని చలువ
పవమానుబలము గీష్పతిబుద్ధియనఁగ
భువిలోన వేర్వేఱ పొలుపొందుచుండు
ఈ మహాసుగుణంబు లేకమై యెపుడు
నామహీపాలకునందు వసించు

అతఁడు సామాన్యుండె యాత్మనూహింప
నతిసత్యవాది దయాసముద్రుండు.
శివుని నెమ్మదిలోనఁ జింతించువాఁడు
కవులకు ముంగిటి కల్పభూజంబు.
మెచ్చ నేర్చినవాఁడు మేల్మికొండాడి-
యిచ్చినా బహుమాన మేనుఁగుపాడీ
రసికావతంసుండు రాజన్యతిలకుఁ
డసమాన సకలశాస్త్రార్థ కోవిదుఁడు
భోసలాన్వయ సుధాంభోధిచంద్రుండు
భాసిల్లు నేకభూపాలనందనుఁడు
ఘనుఁడు దీపాంబికాగర్భసంభవుఁడు
జనమనోహారి శ్రీశరభోజశౌరి
ఆమహారాజు నీకాత్మేశుఁడయ్యె
నీ మహిమంబు వర్ణింప నాతరమె !

క. తరుణీమణుల ధరించిన
హరిహరపద్మజులరీతి నతఁడెన్నఁటి కీ
విరిబోఁడి నేలునోయని
యరుదుగ మదిలోనఁ గుతుకమయ్యెడు మాకున్।

దరువు॥ ముగుదలనెద దేహమున జిహ్వానిడిన
ముమ్మూర్తుల నెంచఁబోనె!
పొగడొందు నీమీఁది పువ్వుబోణుల మేనఁ
బూనిన శరభోజేంద్రుని నే మెచ్చుదుగాని।

వసుస భాగ్యలక్ష్మి యని వదనంబున వలకేలదానలక్ష్మి।
విరివిగ భుజమున వరలక్ష్మి యనిఁబూని
వెలయుభోసలవంశజుని నే మెచ్చుదుగాని ॥౧॥
గారవమున మదినిఁ గరుణాలక్ష్మి యని జెలికత్తెను
శౌర్యలక్ష్మి।
కోరికీర్తిలక్ష్మి యని గుణశీలముల నుంచుకొన్న
దాతలారాయని
నే మెచ్చుదుఁగాని ॥౨॥
సకలాంగములమించు సౌమ్యలక్ష్మి యని సత్యసరణి
సామ్రాజ్యలక్ష్మి
ప్రకటముగానుంచి పాలించు శరభోజి-పార్థివ
పురందరునే మెచ్చుదులేగాని।

ద॥ ఏలే యనుమానమేలే యీ నీచింత లేవే
నట్టివిచారమేలే చెలియాలే॥
బాగాయె శరభోజిశౌరి ప్రాణేశుఁడగుటకు నీకు
యోగములుండమరుని యోగములుండ। చెలి ॥౧॥

ఏపున భూవరుని మోహింపఁజేయ నీకు బెళుకు
చూపులుండఁగ మారుని తూపులుండఁగ ॥౨॥

భూపాలుని ప్రేమ నీవైపు పుట్టింపనేర్చు నీ విద్యా
రూపములుండఁగ మారుపరితాపములుండఁగ ॥3॥

మేటిమహారాజు నీతో మెలఁగించుటకు నీముద్దు
మాటలుండఁగ మరునిపూఁట లుండఁగ ॥౪॥
చెలువుండు నిన్నేలుటకుఁ జెలియ నీ తొల్లిటినోము
ఫలములుండగ మరుని బలములుండఁగ ॥౫॥

గీ. యువతి, యిరునాల్గురమలలో నవమ రమగ
ధవుని కవుఁగిటనుందువు తలిరుఁబోఁడి
సవతులని వారు భువిలోని సవతులఁట వె
కూడి యొకయెడ మెలఁగుట గుఱుతుగాదె।

ఉ॥ అందముఁ జందముంగలిగి నట్టి మెఱుంగుమిటారిగుబ్బ లాం
డ్రెందఱుగల్గియున్న ధరణీశుఁడు నీకయి మేలువాఁడు పూ
ర్ణేందునిభాస్యయాహృదయమే నే యెఱుంగుదు భాగ్యరాశివై
యుందువు చింత లేమిటికి యోగినిమాటకుఁ దప్పుగల్గునే!

కన్యక :-

క. ఓ యమ్మ, నీవు చేసిన
యీ యుపకృతి మరువనేర్తునే మదిలోనన్
పాయని భక్తిఘటిల్లన
మోయని నీపాదములకు మ్రొక్కెదనమ్మా!

చెలికత్తెలు :-

ద్వి. చంద్రాన్వయుఁడు కీర్తిచంద్రభూవిభుఁడు
చంద్రశేఖరుని పూజలుచేసి కన్న

యీనీలకుంతల నీహరిణాక్షి
నీ నీరజానన నీవిద్రుమోష్ఠి
నీకంబుకంధర నీలతాబాహ
నీకుట్మలస్తని నీనతనాభి
నీసైకతశ్రోణి నీకరభోరు
నీసరోరుహపాణి నీగుణవతిని
జనమాననీయాభిజనశిఖామణికి
అనవద్య సకలవిద్యాప్రవీణునకు
జరిరాజకులదుస్సహప్రతాపునకుఁ
బరమధార్మికలోకపద విహారునకు
నౌదార్యనిధికి మహాభాగ్యశాలి
కాదరాయత్త చిత్తారవిందునకు
విశ్వవిశ్వంభరా విద్యోతమాన
శాశ్వతకీర్తికి సార్వభౌమునకు
సంచితంబుగ నిత్తునని నిశ్చయించెఁ
బాంచాలజనకుఁడు ప్రతిన సల్పి
యాప్రతిజ్ఞాంబుధి నతఁడు తరించు
నీప్రసాదంబను నెఱనావగలుగ

మ. మనుఁడన్నన్ మఘుఁడన్నఁ జంద్రుఁడనినన్
మారోన్మనముగానుండు నీ
యరవిందానన; దీనికిన్మనసురా నాత్మేశ్వరుం దెచ్చిమా

కొఱఁతల్ తీర్చితివింక మీఁద మదనక్రూరుండు
కోదండ మే
మఱఁడో యమ్మ శుభస్యశీఘ్రమని లెమ్మా పెండ్లి
సేయింపుమా

యోగిని :-

క. జనపతికే శుభవార్తలు
వినిపించెద నతని శరభవిభు చెంతకుఁ దో
డ్కొని చని ముహూర్తమిడుకొని
వనితా పెండ్లికినిబిలువ వచ్చెదనమ్మా।

లీలావతి :-

ద. ఎన్నఁడుఁ గటకట యీావగలెఱుఁగనె నెచ్చెలులారా।
ఉన్నట్లే ఝల్లని నాయుల్లము గరగేని ॥ప॥
నడచెదనంటే నొక రెండడుగులు నిలనిడ నీయదు నా
యొడలను ఝుమ్మని పులకలుపొడమెనె జెలులారా॥
గడగడ నాయంగంబులు వడఁకుచున్నవి చెమట
జడివానల నాపయ్యెద తడిసెనే చెలులార॥
భారంబాయెను హారము పలుమఱు నలఁదెడు చందన
సారము నాపైకేమో సయించదు చెలులారా॥
పేరిడి నేఁబెంచిన యలకీరము నన్నమ్మాయని
యూరకపిలిచిన వెగటైయున్నదె చెలులారా॥
పనసనౌ వ్రేలుంగరములు వలయములాయెను జేతికి

పరువడిఁగంటికి నిద్దురపట్టదె చెలులారా॥
కరములలోపలఁ బన్నీ రెత్తినఁ గళవళిఁ బొంగఁగ
సాఁగెను।
మురువుగ యోగిని చెప్పిన మొదలుగఁ జెలులారా॥

చెలులు :-

ఏమో తెలియ

ద. వినవె గురువులనుమించిన శిష్యుఁడాయె
వనజాక్షి యేమనవచ్చు నీమాయ
క్షీరాన్న ఫలములిడి చిలుక కేపొద్దు
సారసానన నేర్పెఁ దరువులన్నియును
తోరంపుఁబలుకులను దూలించి చెవిని
నోరెత్త నీదయీాకీరశాబంబు
కడఁగి బిసకబళంబు విడిహంసకెపుడు
నడలన్ని నేర్పె మన నలినాయతాక్షి
తొడరి యీనడల నెదఁబడఁ జేసెఁ జెలిని
అడుగెత్త నీదె యీహంసడింబకము
ఈపడఁతి జీవనములిచ్చి మామిడికి
చేపట్టి కుసుమించు చెలువంబు నేర్పె
ఆపూలచే నింతి నదలించి యెదుట
జూపట్టె నీబాల చూతభూజంబు॥

లీలావతి :-

చల్లనివాఁడని చంద్రునిఁజూచితినమ్మా-నే చెల్ల
వాఁడారని చిచ్చాయనే ముద్దుగుమ్మా ॥౧॥
మరుఁడెన్నటికి సూనశరుడని నమ్మితినమ్మా-వాని
శరములెల్ల వజ్రసారములే ముద్దుగుమ్మా ॥౨॥
అనిలాంకురము శ్రీమహారియనుచునుంటినమ్మా
అది తనువుసోఁకగానేఁ తాపమునించెనే కొమ్మ ॥3॥
చిలుకపలుకు ముద్దుగులుకుననియుంటినమ్మా-దాని
పలుకులు చెవులకు ములుకులాయె ముద్దుగుమ్మా।
ఆమని వలపులగీమని యుంటినోయమ్మా-దాని
గోములు విడువని గాములాయె ముద్దుగుమ్మ।

చెలికత్తెలు :-

ద. అదియేమి రాచకార్యముచేసెదవయ్యా-పంచ
బాణా-చాలు
పదువయిన తనవారిభావము దెలియవు పంచబాణ॥౧॥
చెలి కనుబొమలు నీ చేతిసింగిణులు ॥పంచ॥ అవి
తలఁచిచూడఁబోయినఁ దల్లిబిడ్డలుసుమ్మి ॥పంచ॥
నెలఁత కీల్జడయును నీవింటినారియు ॥పంచ॥ సొంపు
లలరార నెనరైన యక్క-చెల్లెలుసుమ్మి ॥పంచ॥
హరిణాక్షి మోము నీయనుఁగు నెచ్చెలికాఁడు
॥పంచ॥ లెస్స
యరసిచూడనవి యన్నదమ్ములుసుమ్మి ॥పంచ॥

నీరజేక్షణచూపు నీవాఁడితూపును ॥పంచ॥ చాల
కూరిమిగల తండ్రి కొడుకులనుమ్మీ ॥పంచ॥
దేహము తెలియక తిరుగులాడెద వింత ॥పంచ॥ మృదు
బాహకు లోను నీపరివారమంతయు ॥పంచ॥

ద. అకలకూటములీ పరిపూర్ణేందు ముఖికి
నరులాయెఁగదవె యోయమ్మలారా ॥౧॥
తలిరులగుములులీ కలకంఠకంఠి కెంతో
తలకులాయెఁగదవె యో తరుణులార ॥౨॥
ఆశుగములరాక యహిరాజవేణి మేని
కాశుగములయ్యెనే యతివలారా ॥3॥
మల్లెపూలీఘన ధమ్మిల్లకారని మంచి
మల్లెలాయెఁగదవే మగువలార ॥౪॥
అళులఝుంకారము లీ లలితచంపకనాస
కళులాయెఁగనవె యో చెలియలార ॥౫॥
ఎన్నఁడు లోకమున నిటువంటివింతలు
కన్నది విన్నదికాదె యోకాంతలార ॥౬॥

క. కులగురుడు యువతి జనులకు
నలినాంబకుఁ డతనిఁ బ్రార్థనముసేయింపన్
వలె మన లీలావతిచేఁ
దలమాకాకున్న మనుని శాపంబార్పన్॥

ద్వి. వినవె లీలావతి, విరహీనులైన
వనజాక్షులకు రాజు వలరాజుగాన
నతని విరోధించి యణుమాత్రమైన
బ్రతుకంగ శక్యంబె పధికాంగనలకుఁ
గావున నసితేక్షు కార్ముకప్రభుని
నీవు ప్రార్థింపుము నీ సఖులలర॥

లీలావతి :-

ద. ముచ్చటదీర్చుకల్పక భూజము ముందఱనుండ
గచ్చపొద గోడవేల నే-ఊహించిమీరే
మచ్చికంబులార తెలుపరే ॥౧॥
రాజిల్లు కిరీటపచ్చరతులు ఘటిల్లనుండఁగ
గాజుపూసగోడవ లేల నే-ఊహించి మీరే
రాజముఖులార- తెలుపరే ॥౨॥
పరఁగ గౌరీవల్లభుండు ప్రత్యక్షముగానుండఁగ
బెఱవేల్పుల గోడవలేల నే-ఊహించి మరే।
తరుణీమణులార తెలుపరే ॥3॥
రంజిల్లు సన్నిధి తానె రహినింటికి రానుండఁగ
నంజనముగోడవలేల నే-ఊహించి మీరే
కంజనయనలార తెలుపరే ॥౪॥

ఉ. నామది మెచ్చువల్లభుఁడు నవ్వలపించు లతాంత
బాణుఁడా
భూమిప పుంగవుండు శరభోజినృపాలుఁడతండు దక్ష-

మ, తాఁ-మితముల్ ఘటించుటకుఁ గాముని గీముని
వేడఁజాలనే।
తామరసాక్షి, మన్మథుని తామరసాక్షిగ నీకు
దెల్పెదఁ॥

బాలాభాగ్య :

ద॥ మకరకేతన నిన్నె నమ్మియున్నాను సుమ్మి
మనసిచ్చి మనవిచేకొమ్మి
సకలరాజమిత్రి నా సామి దయసేయుమి
సారెకు నీకు మ్రొక్కెద నెమ్మి
సరసా, ధర్మమును చేపట్టి-మెఱయునట్టి
జాణ, నన్నేఁ తురవలఁబట్టి
గుఱుతుగా వేఁడెత నేనిట్టి-మధురమైనట్టి
గుణమున మేటివి గాఁబట్టి
మలయుజ దగతో లకోరి (?)- సు మనోహరి
మానవభక్తి సలరారి

ద. ఎటులోర్చునోగద-యీ-బాలిక తానిక
కటకట మాపుని కాక ॥పల్లవి॥
గట్టిగ మన చెలి-పట్టిన పూవుల
పుట్టిన తేనెలసూటి।
ముట్టుకొనఁగ మూ-పెట్టకమున్నే
మిట్టిపడె నిదే తేటి ॥౧॥

కలికి కరములకు-గడియములగు బిస
ములఁ జంచూపుట ముంచ।
అలరఁగ నది చుఱు-కంటఁగ నేసిన
జలములఁబడె రాయంచ ॥౨॥
పరువముగల యీ-బాలవసించిన
పానుపుఁ జింగురులవ్రాలి।
కొత్తకెగదిగఁబడి-కూయుదుఁ దరువుల
దిరిగెడి పరభృతపాళి ॥3॥
వల్లనైన నీయాజ్ఞలఁగోరి-మించినవారి
వనవాసులఁ జేతువు మీాఱి
ధృతకువలయజయశాలి-నీవని హాళి.
నుతించు నెప్పుడు జనాళి
రతినాయక రసికమాళి-కొలిచెదబాళి
రహిఁ నిన్ను సంతోషాబ్ధిఁదేలి.

దరువు వెండిరేకు॥
పాయక మొ్రక్కెదనమ్మా పూల-పాన్పున
వసియింపవమ్మా।
పోయివచ్చిన సుద్దికొమ్మా మాకుఁ-బొందుగఁ
దెలుపుమోయమ్మా।

యోగిని :-
ద్వి. తరుణి, నీపెండ్లి వృత్తాంతమందుండి
తరలి నేబోయి మీాతండ్రికిఁ దెలుప
నతఁడు సంతోషించి యాపొద్దె మంత్రి

హిత బంధుజన పురోహితులతోఁ గూడ
నరుదేర హిజేబు లట మున్నె పోయి
శరభోజి భూపాలశౌరి కా వార్త
విన్నవింపగ మహీవిభుఁడు చెలంగి
మన్నించి వారలమనసు రంజిల్ల
సదయుఁడై తనబంధుజనులతోఁ గూడ
నెదురుగా వచ్చిరా యిద్దఱావేళ
నురువినయంబున నుపచారగతులఁ
బరిరంభముల సుఖప్రశ్నోత్తరముల
పరితుష్టిఁ గాంచిరి ప్రొక్పశ్చిమాబ్ధు
లొరసినగతిఁ బొంగె నుభయ సైన్యములు
అమరు నిమ్మహి వివాహము వివాదంబు
సములకనీ సామెత సరిదాఁకెనపుడు
శరభోజి నృపతి నీజనకుని వేడ్క
దొరయంగ నగరికి దోడ్కొనిపోయి
సభచేసి కూర్చున్న సమయంబునందు
శుభగాత్రి, మీయయ్య సుముహూర్తమునను
మరల మంత్రులచేత మాటలాడించి
సరగునఁ బెండ్లి నిశ్చయమున గావించి
నిన్ను దోడ్తెమ్మని నెనరు రెట్టింప
నన్నంచె భోసల నరనాథు నాజ్ఞ
భాసిల్ల సచివులా పట్టణంబెల్ల
కై సేయుమని ... ... ...

195
V. R. NARLA MEMORIAL LIBRARY
V.R NARLA D.P.R.I. Acc. No.

దరువు॥ ఎంతవింతలే తంజాపురిని
కనుక * * * * * *
కు - పశాంతి యరఁటిపండ్ల తారులే
నవరత్నాలఁ బొసఁగించిన పూలచేసులె - యె
ల నున్నపుఁలూతఁలే ।
జాళువానీటి కొత్తచిత్తరుల వ్రాఁతలే ।
ఈజారముల * * * *
ఘనదేశ దేశాలనుంచి * * *
కొంటవచ్చు నులుపమూట - సములుగూడి
జంటగ గుణి * *
యెందుఁజూచిన ॥౧॥
తెప్ప తెప్పలుగఁ జూడ నొప్పు భోజనసామాగ్రి
తెప్పించి * *
మనుంచి - తప్పక వచ్చు సామంతులే
యెందుఁజూచిన ॥౨॥
చందనకస్తూరి * *
సందుగొందులసంగి . , . మేళమే।
బంధుజనుల విందుక పెట్ట డెన్నబా........
లీలలె - రాజులుండ శృంగారించిన పటశాలలే
అర్చించినట్టి బౌరులనఁ బౌరబాలనె-యెందుజూ ॥౧॥

క. తలచిన తలంపువలెనే
ఫలియించుట దుస్తరంబు బ్రహ్మకునైనన్

దొలుతటి పూజాఫలమునఁ
జెలువా నీకోర్కె నేఁడు చేకూరెఁగదే॥

ద. రావే జాగేలనే నీవో వనితరో
పెండ్లి యొసగూర్చి వచ్చితి।
చలువ గొజ్జఁగినీట జలకములాడవె
తళుకుఁ బూలచీర ధరియింపవే।
వలరాజు కలశమువంటి చందోయిని
తులలేని కంచెల తొడిగికోవె లేవె।
కలువరేకులవంటి కన్నుల సొగసుగఁ
దెలి కాటుక లేక దీర్చుకోవె।
మలయజసారము మైనిండ నలఁదవె
తిలకము నుదుటను దిద్దుకోలేవె॥
పంజులకమ్మట పాపట బొట్టప
రంజికడెము లుంగరములజోళ్ళు
మంజీరములు హూరు ముంజిసరమ్ములు
కంజవిలోచన కైసేసికో లేవె
చుట్టు కైదువుజోదు పట్టినశంఖము
బెట్టు సిగ్గున వెలవెలఁబోవఁగ
గట్టిగ గళమునఁ గలికి చిన్నిబొట్టు
కట్టించుకొందువుగాని యోభామిని॥

ద. ఏమే యీ చోద్యము-ఓ చెలులారా
వేమాఱు శరభోజి విభునిఁ దలంచు నీ
కామిని కింతైనఁ గైసేయఁగూడదా॥
కలువ రేకులవంటి కన్నుల సోగఁగా
గాటుక దీర్చనీయవే।
తొలుతటి రైకను దొడిగెదనంటే
కులుకుగుబ్బలు రెండు గుత్తముగానీదే॥ ౧॥
జిగిమించు చెక్కుల మకరికా రేఖలఁ
జేయంటివ్రాయ నీయదే
అగరు గంధముపైన నలఁదదనంటే
పొగడైన నెమ్మేనఁ బూయనీయదే
గరిమను గిరిరాజ సుతశరభోజేంద్రుఁ
గలియు నీలలిత ధరించు
మెఱుఁగారుబంగారు మేలైనచేలము
పెరిమతో డుత నీవి బిగియనీయదే।

చ. వదలుచునుండు సోకముడి, వారకసిబ్బెపుగుబ్బలుబ్బపైఁ
బొదలు ప్రమోదబాష్పరసపూరము చెక్కులఁగ్రమ్మ
చెమ్మటల్,
మృదుపులకాంకురాంకముల మేను విరాజిల్ల, కూర్మి
గంబు న
మ్మదవతు లాత్మవల్లభుని మానసవీథిఁ దలంప నెచ్చెలీ।

దరువు॥ పడుచుదనము లేక విడువవే యమ్మ
పుడమి జనులు మెచ్చ నడుచుకోవమ్మ॥ ౧॥
ధవుని దైవముగాఁగఁ దలఁపవేయమ్మ
స్వతు లేమనుకొన్నఁ జెవి నిడకుమమ్మ॥ ౨॥
యత్తగారికి సేవ యతిభక్తితోడఁ
జిత్తము రంజిల్లఁ జేయవేయమ్మ॥ 3॥
పలుబాధ లోకరితో భావింపకమ్మ
తలిదండ్రుల నేపొద్దు తలఁచుకోవమ్మ।
సకియల పెద్దలమాట జవదాఁటకమ్మ
సకలానుచరులను సరిచూడవమ్మ॥
చెలువుఁడు నేరముచేసిన యేని
యెలనాగ మనసులో నిడుకొనకుమమ్మ।
కొదవలెంచుచు నీవుగొలిచిన జనులఁ
బదరి నొచ్చిననోటఁ బలుకకుమమ్మ
చన్న యత్తింటికి ఘనమైనకీర్తి
కన్నయింటికి వన్నె గలిగింపుమమ్మ।
బుద్ధిమంతురాలై పొగడొందు నీకు
బుద్ధి తెల్పేపాటి పొలఁతులెవరమ్మ॥

చ. వరసురభూజవల్లరికి వాసనగట్టుట, మించుదీఁగెకున్
మెఱుఁగడరించు టీమగునమిన్నకు నీవు హితోపదేశముల్
గఱపుట చాలుఁజాలునిఁకఁ గన్నెనుదోడ్కొనిరమ్ము నేఁటికీ
పరిణయకౌతుకంబు మనభాగ్యమునన్ గనఁగల్గె నచ్చెలీ।

200



దరువు॥ లీలావతి వెడలె బెండ్లికీ వేళ
పూసిన మేనికస్తూరివాసన లలరఁగ సు - వాసిను లిరుఁ
గడల
సేసలు చల్లుచు రాఁగ॥ ౧॥
వింతవింతలుగఁ బెండ్లికర్ంతలు గైకొని విప్ర -
కాంతలు సంతోషమునఁ జెంతలఁజేరినడువ॥ ౨॥
మించుమించుఁ దీఁగెయన నించువిల్తు శరమనఁ
జంచల విలోచనరాయంచ నడలతోడను॥ ౩॥

దరువు॥ రమణి, నిను బెండ్లాడు రమణుఁ డితఁడమ్మా
సుముహూర్తమున నితని, జూడ వేయమ్మ ౧॥
ధరణి జనులకుఁ దల్లి దండ్రియితఁడమ్మా
సరసుఁ డితఁ డింటింటిచందురుఁడే యమ్మ॥ ౨॥
కొలుచువారల కితఁడు కులదైవమమ్మా
కలిత శివభక్తి మార్కండేయుఁడమ్మా॥ ౩॥
వగలాఁడులకు నితఁడు వలరాయఁడమ్మా
పగరాజులకు నితఁడు ఫాలాక్షుఁడమ్మా॥ ౪॥
సకలబుధులకుఁ బారిజాతమితడమ్మా
మకరంద బిరుదాంక మహితుఁడితడమ్మా॥ ౫॥
నిఖిలపేదసాదులకు నిక్షేపమమ్మా
శరణాగత త్రాణ చతురుఁ డితఁడమ్మా ౬॥
తిరముగా భూలోక దేవేంద్రుఁడమ్మా।
శరభోజిభూపాలశౌరి యతఁడమ్మా। ౭॥

దరువు॥ ఈమనుజేంద్రుని ముంగల మనసతి యెటువలెఁ
దోచెనేభామ-సామజవరదుని యెదుటను లక్ష్మి -
సతివలెఁ దోచెనే లేమా
ఈచెలిచూపులు పతిపదములపై
నెటువలె బొలిచెనె కొమ్మా
పూచినకమ్మల వాలినతేటుల
పోలుపున నున్నవె యమ్మా।
వల్లభుతనురుచిగను చెలిచూపెటు
వలె నున్నది జవరాల॥
వెల్లున కెమరెక్కిన మీనమువలె
విలసిల్లెనె యోబాల॥
కన్నియచూపుల నలరినవిభుని మొ
గంబెటులున్నవె బోటీ
వెన్నెలపులుఁగులఁ జెన్నగు శశివలె
నున్నది గదవే బోటి
వరదృష్టులు చెలి వాల్చూపులు నెటు
వలె నున్నవె లతికూన
గురుతరంగా యమునోర్ములు పెనఁ
గొనునట్లున్నవె చాన।
పూవుబోడి, యీశరభోజేంద్రుడు
పున్నమచందురుఁ డమ్మా
కావున మన లీలావతి కూరిమి
కడలి పొంగెనె కొమ్మా।

దరువు॥ సతి జవ్వనము నీకు సఖుఁడాయెనోయి
చతుర సద్గుణాహార శరభోజిధీర।
తెలిసి దేవర మెచ్చ - చెలి యెదలోనున్న
యులకుచ విధానము వెలిదీసెనోయి
చెలువుఁడా యికమీఁదఁ జేకొని నానాటఁ
బొలుచు నెలల వృద్ధిఁ బొందింపుమోయి। ౨॥
తరుణి నెమ్మోమాయి తామరయింటిలోనున్న
మెఱయు శ్రీల నన్నిటి మెఱయించెనోయి ౩॥
దటి నీవు మది నెంచి తగినట్టిలీలలఁ
బరువము ముద్దుగఁ బాలింపుమోయి ౪॥
లలన మైఁదీఁగను లావణ్యసుధనుంచి
కళల పూల్వింతగా గలిగించెనోయి ౫॥
వెలయు మాగిరిరాజ వినుత శరభోజీంద్ర
యిల కల్పకమై దానినేలుకోవోయి

పదము॥ బహురూపములు పూని భ్రమియించు శశిని
భామిని యంగములు।
మహారాజ శరభోజి మహీపాలచంద్రుని
మనసు రాఁదలఁచి - యెంతో వింతగ।
రమణి చన్నులు నీచే రాజచిహ్నములందఁ
గమలకోశములన ఖగములన।
సుమనోమంజరులన శుభకందుకములన
సమదేభశిరములన శైలములన॥ ౧॥

ముగుదమోవిని పలు - మోవఁ గెంపులాసించి
చిగురాకునల బంధుజీవమనఁ - బగడములన
జాతి పద్మరాగములన।
బిగిమించు సొగసైన బింబములన॥
నెనరున గిరిరాజ వినుత శరభోజీంద్రి
వనితబాహులు సరిపెనలు చెంద।
కనకవల్లికులనఁ గంతుని రతిచేతి
వనసరులన - నతతి నాళములన॥ 3॥

దరువు॥ సామి నీదయగలిగినప్పుడె యోగశాలిని
భూపాల శరభోజీంద్రి, నా
పగగొను నీసుమబాణుని శరముల
మిగుల వేగుచున్న వేళ।
మగువరో రమ్మని బిగికౌఁగిటఁ జేర్చి
చిగురుఁ గెమ్మోవినాని దిగులు దీర్చితివి। ౧
కమ్మని వాళించు తెమ్మెర రాకల
సొమ్మసిల్లుచున్న వేళ।
సమ్మతితోఁ జిన్ని చన్నులు గోరఁజీరి
కొమ్మలుచూడఁగాఁ గోర్కె తీర్చితివి॥ ౨
విరహవేదనచేతఁ గరఁగుచున్న వేళ
కరుణతో నన్నాదరించి
గిరిరాజనుతలీల-శరభోజి భూపాల
సురతకేళి నన్ను జొక్కఁజేసితివి।

యోగిని :

ద్వి. శ్రీసద్గుణోదార, సింధుగంభీర
భోసలాన్వయచంద్ర, భోగదేవేంద్ర
జననాథ దినరాజ శరభోజిరాజ
వినుము నీదాన నావిన్నం బిపుడు
శ్రీలు రంజిలఁ గీర్తి శీతాంశుభూమి
పాలుండు చేసిన ప్రతినఫలించె
నీలకుంతల కోరి నిన్ను నర్చించె;
నాళీజనముగాంచె నామోదభరము
సిద్ధురాలను నిన్నుఁజేరి సంకల్ప
సిద్ధురాలైతిఁ బ్రసిద్ధురాలైతి
లోకులకయ్యె నాలోకోత్సవంబు
చేకొను మింక మదాశీర్వాదమొకటి
కలనైన నీర్ష్యలు గలుగని కవులు
కలితదూషణలేని గాయకోత్తములు
పరిపూర్ణ సతత సంపన్నతచూచి
పరితపించని యాప్తబంధురత్నములు
స్వామివంచనలేని చతురసేవకులు
కామసలెఱుగని కార్యకర్తలును
శ్రేయోవిదారముల్ శేముషీగతులఁ
జేయు నమాత్యులు సేవింప నెపుడు
భూచక్రములును సత్పుత్రులఁగాంచి
యాచంద్రతారార్కమై యుండుమయ్య.

కాకినాడ : జార్జిప్రెస్ నందు ముద్రింపబడియె.

## మనం ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | **AOUA105B118** |
| పుస్తకం పేరు | యక్షగానములు[illegible] |
| తారీఖు | **31 December 2025** |
| ముందు అట్ట | NO |
| వెనుక అట్ట | NO |
| మొత్తం పేజీలు | 218 |
| పెద్ద సైజు పేజీలు | నిల్ |
| ఖాళీ పేజీలు | 24,60,92,119,152 |
| లేని పేజీలు | నిల్ |
| తయారు చేసినది | Kethura |
| పేజీలు విడదీసినది | Kethura |
| స్కాన్ చేసినది | Teja |
| పరీక్ష చేసినది | BUJJI |
| పేజీలు సరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | good |